RNI No.TELTEL/2005/16755

# ప్రజాబలం

PRAJABALAM Telugu Daily తెలుగు దినపత్రిక

Website: prajabalam.in



30 ఏప్రిల్ 2025 బుధవారం | హైదరాబాద్ | పేజీలు:12 | వెల రూ.2.00 | సంపుటి:20 | సంచిక:283



# ప్రజాబలం

30 ఏప్రిల్ 2025 బుధవారం


## పీఓకే నుంచి పరార్

పహల్గాం ఉగ్రదాడితో భారత్- పాకిస్థాన్ మధ్య తీవ్ర ఉద్రిక్తతలు నెలకొన్నాయి. భారత్ ధీటైన సమాధానం ఇచ్చే సూచనలు కనిపిస్తున్నాయి. దీంతో.. దేనికైనా సిద్ధం, యుద్ధానికి రెడీ అంటూ పైకి మేకపోతు గాంభీర్యాలు ప్రదర్శిస్తున్నా.. పాకిస్థాన్ లోలోపల వణికిపోతుంది. ఉగ్రవాదులకు ఆశ్రయం ఇస్తున్నామని ఆధారాలతో తెలిస్తే.. అంతర్జాతీయంగా పాక్ ఒంటరి అవుతుందని తెలిసి ముందస్తు చర్యలు ప్రారంభించింది. పీవోకేలోని ఉగ్రవాద లాంచ్ ప్యాడ్‌లను పాకిస్థాన్ సైన్యం ఖాళీ చేయిస్తున్నట్లు తెలుస్తోంది. వారిని ఆర్మీ షెల్టర్లు, బంకర్లకు తరలిస్తున్నట్లు ఇంటెలిజెన్స్ వర్గాలు చెబుతున్నాయి.జమ్మూ కాశ్మీర్‌లోని పహల్గామ్‌లో జరిగిన ఉగ్రవాద దాడి తర్వాత భారత్ ప్రతీకారం తీర్చుకుంటామనే భయంతో.. పాకిస్తాన్ సైన్యం పాకిస్తాన్ ఆక్రమిత కాశ్మీర్ (పిఓకె) అంతటా అనేక ఉగ్రవాద లాంచ్ ప్యాడ్‌లను ఖాళీ చేయడం ప్రారంభించిందని నిఘా వర్గాలు సోమవారం వెల్లడించాయి.. భారత దాడులను నివారించడానికి ఉగ్రవాదులను ఆర్మీ షెల్టర్లు, భూగర్భ బంకర్లలోకి మారుస్తున్నారని నిఘా వర్గాలు తెలిపాయి..పీఓకే ప్రాంతం అంతటా చాలా లాంచ్ ప్యాడ్‌లు ఉన్నట్లు భారత భద్రతా సంస్థలు గుర్తించిన కొంతసేపటికే.. పాకిస్తాన్ ఈ చర్య తీసుకుంది.. కెల్, సర్ది, దుధ్నియల్, అత్ముకం, జురా, లిపా, పచ్చిబన్, ఫార్వర్డ్ కహుటా, కోట్లి, ఖుయిరట్టా, మంధర్, నికైల్, చమన్‌కోట్, జంకోట్ నుండి ఉగ్రవాదులను తరలించినట్లు నిఘా వర్గాలు చెబుతున్నాయి..ఈ లాంచ్ ప్యాడ్‌లు చాలా కాలంగా ఉగ్రవాదులను నియంత్రణ రేఖ (ఎల్‌ఓసి) దాటి జమ్మూ కాశ్మీర్‌లోకి ప్రవేశించడానికి..అలాగే.. ఉగ్రవాదులను సమీకరించే కీలక కేంద్రాలుగా పనిచేస్తున్నాయి. భారత నిఘా, ముందస్తు చర్యల నుంచి తన ఉగ్రవాద మౌలిక సదుపాయాలను కాపాడుకోవడానికి పాకిస్తాన్ ప్రయత్నాలు చేస్తున్నట్లు నిఘా వర్గాలు తెలిపాయి. ఏప్రిల్ 22న జరిగిన పహల్గామ్ ఉగ్రదాడి తర్వాత ఎల్‌ఓసి వెంబడి ఉద్రిక్తతలు తీవ్రంగా పెరిగాయి.. ఈ ఉగ్రదాడిలో 26 మంది మరణించారు.గత వారం, భారత భద్రతా దళాలు పాకిస్తాన్ ఆక్రమిత కాశ్మీర్ అంతటా పనిచేస్తున్న కనీసం 42 ఉగ్రవాద లాంచ్ ప్యాడ్‌లు, శిక్షణా కేంద్రాలపై నిఘా పెట్టాయి. నిఘా నివేదికల ప్రకారం, 150 నుండి 200 మంది శిక్షణ పొందిన ఉగ్రవాదులు ప్రస్తుతం వివిధ శిబిరాల్లో ఉండి, చొరబాటు ప్రయత్నాలకు సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. భారత్ వద్ద ప్రస్తుతం రెండు విమాన వాహక నౌకలు ఉన్నాయి. ఒకటి విక్రమాదిత్య, మరొకటి విక్రాంత్. ఈ నౌకలను హిందూ మహాసముద్రం, అరేబియా సముద్రం, బంగాళాఖాతంలో భద్రతా ప్రయోజనాల కోసం వినియోగిస్తారు” అని యూనివర్సిటీ ఆఫ్ మద్రాస్‌లో డిఫెన్స్ అండ్ స్ట్రాటజిక్ స్టడీస్ విభాగంలో పీహెచ్‌డీ చేస్తున్న తిరునావుక్కరసు చెప్పారు.“ఇది చాలా ఉద్రిక్త పరిస్థితి. పహల్గాం దాడి వెనుక నిజంగా పాకిస్తాన్ హస్తం ఉండి, యుద్ధానికి అవకాశం ఉంటే గుజరాత్, ముంబయిలను ఆ దేశం సులభంగా లక్ష్యంగా చేసుకుంటుంది. అందుకే ఆ ప్రదేశాల్లో ఎలాంటి దాడులనైనా తిప్పికొట్టేందుకు ఈ నౌకను నిర్మించారు” అని తిరునావుక్కరసు అన్నారు.శ్రీనగర్ లేదా దిల్లీ వైమానిక స్థావరాల నుంచి విమానాలను నడపడం, ఇతర ప్రాంతాల నుంచి దాడులు చేయడం కంటే, ఈ వైమానిక స్థావరం పైనుంచి దాడిని మరింత సులభంగా, వేగంగా చేయవచ్చు. పాకిస్తాన్‌కు అలాంటి విమాన వాహక నౌక లేకపోవడం ఇండియాకు అనుకూలమైన విషయం” అని అన్నారాయన.యుద్ధనౌకకు పూర్తిగా ఇంధనం నింపితే మాటిమాటికి తీరానికి రావాల్సిన పనిలేకుండా సుదీర్ఘకాలం సముద్రంలోనే పనిచేయగలదన్నారు.మధ్య యుద్ధం జరుగుతుందో లేదో ఎవరూ ఊహించలేరు. ఇప్పుడు జరుగుతున్నదంతా భారతదేశపు సంసిద్ధతను తెలియజేయడానికే” అని మాజీ లెఫ్టినెంట్ కల్నల్ త్యాగరాజన్ అన్నారు.భారత సైన్యం తన యుద్ధనౌకలు, విమానాలు, సైనిక దళాలను అంతర్జాతీయ సరిహద్దు, నియంత్రణ రేఖ (ఎల్‌ఓసీ) వద్ద ఉన్న స్థావరాలలో మోహరిస్తోంది. శత్రుదళాలు ఏదైనా దాడికి సిద్ధమైతే భారత్ ముందుగానే ఎదుర్కోగలుగుతుంది.ఐఎన్ఎస్ విక్రాంత్ ప్రస్తుతం కార్వార్ నుంచి ముందుకు వెళ్తోందంటే అది కూడా ఒక కారణమే. శత్రువుల ఇంధన ఉత్పత్తి కేంద్రాలు, భూ, సముద్ర, వైమానిక స్థావరాలు, సమాచార కేంద్రాలు, ఆయుధ డిపోలు, చమురు డిపోలను లక్ష్యంగా చేసుకుని దాడులు చేసేందుకు అవకాశం ఉంటుంది.’1971 యుద్ధం సమయంలో ఐఎన్ఎస్ విక్రాంత్ తూర్పు పాకిస్తాన్ (ప్రస్తుత బంగ్లాదేశ్)పై సైనిక చర్యలు, నౌకాదళ దాడులు నిర్వహించింది. ప్రస్తుత కార్యకలాపాలు 1971 యుద్ధ వ్యూహాన్నిఅనుసరిస్తూ జరిగి ఉండొచ్చు” అని త్యాగరాజన్ అన్నారు.రెండో ప్రపంచ యుద్ధం ముగిశాక ఈ నౌక నిర్మాణ పనులు ఆగిపోయాయి. అప్పుడు బ్రిటీష్ ప్రభుత్వం ఆ అసంపూర్ణ నౌకను అమ్మేస్తామని ప్రకటించింది. 1957లో భారత్ ఈ నౌకను కొనుగోలు చేసింది. నిర్మాణ పనులు పూర్తయిన తర్వాత 1961లో దానిని జాతికి అంకితం చేశారు.సముద్ర మార్గం ద్వారా పాక్ సైనికుల దాడులను అడ్డుకుని, శత్రు లక్ష్యాలను ధ్వంసం చేసిందని ప్రెస్ ఇన్ఫర్మేషన్ బ్యూరో పేర్కొంది.భారత నౌకాదళంలో 36 ఏళ్లపాటు సేవలందించిన తరువాత 1997లో విక్రాంత్‌కు విశ్రాంతిని ఇచ్చారు. దీనిని పూర్తిగా ధ్వంసం చేయడానికి ముందు 15 ఏళ్లపాటు మ్యూజియంగానూ ఉపయోగించారు.హిజ్బుల్ ముజాహిదీన్, జైష్-ఎ-మొహమ్మద్ , లష్కరే-ఎ-తోయిబా నుండి దాదాపు 60 మంది విదేశీ ఉగ్రవాదులు జమ్మూ కాశ్మీర్‌లో చురుగ్గా ఉన్నారని, 17 మంది స్థానిక ఉగ్రవాదులు ఉన్నారని నిఘా వర్గాలు నివేదించాయి..

## ఎ.ఐ.టి.యూ.సి కార్యాలయంలో మేడే గోడ పత్రుల అవిష్కరణ




**ప్రజాబలం చెన్నూరు నియోజకవర్గ రిపోర్టర్ ఏప్రిల్ 29:**ప్రపంచ కార్మిక దినోత్సవం మే డే సందర్భంగా మందమర్రి ఏరియా ఏఐటియుసి ఆఫీసులో మంగళవారం 139వ మేడే దినోత్సవ గోడ పత్రులను నాయకులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా బ్రాంచ్ కార్యదర్శి సలేంద్ర సత్యనారాయణ మాట్లాడుతూ చికాగో అమరవీరుల త్యాగంతో ఏర్పడిన ఎర్రజెండా యూనియన్ ఆధ్వర్యంలో మేడే నాడు ఉదయం 7 గంటలకు అన్ని డిపార్ట్మెంట్లు ,బావులపైన కార్మికుల అందరి సమక్షంలో జెండాలు ఎగరవేసి 9 గంటలకు యూనియన్ ఆఫీసు వద్దకు రావాలని అన్నారు. ఆనాడు ఎనిమిది గంటల పని దినం కోసం చికాగో నగరంలో కార్మికులందరూ సంఘటితమై యాజమాన్యాలకు ప్రభుత్వాలకు వ్యతిరేకంగా నిర్వహించిన ప్రదర్శన కారులపై విచక్షణారహితంగా జరిపిన కాల్పులలో అనేకమంది కార్మికుల ప్రాణాలు పోవడం జరిగిందన్నారు. మనం ఇప్పుడు అనుభవిస్తున్న ఎనిమిది గంటల పని దినాన్ని సాధించిన అమర వీరుల స్ఫూర్తిగా మేడేను కార్మికులందరూ కలిసి ఘనంగా నిర్వహించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ ఉపాధ్యక్షుడు భీమనాథుని సుదర్శన్ బ్రాంచ్ జాయింట్ సెక్రటరీ కంది శ్రీనివాస్ వర్క్ మెన్ ఇన్స్పెక్టర్ ముల్కలపల్లి వెంకటేశ్వర్లు ఏరియా నాయకులు ఈ. రాజేశ్వరరావు. ఆంథోని దినేష్, పిట్ సెక్రటరీలు కలవల శ్రీనివాస్, కొత్తపెల్లి శ్రీనివాస్,.%శ్రీ% పిట్ సహాయ కార్యదర్శి ప్రేమ్ లాల్ ముఖ్య కార్యకర్తలు సదానందం, ఊదరి శ్రీకాంత్, ఊరకొండ శ్రీకాంత్, సాదుల సంపత్ తదితరులు పాల్గొన్నారు

vivo V50

## రెవెన్యూ అధికారుల సస్పెన్షన్

## బాధితుని ఫిర్యాదుతో అధికారులను సస్పెండ్ చేసిన కలెక్టర్



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 29(ప్రజాబలం)**సంగారెడ్డి జిల్లా/జహీరాబాద్ మండలంలో తప్పుడు వారసత్వ ధ్రువీకరణ పత్రం మంజూరు చేసిన అధికారులు,బాధితుడు బతికుండగానే చనిపోయినట్లు నివేదిక సమర్పణ,వాస్తవికతకు విరుద్ధంగా తప్పుడు వారసత్వ ధ్రువీకరణ పత్రం మంజూరు చేసినందుకు గాను గతంలో జహీరాబాద్ డిప్యూటీ తహసిల్దార్ గా పనిచేసి ప్రస్తుతం కల్హేర్ డిప్యూటీ తహసిల్దార్ గా చేస్తున్న బీటీ పవన్ కుమార్,రెవెన్యూ ఇన్స్పెక్టర్ యాదిలాల్ లను సస్పెండ్ చేస్తూ జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి సోమవారం సాయంత్రం ఉత్తర్వులు జారీ చేశారు,జహీరాబాద్ మండలానికి చెందిన షేక్ అహ్మద్ తండ్రి బాసిత్ అహ్మద్ బతికే ఉన్నప్పటికీ అతను చనిపోయినట్లు అతని కోడలు బిపాషాకు వారసత్వ ధ్రువీకరణ పత్రం ఆర్ఐ యాదిలాల్ ఇచ్చిన పంచనామా నివేదిక మేరకు డిప్యూటీ తహసిల్దార్ వారసత్వ ధ్రువీకరణ పత్రంమంజూరు చేశారు. క్షేత్రస్థాయిలో విచారణ జరుపకుండానే బతికి ఉన్న వ్యక్తి చనిపోయినట్లు పంచనామా నివేదిక సమర్పించారు,వారసత్వ ధ్రువీకరణ పత్రం మంజూరు చేసిన డిప్యూటీ తాసిల్దార్ బి.టీ. పవన్ కుమార్ , తప్పుడు నివేదిక సమర్పించిన ఆర్ఐ యాదిలాల్ లను తెలంగాణ సివిల్ సర్వీసెస్ (సిసిఎ), రూల్స్1991లోని రూల్ (8) సబ్ రూల్ 1,2) ప్రకారం విధినిర్వహణలో నిర్లక్ష్యం వహించినందుకుగాను డిప్యూటీ తహసిల్దార్, ఆర్ఐ లను సస్పెన్షన్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేసినట్లు కలెక్టర్ ఒక ప్రకటనలో

## వేములవాడ లో పలహాల్గం మృతులకు ప్రెస్ క్లబ్ 143 ఘన నివాళులు.



**వేములవాడ టౌన్,( ప్రజాబలం ),** మంగళవారం రోజున వేములవాడ పట్టణంలోని టి యు డబ్ల్యూ జె హెచ్- 143 ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు మమ్మద్ రఫీక్ ఆధ్వర్యంలో పహల్గాంలో మృతి చెందిన భారతీయులకు కొవ్వతుల ర్యాలీ నిర్వహించి, శ్రద్ధాంజలి ఘటించి చనిపోయిన కుటుంబ సభ్యులకు తీవ్ర సంతాపాన్ని తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు మాట్లాడుతూ ఏప్రిల్ 22వ తేదీన జమ్మూ కాశ్మీర్లోని పలహాల్గం ప్రాంతంలో జరిగిన ఉగ్ర దాడి దేశవ్యాప్తంగా ఆవేదనను కలిగించిందని, ఈ దాడిలో ప్రాణాలు కోల్పోయిన వారికి నివాళులర్పిస్తూ, తెలంగాణ రాష్ట్రంలో పలుచోట్ల నిరసన కార్యక్రమాలు కొనసాగుతున్నాయని, అందులో భాగంగా వేములవాడ పట్టణంలోని తెలంగాణ చౌక్ వద్ద తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్టు సంఘం హెచ్- 143 ఆధ్వర్యంలో జర్నలిస్టులు కొవ్వొత్తులు వెలిగించి ఉగ్రదాడిని తీవ్రంగా ఖండించారు. ఈ దాడికి బాధ్యత వహించిన తీవ్రవాదులను కఠినంగా శిక్షించాలని ఆయన కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ సభ్యులు, జర్నలిస్టులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## గంజాయి, మత్తు పదార్థాలపై, సైబర్ నేరాలపై ముమ్మరంగా గ్రామాల్లో అవగాహన కార్యక్రమాలు చేపట్టాలి.

### పోలీస్ స్టేషన్కు వచ్చే ఫిర్యాదులపై తక్షణమే స్పందించి బాధ్యులకు నమ్మకం, భరోసా కలిగించాలి.

### ఎల్లారెడ్డిపేట, వీర్నపల్లి పోలీస్ స్టేషన్లను సందర్శించిన జిల్లా ఎస్పీ మహేష్ బి గీతే.





**రాజన్న సిరిసిల్ల ప్రతినిధి, ఎల్లారెడ్డిపేట, ( ప్రజాబలం ),** మంగళవారం రోజున ఎల్లారెడ్డిపేట, వీర్నపల్లి పోలీస్ స్టేషన్లను రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ సందర్శించి, పోలీస్ స్టేషన్లో పరిసరాలు, పలు స్టేషన్ రికార్డులు, పోలీస్ స్టేషన్లో పరిధిలోని గ్రామాల వివరాలతో పాటు గతంలో జరిగిన సంఘటన వివరాలు, స్టేషన్లో పరిధిలో నమోదవుతున్న కేసుల వివరాలు, పెండింగ్ కేసుల వివరాలుతోపాటుగా సిబ్బంది నిర్వహించే విధుల వివరాలు రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ అడిగి తెలుసుకున్నారు.

అనంతరం ఎస్పీ మాట్లాడుతూ పోలీస్ స్టేషన్కు వచ్చే బాధితుల ఫిర్యాదులపై తక్షణమే స్పందించి వారి సమస్యను తెలుసుకొని వారికి భరోసా, నమ్మకం కలిగించాలని, చట్ట పరిధిలో సమస్యలు పరిష్కరించాలని సూచించారు. పెట్రోలింగ్ సమయంలో తప్పనిసరిగా రౌడీ, హిస్టరీ షీటర్ లతోపాటు అనుమానిత వ్యక్తులను తనిఖీ చేస్తూ వారి ప్రస్తుత స్థితిగతులపై ఆరా తీయాలని, మత్తు పదార్థాలపై, సైబర్ నేరాలపై ముమ్మరంగా గ్రామాల్లో ప్రజలకు, యువతకు అవగాహన కార్యక్రమాలు చేపట్టాలన్నారు. పోలీస్ స్టేషన్ పరిధిలో గంజాయి అక్రమ రవాణా, సేవించడం వంటి వాటిపై, అసాంఘిక కార్యకాలపై నిరంతరం నిఘా ఉంచుతూ కట్టడి చేయాలన్నారు. అధికారులకు, సిబ్బందికి ఏమైనా సమస్యలు ఉన్నాయా అని, ఏమైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకొని రావాలని సూచించారు.

ఎస్పీ వెంట ఈ కార్యక్రమంలో డిఎస్పి చంద్రశేఖర్ రెడ్డి, సీఐ శ్రీనివాస్, ఎస్సైలు రమాకాంత్, ఎల్లా గౌడ్, పోలీస్ సిబ్బంది ఉన్నారు.

## పాకిస్థాన్ విమానాలకు భారత గగనతలం మూసి వేత ?




న్యూఢిల్లీ ఏప్రిల్ 29 పహల్గామ్ దాడి నేపథ్యంలో పాకిస్థాన్‌కు బుద్ధి చెప్పేందుకు భారత ప్రభుత్వం పలు చర్యలు చేపడుతోంది. దీనిపై పాకిస్థాన్ అక్కసుతో కొన్ని చర్యలకు పాల్పడింది. అందులో ఒకటి భారత విమానాలకు పాక్ గగనతలాన్ని మూసివేయడం. ఈ నేపథ్యంలో భారత్ పాకిస్థాన్‌కు ధీటుగా కౌంటర్ ఇచ్చేందుకు భారత్ సిద్ధమైంది. పాకిస్థాన్ విమానాలకు భారత గగనతలం మూసి వేయాలని భారత ప్రభుత్వం ఆలోచన చేస్తోంది. “ప్రస్తుతం ఈ ప్రతిపాదన పరిశీలనలో ఉందని.. ఇంకా తుది నిర్ణయం తీసుకోలేదని.. ” కేంద్ర ప్రభుత్వ అధికారి ఒకరు చెప్పినట్లు పలు ఆంగ్ల మీడియా కథాలు పేర్కొంటున్నాయి. ఇదే జరిగితే.. పాకిస్థాన్ భారీ నష్టాన్ని ఎదురుకోవాల్సి ఉంటుంది.భారత గగనతలం మూసివేస్తే.. దక్షిణాసియా దేశాలకు వెళ్లే విమానాలను పాకిస్థాన్ దారి మళ్లించాల్సి ఉంటుంది. శ్రీలంక లేదా చైనా మీదుగా ఈ విమానాలు ప్రయాణించాలి. దీంతో ప్రయాణ సమయం పెరగడంతో పాటు.. నిర్వహణలో కూడా అదనపు భారం పడుతోంది. దీంతో ఇప్పటికే ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న పాకిస్థాన్ మరింత నష్టాల్లోకి కూరుకుపోతుంది.

RNI No.TELTEL/2005/16755

# ప్రజాబలం

PRAJABALAM Telugu Daily తెలుగు దినపత్రిక

Website: prajabalam.in



30 ఏప్రిల్ 2025 బుధవారం | హైదరాబాద్ | పేజీలు:12 | వెల రూ.2.00 | సంపుటి:20 | సంచిక:283

## మిస్ వరల్డ్ పోటీల ఏర్పాట్లపై అధికారులతో సిఎం రేవంత్ రెడ్డి సమీక్ష



హైదరాబాద్ ఏప్రిల్ 29 తెలంగాణలో తొలిసారి మిస్ వరల్డ్ పోటీలు జరగబోతున్నాయి. మే 10న హైదరాబాద్ లో మిస్ వరల్డ్-2025 పోటీలు ప్రారంభం కానున్నాయి. ఈ క్రమంలో మిస్ వరల్డ్ పోటీల ఏర్పాట్లపై అధికారులతో సిఎం రేవంత్ రెడ్డి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పోటీలకు సంబంధించిన విషయాలు, ఏర్పాట్లపై సిఎం ఆరా తీశారు. ఈ పోటీల గురించి సీఎంకు అధికారులు వివరించారు. అనంతరం అధికారులకు కీలక ఆదేశాలు జారీ చేశారు.విశ్వనగరంగా ఎదుగుతున్న హైదరాబాద్ లో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న మిస్‌వరల్డ్ పోటీలకు వస్తున్న వారికి అసౌకర్యం లేకుండా చూడాలని సూచించారు. విమానాశ్రయం, హోటళ్ల వద్ద కట్టుదిట్టమైన భద్రత ఏర్పాటు చేయాలని.. అలాగే, చారిత్రక కట్టడాలు, పర్యాటక ప్రాంతాల్లోనూ భారీగా బందోబస్తు ఉండేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సిఎం రేవంత్ చెప్పారు.

## జిహెచ్ఎంసి కమిషనర్‌గా ఆర్.వి. కర్ణన్ బాధ్యతల స్వీకరణ





హైదరాబాద్, ఏప్రిల్ 29:- జిహెచ్ఎంసి కమిషనర్‌గా ఆర్.వి. కర్ణన్ మంగళవారం ఉదయం బాధ్యతలను స్వీకరించారు.తెలంగాణ ప్రభుత్వం ఇటీవల నిర్వహించిన ఐఏఎస్ అధికారుల బదిలీలలో భాగంగా ఆర్.వి. కర్ణన్, ఐఏఎస్, గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కొత్త కమిషనర్‌గా నియమితులయ్యారు.

బదిలీ పై వెళుతున్న కమిషనర్ కె. ఇలంబర్తి నుండి ఆర్ వి కర్ణన్ మంగళవారం అధికారికంగా బాధ్యతలు స్వీకరించారు.

ఇంతకు ముందు రాష్ట్ర ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమ శాఖ డైరెక్టర్‌గా సేవలందించిన ఆర్.వి. కర్ణన్, హైజ్ ప్రమాణాలను ఉల్లంఘించిన రెస్టారెంట్లు, పబ్‌లు, ఐస్‌క్రీమ్ పార్లర్లు వంటి ఆహార సంస్థలపై రాష్ట్ర వ్యాప్తంగా విస్తృతంగా దాడులు నిర్వహించి, ప్రజలలో ఆహార భద్రతపై అవగాహన పెంచారు. జిహెచ్ఎంసి కమిషనర్ గా కొనసాగిన కె. ఇలంబర్తి, జిహెచ్ఎంసి కమిషనర్‌గా తన పదవీకాలంలో నగర అభివృద్ధి, మౌలిక సదుపాయాల విస్తరణ, పౌర సేవల మెరుగుదల కోసం పలు కార్యక్రమాలు చేపట్టారు. ప్రస్తుతం ఆయన హైదరాబాద్ మెట్రోపాలిటన్ డెవలప్‌మెంట్ అథారిటీ (హెచ్ఎండీఏ) పరిధిలో ఏం ఏ యు డి కార్యదర్శిగా బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా, నూతన కమిషనర్ కు అదే విధంగా బదిలీ పై వెళుతున్న ఇలాంబర్థి కి జిహెచ్ఎంసి అధికారులు, ఉద్యోగులు కలిసి శుభాకాంక్షలు తెలిపారు..

## పారిశ్రామిక రంగంలో

### తెలంగాణ అగ్రగామిగా నిలవాలనే లక్ష్యంతో ప్రభుత్వం పనిచేస్తుంది

### మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు



**వికారాబాద్ ప్రజాబలం ప్రతినిధి** ఏప్రిల్ 29:పారిశ్రామిక రంగంలో తెలంగాణ అగ్రగామిగా నిలవాలనే లక్ష్యంతో ప్రభుత్వం పనిచేస్తుందని ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు.

వికారాబాద్ నియోజకవర్గం మోమిన్ పేట మండలం ఎన్కతల గ్రామ పరిసర ప్రాంతంలో ఏర్పాటు చేసే పారిశ్రామిక వాడలో భాగంగా 44.30 కోట్ల వ్యయంతో చేపట్టే వివిధ మౌలిక సదుపాయాలు, అంతర్గత రోడ్ల నిర్మాణాలకు శాసనసభ సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్, శాసనమండలి చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి, శాసన సభ్యులు టి.రామ్మోహన్ రెడ్డి, బి.మనోహర్ రెడ్డి, టిజిఐఐసి చైర్ పర్సన్ నిర్మల జగ్గారెడ్డిలతో కలిసి శంకుస్థాపన చేశారు.

అనంతరం మోమిన్ పేట్ మండల కేంద్రంలోని ఎజిఆర్ గార్డెన్ లో ఏర్పాటు చేసిన సభలో ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు మాట్లాడుతూ... హైదరాబాద్ నలువైపుల పారిశ్రామిక పార్కులను ఏర్పాటుచేసి యువతకు ఉపాధి కల్పించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. మోమిన్ పేటలో ఏర్పాటు చేసే పారిశ్రామిక వాడలో రెండు సంవత్సరాలలో 5 వేల కోట్ల పెట్టుబడులను సాధించి 25 వేల మందికి ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించనునట్లు మంత్రి తెలిపారు. ఈ ప్రాంతంలో పరిశ్రమలు ఏర్పడినట్లయితే యువతకు ఉపాధి అవకాశాలు కల్పించబడతాయని ఆయన తెలిపారు. పరిశ్రమలు ఏర్పాటుకు స్థానికలు ముందుకు రావాలని, ప్రభుత్వం వారి ప్రోత్సహించేందుకు చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు. రాష్ట్రంలో పరిశ్రమల ఏర్పాటుకు పెట్టుబడులకు ముందుకు వచ్చే ఔత్సాహికులను ప్రోత్సహిస్తున్నట్లు మంత్రి తెలిపారు. చిన్న, మధ్య తరహా పరిశ్రమలు ఏర్పాటుకు స్థానికులు ముందుకు రావాలని, అటువంటి వారికి ప్రభుత్వం స్థలాల కేటాయింపు తో పాటు సబ్సిడీ ప్రోత్సహకాలను అందించడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉంది మంత్రి తెలిపారు. రాష్ట్ర ప్రగతిలో భాగంగా ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని, ప్రజలందరూ సుఖ సంతోషాలతో పాటు అన్ని కుటుంబాలు బాగుండాలని ఆకాంక్షిస్తున్నట్లు మంత్రి తెలిపారు. వర్షాధారం వల్ల వ్యవసాయ ఆధారపడ్డ కుటుంబాలు చాలా ఉన్నాయని అలాంటి రైతులను ఆదుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని మంత్రి అన్నారు.

శాసనసభ సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ మాట్లాడుతూ ... వికారాబాద్ జిల్లాను అన్ని రంగాల్లో అభివృద్ధి కృషి చేస్తానన్నారు. జిల్లాలో వివిధ మండలాల్లో వేల ఎకరాల భూమి ఉందని, అట్టి భూముల్లో పరిశ్రమల స్థాపనలు చేస్తే యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ఎంతగానో దోహదపడుతుందని స్పీకర్ అన్నారు. అనంతగిరి ప్రాంతాన్ని పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దేందుకు 1000 కోట్లతో పనులు చేపట్టేందుకు ఒప్పందం కుదిరిందని ఆయన తెలిపారు. అలాగే కోట్ పల్లి, సర్పన్ పల్లి, జుంటుపల్లి, లక్నాపూర్ లాంటి ప్రాజెక్టులను అభివృద్ధి పరచినట్లయితే యువతకు ఉపాధి కల్పించవచ్చని వీటిని దృష్టిలో పెట్టుకొని అభివృద్ధి దిశగా కృషి చేస్తున్నట్లు ఆయన తెలిపారు. జిల్లాలో నాలుగు ప్రధానమైన రోడ్లను విస్తరించేందుకు కేంద్ర మంత్రి గట్కారిని కలిసి నిధుల మంజూరితో రోడ్లను అభివృద్ధి చేయనున్నట్లు ఆయన తెలిపారు. జిల్లాలో 600 కోట్ల రూపాయల నిధులతో రోడ్ల అభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను కచ్చితంగా నెరవేరుస్తుందని, ఇప్పటికే పలు అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను తీసుకువెళ్తూ గత పది సంవత్సరాల లో లేని అభివృద్ధిని చేసుకుంటున్నామని స్పీకర్ ఈ సందర్భంగా తెలిపారు.

శాసనమండలి చీఫ్ విప్ పి.మహేందర్ రెడ్డి మాట్లాడుతూ ...

వికారాబాద్ జిల్లాను అన్ని రంగాలలో అభివృద్ధి పరిచినట్లుగానే పరిశ్రమల హబ్ గా మార్చేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు.

సర్వేనెంబర్ 174 మరియు 198 లో 862 ఎకరాల స్థలం కేటాయించారన్నారు.

రాబోయే ఐదేళ్లలో 15 వేల కోట్ల పెట్టుబడులతో కనీసం లక్ష నుండి లక్ష 50 మందికి ఉద్యోగ ఉపాధి కల్పన కల్పించే లక్ష్యం పెట్టుకున్నట్లు ఆయన తెలిపారు.

రానున్న రెండేళ్లలో కనీసం 5000 కోట్ల పెట్టుబడులతో 25వేల మందికి ఉద్యోగాలు కల్పించాలి అనుకున్నాం.

జిల్లాలో 1909 పరిశ్రమలు స్థాపించబడగా 2320 కోట్ల పెట్టుబడులు రాగా 7640 మందికి ఉద్యోగాలు వచ్చాయని తెలిపారు.

గత ఏడాది కాలంలో జిల్లాలో 114 పరిశ్రమలు స్థాపించబడ్డాయనీ ఆయన తెలిపారు. ఇప్పటికీ 232 కోట్ల పెట్టుబడులు వచ్చాయని తెలిపారు.

జిల్లాలో ఐపాస్ ద్వారా ప్రభుత్వం ఇప్పటివరకు 127 మంది ఎస్సీలకు 362 మంది ఎస్టీలకు 16 మంది ఓసి బీసీలకు ఒక వికలాంగునికి పరిశ్రమల స్థాపన కోసం రూపాయలు 20 కోట్ల సబ్సిడీ ఇచ్చిందని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు.

ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, ఆర్డీఓ వాసు చంద్ర, టిజిఐఐసి జోనల్ మేనేజర్ కవిత, తహసిల్దార్ మనోహర్ చక్రవర్తి, ఎంపీడీవో విజయలక్ష్మి, మార్కెట్ కమిటీ చైర్మన్ మహేందర్ రెడ్డి లతో పాటు అధికారులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.



**వికారాబాద్ జిల్లా ప్రజాబలం ప్రతినిధి:**తెలంగాణ ఇన్చార్జిగా మీనాక్షి నటరాజన్ పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ ఇచ్చిన ఆదేశాల మేరకు మంగళవారంనాడు వికారాబాద్ జిల్లాలో కాంగ్రెస్ పార్టీ సమావేశం గ్రామపంచాయతీ అధ్యక్షులు మండల అధ్యక్షులు మరియు ఏ బ్లాక్ బి బ్లాక్ అధ్యక్షులని జిల్లా అధ్యక్షుడిని నియమించడానికి చర్చలు జరిపారు ఈ కార్యక్రమంలో గడ్డం ప్రసాద్ అసెంబ్లీ స్పీకర్ రామ్మోహన్ రెడ్డి ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి ఎమ్మెల్యే కేకే మహేందర్ రెడ్డి ఎమ్మెల్సీ వికారాబాద్ జిల్లా అబ్జర్వర్లు వినోద్ రెడ్డి టిపిసిసి సీనియర్ వైస్ ప్రెసిడెంట్ రామ్ శెట్టి నరేందర్ అధికార ప్రతినిధి పాల్గొన్నారు.

## కాళేశ్వరం పాపం బి.ఆర్.ఎస్ పాలకులదే -మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి




వార్తా 4 లో

ఎల్లారెడ్డి నియోజక వర్గం లింగంపేట మండలం షెట్ పల్లి గ్రామంలో భూ భారతి కార్యక్రమం..






వార్తా 4 లో

# రాజన్న సిరిసిల్ల జిల్లా స్థాయి కాంగ్రెస్ పార్టీ విస్తతస్థాయి సమావేశం..








**రాజన్న సిరిసిల్ల జిల్లా, ఏప్రిల్ 29 (ప్రజాబలం ప్రతినిధి)**రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆద్వర్యంలో జై బాపు, జై భీమ్, జై సంవిధాన్..ప్రెస్ క్లబ్ నుండి గాంధీ చౌరస్తా, అంబేద్కర్ చౌరస్తా, పాత బస్ స్టాండ్ మీదగా లాహరి గ్రాండ్ వరకు జే భీమ్, జై బాపు, జై సంవిధాన్ రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్ర .గాంధీ చౌరస్తా వద్ద కాంగ్రెస్ పార్టీ జెండాను ఆవిష్కరించిన
ఏఐసీసీ సెక్రటరీ విశ్వనాథన్ పెరుమాళ్..అనంతరం లహరి గ్రాండ్ లో రాజన్న సిరిసిల్ల జిల్లా స్థాయి కాంగ్రెస్ పార్టీ విస్తతస్థాయి సమావేశం నిర్వహించారు.భారీగా హాజరైన కాంగ్రెస్ పార్టీ నాయకులు.

ఏఐసీసీ సెక్రటరీ విశ్వనాథన్ పెరుమాళ్ మాట్లాడుతూ...గత నాలుగు రోజులుగా నేను ఉమ్మడి కరీంనగర్ జిల్లా పరిధిలో ప్రతి అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో జై బావు, జై భీమ్, జై సంవిధాన్ కార్యక్రమంలో పాల్గొన్నాను..ప్రతి రోజూ 2 కిలోమీటరు మేర రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్ర చేయడం జరిగింది .కానీ రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో నేడు 4 కిలోమీటరు పాదయాత్ర చేయడం జరిగింది.ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ లోని చురుకు తనాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గుర్తించి ప్రభుత్వ విప్ గా అవకాశం ఇవ్వడం జరిగింది.త్వరలోనే కాంగ్రెస్ పార్టీ నూతన కమిటీలు ఏర్పాటు చేయడం జరుగుతుంది.పిసిసి అబ్జర్వర్లు తీసుకున్న రిపోర్టును కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి మీనాక్షి నటరాజన్ కు అందజేయడం జరుగుతుంది.కాంగ్రెస్ పార్టీ లో పని చేసే వారికి తప్పక గుర్తింపు వస్తుంది.కేసీఆర్ మొన్నటి సభలో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీని విలన్గా చిత్రీకరించారు.కానీ కాంగ్రెస్ పార్టీ విలన్ కాదు మేము భారతీయలకు సేవ చేసే వరం.కాంగ్రెస్ పార్టీ దేశ స్వతంత్రం కోసం పోరాటం చేసింది.బ్రిటిష్ పాలకులకు వ్యతిరేకంగా అనేక పోరాటాలు త్యాగాలు చేశాం.కేసీఆర్ తన పాలనలో తెలంగాణ రాష్ట్రాన్ని దోచుకున్నారు.ప్రపంచంలో కాంగ్రెస్ పార్టీ ఒక్కటే ప్రజాస్వామ్యం, సౌమ్యవాదం కలగిన పార్టీ అని.బీజేపీ,బిఆర్ఎస్ రెండు ఒకే గూటి పక్షులు.రాష్ట్ర సంపదను ఒకరు దేశ సంపదను మరొకరు దోచుకుంటారున్నారు.సోనియా గాంధీ వల్లే ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం సిద్ధించింది.కాంగ్రెస్ పార్టీ జై బాపు, జై భీమ్, జై సంవిధన్ అనే నినాదంతో ముందుకు పోతుంది.బీజేపీ పాలనలో దేశంలోని వ్యవస్థలు అన్ని ప్రమాదంలో ఉన్నాయి.వాటి అన్నిటినీ కాపాడే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉంది ఆయన అన్నారు.

ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కామెంట్స్ గత నెల రోజులుగా ఏఐసీసీ,పిసిసి ఇచ్చిన పిలుపు మేరకు జై బాపు, జై భీమ్, జై సంవిధన్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుంది.జిల్లా పరిధిలోని అన్ని విభాగాల సహాయ సహకారాలతో రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్రను విజయవతంగా కొనసాగిస్తున్న ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు.మే 4 నుంచి నియోజకవర్గ,బ్లాక్,మండల స్థాయి లో రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్ర సమావేశాలు నిర్వహించాలని పిసిసి పిలుపునిచ్చింది.కాంగ్రెస్ పార్టీలో బాధ్యత రహితంగా ప్రవర్తిస్తే చర్యలు ఉంటాయి.కష్టపడ్డ ప్రతి ఒక్కరికి పార్టీ గుర్తింపునిస్తుంది.కేసీఆర్ కేటీఆర్,హరీష్ కవిత బిఆర్ఎస్ లో అనాడు ఆ నలుగురే నేడు కూడా ఆ నలుగురే.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అములు చేస్తున్న సంక్షేమ అభివృద్ధి పథకాలను బిఆర్ఎస్ వ్యతిరేకిస్తున్నరు.మేనిఫెస్టోలో పెట్టకున్న పేద ప్రజలకు సన్న బియ్యం పంపిణీ చేయడం జరుగుతుంది.సన్నం బియ్యం పంపిణీ చేయడంతో రాష్ట్రంలోని ప్రతి ఒక్కరూ ఎంతో సంబరం పడుతున్నారు .ప్రజా ప్రభుత్వంలో అన్నీ వర్గాల సంక్షేమ కోసం పాటు పడుతుంది.దేశంలోని 28 రాష్ట్రాల్లో ఎక్కడ కూడా సన్నం బియ్యం పంపిణీ చేయడం లేదు.బీజేపీ సన్నం బియ్యం పంపిణీ మేము పంపిణీ చేస్తున్నాం అని చేస్తే ఫ్లెక్సీ లు కడుతున్నారు.మరి మీబీజేపీ పాలిత రాష్ట్రాల్లో ఎందుకు పంపిణీ చేయడం లేదు.బీసీ జనాభా లెక్కలను తియాలని కుల గణన చేసిన బీసీ ల జనాభా లెక్కలను తీయడం జరిగింది .ఎన్నో ఏండ్లుగా ఎదురు చూస్తున్న ఎస్సీ వర్గీకరణ చేయడం జరిగింది.మరికొన్ని పథకాలను త్వరలోనే కాంగ్రెస్ పార్టీ అమలు చేయడం జరుగుతుంది.గత పది సంవత్సరాలుగా కళ్ళు కాయలు కాచేలా ఎదురు చూసిన నూతన రేషన్ కార్డులను మంజూరు చేయడం జరిగింది.మొన్నటి రోజున హైదారాబాద్ లో భారత్ సమ్మిట్ ప్రోగ్రాం చేయడం జరిగింది.దానికి ముఖ్య అతిథిగా రాహుల్ గాంధీ వచ్చి పలు సూచనలు సలహాలు చేశారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, శ్రీధర్ బాబు రాష్ట్రానికి పెట్టుబడులు కోసం విదేశాలకు వెళ్లి సుమారు 2 లక్షల కోట్ల పై చిలుకు పెట్టుబడులు తెచ్చారు.అభిప్రాయాలు వేరైనా భిన్నభిప్రాయాలు ఉన్న అంతిమంగా అందరి సిద్ధాంతం కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతం మాత్రమే.కాంగ్రెస్ పార్టీ నాయకులు చెవిలో చెప్పేది చెవిలో చెప్పాలి మైకలో చెప్పేది మైకులో చెప్పాలి.ఈరోజు జరిగిన ప్రతి అంశాన్ని పిసిసి కమిటీకి అందజేయడం జరుగుతుంది.జిల్లావ్యాప్తంగా ఎవరికి ఇబ్బంది ఉన్న నేను అండగా ఉంటాను.గత పది సంవత్సరాలుగా పడవపడ్డ ప్రాజెక్టులను తిరిగి నిర్మాణం చేయడం జరుగుతుంది.ఎల్లారెడ్డిపేట ప్రాంతానికి పొలాలు ఎండిపోకుండా నీటిని విడుదల చేయడం జరిగింది.మల్కాపేట రిజర్వాయర్ గుడి కాలువ ద్వారా నీటిని విడుదల చేయడం జరుగుతుంది.కార్మిక ధార్మిక క్షేత్రం అభివృద్ధికి కృషి.బకాయి పడ్డ నేతన్నల పెండిగ్ బిల్లులను ఈప్పించడం జరిగింది.నేతన్నలకు లక్ష రూపాయల మాఫీ చేయడం జరిగింది.ఇటీవల మంత్రుల చేతుల మీదుగా ఆపేరల్ పార్క్ లో పలు అభివృద్ధి పనులు ప్రారంభం చేసుకోవడం జరిగింది.రాజన్న ఆలయ అభివృద్ధి విస్తరణ పై శృంగేరి పీఠం వెళ్లడం జరిగింది.త్వరలోనే రాజన్న ఆలయ విస్తరణ పనుల ప్రారంభం.గత ప్రభుత్వం రాజన్న ఆలయ అభివృద్ధికి ఏటా 100 కొట్లు కేటాయిస్తానని మోసం చేశారు.ముంపు గ్రామాల ప్రజలకు 4696 ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయడం జరిగింది.గత ప్రభుత్వం ముంపు గ్రామాల ప్రజలను మోసం చేసింది.భవిష్యత్తులో కాంగ్రెస్ పార్టీని బలపేతం చేయడానికి ఏఐసీసీ ఇచ్చిన సూచనలు అమలు చేస్తూ ముందుకు పోతున్నాం కానీ ఆయన అన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న ఏఐసీసీ సెక్రటరీ విశ్వనాథన్ పెరుమాళ్,ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, జిల్లా గ్రంథాలయ చైర్మన్ నాగుల సత్యనారాయణ,సిరిసిల్ల కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కేకే మహేందర్ రెడ్డి, పిసిసి పరిశిలకులు కృష్ణా రెడ్డి, ఫక్రుద్దీన్ మాజీ ఎమ్మెల్యే కటకటం మృత్యుంజయ,కరీంనగర్ పార్లమెంటు ఇంచార్చ్ వేలిచాలా రాజేందర్ రావు, జిల్లా పరిధిలోని అన్ని బ్లాక్,పట్టణ,మండల అధ్యక్షులు,అన్ని మార్కెట్ కమిటీ చైర్మన్లు, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## కాళేశ్వరం పాపం బి.ఆర్.ఎస్ పాలకులదే

## -మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

**హైదరాబాద్ ప్రజాబలం ప్రతినిధి**కాళేశ్వరం కూలిన పాపం ముమ్మాటికీ బి.ఆర్.ఎస్ పాలకులదే నని రాష్ట్ర నీటిపారుదల,పౌర సరఫరాల శాఖామంత్రి కెప్టెన్ ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి విరుచుకుపడ్డారు.
చేసిన నిర్వాకం చాలదన్నట్లు అసలు విషయాన్ని దృష్టి మరల్చేందుకు ఆ పార్టీ అసత్య ప్రచారానికీ పూనుకుందని ఆయన మండిపడ్డారు.
జాతీయ ప్రాజెక్టుల భద్రత సంస్థ వెల్లడించిన నివేదిక పై ఆయన తీవ్రంగా స్పందించారు.
ఈ రోజు సాయంత్రం డాక్టర్ బి.ఆర్.అంబెద్కర్ సచివాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సహచర మంత్రులు పొన్నం ప్రభాకర్, జూపల్లి కృష్ణారావు, ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ,లోకసభ సభ్యులు బలరాం నాయక్,శాసనసభ్యులు సత్యనారాయణ నీటిపారుదల శాఖా ప్రత్యేక కార్యదర్శి ప్రశాంత్ జీవన్ పాటిల్,ఆర్%ఙ%ఆర్ కమిషనర్ వినయ్ కృష్ణారెడ్డి, ఇ. ఎన్.సి అనిల్ కుమార్ తదితరులతో కలసి ఆయన పాల్గొన్నారు.
ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ స్వతంత్ర భారతదేశ చరిత్రలోనే కాళేశ్వరం కూలిన దురదృష్టకరసంఘటన నిలిచి పోతుందన్నారు.
ఇంజినీరింగ్ వైఫల్యానికి ఇదో పరాకాష్ట అని ఆయన పేర్కొన్నారు. బి.ఆర్.ఎస్ ప్రభుత్వ హయంలో నిర్మించిన ప్రాజెక్టు వారి హయంలోనే కూలి పోయిందన్నారు. మెడిగడ్డ, సుందిళ్ళ బ్యారేజిల నిర్మాణాలు పూర్తిగా కూలి పోయాయని ఎన్.డి.ఎస్.ఏ నివేదికలో స్పష్టం అయ్యిందని ఆయన చెప్పారు.
మాజీ ముఖ్యమంత్రి కేసిఆర్ అవగాహన రాహిత్యానికి నిదర్శనంగా ఆయన అభివర్ణించారు. కాళేశ్వరం పేరుతో బి.ఆర్.ఎస్ పాలకులు చేసిన అప్పులు మూడు తరాలకు భారంగా పరిణమించగా రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ చిన్నాభిన్నం అయ్యిందన్నారు.నాటి ప్రభుత్వం భారీ వడ్డీలతో చేసిన రుణాలకు రాష్ట్ర ప్రభుత్వం సాలీనా 16,000 కోట్లు చెల్లించాల్సిన దుస్థితి ఏర్పడిందన్నారు.ఇది రాష్ట్ర ఆర్థిక వ్యవస్థతో పాటు తెలంగాణా రైతాంగానికి మోయలేని భారంగా మారిందన్నారు.
ఎన్.డి.ఎస్.ఏ నివేదిక ప్రకారం భద్రతా ప్రమాణాలు పాటించక పోగా ప్రాజెక్టు నిర్మాణానికి సంబంధించిన నిబంధనల ఉల్లంఘనకు పాల్పడ్డట్లు తెలిపోయిందన్నారు.2019 నుండే నీళ్ల కారడం,పగుళ్లు ఏర్పడడం జరిగినా నాటి ప్రభుత్వం పట్టించుకోక పోవడంతోటే ఇప్పుడూ ఈ పరిస్థితి దాపురించి కోట్లాది ప్రజాధనం దుర్వినియోగం జరిగిందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు
వాస్తవానికి తుమ్మిడిహట్టి దగ్గర నిర్మించాల్సిన ఈ ప్రాజెక్టును రీ డిజైన్ పేరుతో నిర్మించిన ప్రాజెక్టు ఏ రకంగా కూలిపోయిందన్న విషయాన్ని ప్రజలకు తెలియ జెప్పేందుకే మా యి ప్రయత్నమన్నారు
ప్రాజెక్టు నిర్మాణం కోసం కాకుండా పబ్లిసిటీ కోసం బి.ఆర్.యస్ పాలకులు తహ తహ లాడరని దాని ఫలితమే ఇప్పుడు రాష్ట్ర ప్రభుత్వానికి భారంగా పరిణమించిందన్నారు.
రెండు టీ.యం.సి ల నీటి సామర్థ్యం తో రూపొందించ బడిన బ్యారేజీ లలో 10 టి.యం.సి ల పై బడి నీటిని నిలువ చేసి పబ్లిసిటీ పబ్బం గడుపుకోవలని చూసిన బి.ఆర్.ఎస్ పాలకులకు వారి హయాంలోనే కూలిపోవడం వారి పరిపాలనా వైఫల్యాలను బహిర్గతం చేసిందన్నారు.తుమ్మిడి హట్టి వద్ద నీటి సౌలభ్యత లేదని బి.ఆర్.ఎస్ పాలకులు తప్పుడు ప్రచారం చేశారని అది ముమ్మాటికీ సత్యదూరమన్నారు.
రాష్ట్రానికి వేల కోట్లు నష్టపరిచడం ముమ్మాటికీ నేరంగా పరిగణించాలన్నారు.కాళేశ్వరం కూలడం అన్నది బి.ఆర్.ఎస్ పాలకుల వైఫల్యమే నని ఆయన తేల్చిచెప్పారు. ఇది ప్రకృతితో జరిగిన వైఫల్యం ఎంత మాత్రం కాదని ముమ్మాటికీ ఇది ప్రజలను మోసగించాలన్న దుర్బుద్ధితో నాటి పాలకులు రాజకీయ అహంకారంతో తీసుకున్న నిర్ణయమే నని ఆయన దుయ్యబట్టారు.
అందుకు బాధ్యత వహించాల్సిన మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఎన్.డి.ఎస్.ఏ ను విమర్శించడం అంటే అది ఆయన అహంకారానికి దర్పం పడుతుందన్నారు.
ఎన్.డి.ఎస్.ఏ కాళేశ్వరం ప్రాజెక్టు పై వెలువరించిన నివేదికను చూస్తుంటే ఇది తెలంగాణా రాష్ట్రానికి జరిగిన తీరని అన్యాయమని తెలంగాణా ప్రజల మనోభావాలను గాయపర్చిన సందర్భంగా ఆయన పేర్కొన్నారు.
ఖమ్మం జిల్లాలో నిర్మించ తల పెట్టిన సీతారామ సాగర్ ప్రాజెక్టు అనుమతుల కోసం కేంద్ర జలశక్తి మంత్రిత్వశాఖను సంప్రదించినపుడు కాళేశ్వరం ప్రాజెక్టును దృష్టిలో పెట్టుకుని తిరస్కరించిన విషయాన్ని ఆయన గుర్తుచేశారు.
ఎన్ డి ఎస్ ఏ నివేదికను అనుసరించి బ్యారేజీలను పునరుద్దరించాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. సాంకేతిక నిపుణులతో చర్చించి భవిష్యత్ ప్రణాళికలు రూపొందించ నున్నట్లు ఆయన వెల్లడించారు.
ఇంతటి విపత్తుకు బాద్యులైన వారిపై చట్టపరంగా చర్యలు ఉంటాయన్నారు. రాష్ట్ర మంత్రివర్గంలో చర్చించి నిర్ణయం తీసుకుంటామన్నారు
వాటర్ మేనేజ్మెంట్,ల్యాండ్ ట్రైనింగ్ అండ్ రిసెర్చ్ ఇనిస్టిట్యూట్ వంటి సాంకేతిక శిక్షణా సంస్థను బలోపేతం చేసే ఇంజినీర్లకు శిక్షణ ఇవ్వబోతున్నామన్నారు
తుమ్మడి హట్టిని ఆధారం చేసుకుని ప్రాణహిత-చేవెళ్ల పునరుద్ధరించే అంశంపై ఆయన స్పందిస్తూ నీటిపారుదల సలహాదారు ఆదిత్యనాథ్ దాస్ అధ్యయనం చేస్తున్నారని ఆయన తెలిపారు.

## కశ్మీర్‌లో మరిన్ని ఉగ్రదాడులు జరిగే ప్రమాదం ఉంది : ఇంటెలిజన్స్ హెచ్చరికలు జారీ



న్యూఢిల్లీ ఏప్రిల్ 29 జమ్ముకశ్మీర్‌లోని పహల్‌గామ్‌లో ఉగ్రవాదులు సృష్టించిన మారణకాండలో 26 మంది ప్రాణాలు కోల్పోయిన విషయం తెలిసిందే. ఈ ఘటన తర్వాత భారత్ పాకిస్థాన్ మధ్య ఉద్రిక్త వాతావరణం నెలకొంది. భారత భద్రతా బలగాలు ఉగ్రవాదులను అంతం చేసే పనిలో నిమగ్నమై ఉన్నాయి. ఈ నేపథ్యంలో ఇంటెలిజన్స్ చేసిన ఓ హెచ్చరిక మరింత భయాందోళనకు గురి చేస్తోంది.పహల్‌గామ్ ఘటనను మరవక ముందే కశ్మీర్‌లో మరిన్ని ఉగ్రదాడులు జరిగే ప్రమాదం ఉందని ఇంటెలిజన్స్ హెచ్చరికలు జారీ చేసింది. ఈ క్రమంలో 50 పర్యాటక ప్రదేశాలను జమ్ముకశ్మీర్ ప్రభుత్వం మూసివేసింది. దీంతో పబ్లిక్ మార్కులు, గార్డెన్లు ఇతర పర్యటక ప్రదేశాలు మూతబడ్డాయి. అయితే ఇవి మళ్లీ ఎప్పుడు తిరిగి తెరుచుకుంటాయనే విషయంలో స్పష్టత లేదు. ఇంటెలిజన్స్ నుంచి హెచ్చరికలు వచ్చిన నేపథ్యంలో భద్రతను మరింత కట్టుదిట్టం చేశారు.

## ఎల్లారెడ్డి నియోజక వర్గం లింగంపేట మండలం

## షెట్ పల్లి గ్రామంలో భూ భారతి కార్యక్రమం..

### పాల్గొన్న మంత్రి పొంగులేటి, ఎమ్మెల్యే మదన్ మోహన్, ఎంపి సురేష్ షట్కర్..

### మంత్రి పొంగులేటి మాట్లాడుతూ

కామారెడ్డి జిల్లా ప్రజాబలం ప్రతినిధి:9 నెలలు మేదోమదనం చేసి భూ భారతి చట్టం రూపొందించాం..
ఈ చట్టాన్ని అందరి సలహాలు, సూచనలు తీస్కుని తయారు చేసాం..
అసెంబ్లీలో భూ భారతి చట్టాన్ని బిఆరేస్ అడ్డుకునే యత్నం చేసింది..
పేదల కోసమే కాంగ్రెస్ భూ భారతి చట్టం తెచ్చింది..
అంబేద్కర్ స్పూర్తితో రోల్ మోడల్ గా ఉండేలా చట్టాన్ని రూపొందించాం..
కేసీఆర్ చేప్పిందే చట్టంలా ధరణి తెచ్చి పేదల భూములు లాక్కున్నారు.
ఇకపై రెవిన్యూ యంత్రంగమే భూ సమస్యలు పరిష్కరిస్తుంది..
15 రోజుల్లో గ్రామ రెవిన్యూ అధికారులను నియమిస్తాం..
త్వరలో 6 వేల మంది ప్రైవేట్ సర్వేయర్లకు శిక్షణ ఇచ్చి లైసెన్స్ లు ఇస్తాం..
త్వరలో పాసు బుక్కుల్లో మ్యాప్ లు ఇస్తాం..
అటవీ భూముల సమస్యలను కూడా పరిష్కరిస్తాం..
పైలెట్ మండలలుగా ఉన్న 4 మండలాల్లో భూ భారతి ద్వారా సమస్యలను జూన్ 2 వరకు పరిష్కరిస్తాం..
ఇందిరమ్మ రాజ్యంలో ఆగస్టు వరకు రాష్ట్రంలో ఉన్న భూ సమస్యలు పరిష్కరిస్తాం..
కేసీఆర్ చేయని పనులన్నీ తాము చెడుతున్నామని కేసిర్ ఏడవటం విడ్డురం
కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న ప్రజా సంక్షేమ కార్యక్రమాలను చూసి బిఆరెస్ ఓర్వలేకపోతుంది..
మే 5 లోపు ఇందిరమ్మ లబ్ధిదారులకు ఇల్లు మంజూరు చేస్తాం..
ఇది నిరంతర ప్రక్రియ.
గత ప్రభుత్వం లక్షల కోట్లు అప్పు చేసినా.. తాము సంక్షేమ కార్యక్రమాలు నిర్వహిస్తున్నాం..
మళ్ళీ వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమే.. ఇందిరమ్మ రాజ్యమే..

## భూ భారతి చట్టం ప్రభుత్వం రైతులకు ఇచ్చే వరం.

## వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్.

### కొనరావుపేట మండలం నిజామాబాద్ గ్రామంలో భూ భారతి అవగాహన సదస్సులో పాల్గొన్న కలెక్టర్.



రాజన్న సిరిసిల్ల ప్రతినిధి, కోనరావుపేట, ( ప్రజాబలం ), తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రూపొందించిన భూభారతి ( రికార్డ్ ఆఫ్ రైట్స్ ఇన్ ల్యాండ్ ) చట్టం2025 పై అవగాహన సదస్సును కోనరావుపేట మండలం నిజామాబాద్ గ్రామంలో నిర్వహించగా, వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడారు. ముందుగా ధరణి చట్టం, భూ భారతి చట్టంలోని వివిధ అంశాలను కలెక్టర్ వివరించారు.
ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ మాట్లాడుతూ భూభారతి చట్టం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఇతర మంత్రుల సమక్షంలో చట్టం ఏర్పాటు చేసుకోవడం జరిగిందని తెలిపారు. కొన్ని రోజులుగా జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ సమక్షంలో ప్రజలకు అవగాహన సదస్సులు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. కొన్ని సంవత్సరాలుగా యాజమాన్య హక్కులు ఉన్నా కానీ వాటిని మనం పొందలేకపోయామని పేర్కొన్నారు. గతంలో అసైన్మెంట్ కమిటీ ఉండేదని, ధరణి చట్టంతో దానిని తొలగించారని ఆయన వివరిరారు. ధరణి చట్టానికి సరియైన ప్రణాళికలు లేకుండా రూపొందించారని విమర్శించారు. తాత, ముత్తాతలు కొన్న భూములను ధరణి వల్ల మళ్ళీ పాత వాళ్లకే పట్టా ఉండడంతో రైతులు చాలా ఇబ్బందులు ఎదుర్కొన్నారు అని గుర్తు చేశారు. పేదవారికి ఉపయోగపడే ప్రతి ఒక్క పథకాన్ని అమలు చేసింది తమ ప్రభుత్వాన్ని స్పష్టం చేశారు. ప్రజా ప్రభుత్వంలో మహిళా తల్లులకు ఉచిత బస్సు ప్రయాణం, ఉచిత విద్యుత్, 500/- రూపాయలకే వంట గ్యాస్ సిలిండర్ల సరఫరా చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా పేద ప్రజలకు సన్న బియ్యం పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. రైతులకు ఏకకాలంలో రెండు లక్షల రూపాయల వరకు రుణమాఫీ చేయడం జరిగిందని, దశాబ్దాల కళ ఎస్సీ వర్గీకరణ అమలు చేయడం జరిగిందని చెప్పారు. ఇంకా కొన్ని కార్యక్రమాలను అమలు చేసుకోవాలి త్వరలోనే వాటిని అమలు చేసుకుందామని, యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడం కోసం రాజీవ్ యువ వికాసం అమలు చేస్తున్న మనీ వివరించారు. దీని ద్వారా సుమారు 5 లక్షల మంది యువతకు ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నామని అని పేర్కొన్నారు. రైతులను రాజుగా చేయడమే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ ఎల్లయ్య, కోనరావుపేట తహసిల్దార్ వరలక్ష్మి, గ్రామ ప్రజలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# సింగిల్ టైమ్ సెటిల్ మెంట్ లే ఔట్లు

కర్నూలు, ఏప్రిల్ 29 ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. అనుమతులు లేని పాత లేఅవుట్లకు అనుమతులు పునరుద్ధరించాలని నిర్ణయించింది. ప్రభుత్వ నిర్ణయం ద్వారా వివిధ పట్టణాభివృద్ధి సంస్థల నుంచి 15 నుంచి 20 ఏళ్ల క్రితం అనుమతులు తీసుకుని, గడువులోగా పనులు పూర్తిచేయని 870 లేఅవుట్లకు అనుమతులు మంజూరు చేయనున్నారు. ఇందులో అమరావతి పరిధిలోనే ఎక్కువ లేఅవుట్లు ఉన్నాయి. సీఆర్డీఏ పరిధిలో 624 లేఅవుట్లు, వీఎంఆర్డీఏ పరిధిలో 182 లేఅవుట్లు ఉన్నాయి.అలాగే కర్నూలు, తిరుపతి, శ్రీకాకుళం, పుట్టపర్తి వంటి చోట్ల మిగతా లేఅవుట్లు ఉన్నాయి. ప్రభుత్వం నిర్ణయంతో ఈ లేఅవుట్లలో ప్లాట్లను కొనుగోలు చేసిన సుమారుగా 85 వేల కుటుంబాలకు లబ్ధి కలగనుంది. ఇంటి నిర్మాణం కోసం గతంలో స్థలాలు కొనుగోలు చేసినప్పటికీ.. లేఅవుట్లకు పర్మిషన్లు లేకపోవటంతో అధికారులు ఇళ్ల నిర్మాణాలకు అనుమతులు ఇవ్వడం లేదు. తాజాగా ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంతో అలాంటి వారికి ప్రయోజనం కలగనుంది.లేఅవుట్ల అభివృద్ధి కోసం అనుమతులు తీసుకున్న తర్వాత.. మూడేళ్లలోగా నిర్దేశించిన పనులు పూర్తి చేయాలి. లేఅవుట్లలో రోడ్డు, కాలువల నిర్మాణంతో పాటుగా లైట్లు వంటి మౌలిక సదుపాయాలు కల్పించాల్సి ఉంటుంది. ఈ సదుపాయాలన్నీ కల్పించిన తర్వాతే.. మార్ట్‌గేజ్ పెట్టిన ప్లాట్లను పట్టణాభివృద్ధి సంస్థలు విడుదల చేస్తాయి. అయితే ఏపీలో 870 లేఅవుట్లకు పర్మిషన్లు తీసుకున్నా కూడా.. గడువులోగా పనులు పూర్తి చేయలేదు. ఈ 870 లేఅవుట్లలో 85 వేల వరకూ ప్లాట్లు ఉన్నాయి. అయితే పనులు పూర్తి చేయకపోవటంతో మూడేళ్ల తర్వాత ఈ లేఅవుట్ల పర్మిషన్లు రద్దు అయ్యాయి. అయితే మరోసారి ఫీజులు కట్టి పర్మి?షన్లు పునరుద్ధరించుకునే అవకాశం ఉన్నప్పటికీ.. భారీగా ఫీజులు, డెవలప్‌మెంట్ ఛార్జీలు సైతం చెల్లించాల్సి ఉండటంతో వ్యాపారులు ముందుకురాలేదు. దీంతో ఈ లేఅవుట్లలోని 85 వేల ప్లాట్లను కొన్న కుటుంబాలు ఇబ్బందులకు గురయ్యా.యి.అనుమతిలేని ప్లాట్లలో ఇళ్లు కట్టుకోవడానికి అధికారులు అనుమతించలేదు. అలాగే బ్యాంకుల్లో రుణం తీసుకోవటానికి ఎల్పీ నంబర్ లేకపోవటంతో.. బ్యాంకు అధికారులు ఒప్పుకోలేదు. దీంతో ప్లాట్లు కొనుగోలు చేసిన వారు ఇబ్బందులు పడ్డారు. ఈ నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వన్‌టైమ్ సెటిల్‌మెంట్ కింద అనుమతులు పునరుద్ధరించుకునే అవకాశం కల్పించింది. అలాగే డెవలప్‌మెంట్ ఛార్జీలను సైతం మినహాయించారు. ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని ప్రభుత్వ అధికారులు సూచిస్తున్నారు.

# మరీ ఇంత అధ్వాన్నంగానా...
# వందేళ్ల పండుగ

విశాఖపట్టణం, ఏప్రిల్ 29, దేశంలో అత్యంత పురాతన విశ్వవిద్యాలయం.. ఆంధ్ర విశ్వకళా పరిషత్ వందేళ్ల పండుగ జరుపుకుంటోంది. ఎంతోమంది మహనీయులు ఈ విశ్వవిద్యాలయంలో చదివారు. ఎంతోమంది మహానుభావులు వైస్ ఛాన్స్ లర్లుగా వ్యవహరించారు. జాతీయస్థాయిలో కీలక స్థానాలకు చేరుకున్నారు. రాజ్యాంగబద్ధమైన పదవులు సైతం పొందారు. అటువంటి గొప్పతనం ఆంధ్ర యూనివర్సిటీది. 1926 ఏప్రిల్ 26న ఏర్పాటయింది ఆంధ్ర విశ్వ కళాపరిషత్. వందేళ్ల చరిత్రను పూర్తి చేసుకుంది. శతవసంత వేడుకలు జరుపుకుంటుంది. వచ్చే ఏడాది ఏప్రిల్ 26 వరకు వేడుకలు కొనసాగించాలని నిర్ణయించింది. అయితే ప్రారంభోత్సవ వేడుకలు కళ తప్పాయి.ఆంధ్ర యూనివర్సిటీకి తొలి ఉపాధ్యక్షుడిగా కట్టమంచి రామలింగారెడ్డి పనిచేశారు. రెండో విసిగా డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ వ్యవహరించారు. ఈ ఇద్దరు ఏయూ పురోభివృద్ధికి ఎంతగానో దోహదపడ్డారు. అటు తరువాత వచ్చిన వీసీలు సైతం తమదైన ముద్ర చాటుకున్నారు. ఏయూలో ఎంతోమంది చదువుకొని ఉన్నత రంగాల్లో స్థిరపడ్డారు. మాజీ ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్య నాయుడు, మాజీ స్పీకర్ జీవీఎంసీ బాలయోగి, కేంద్ర మాజీ మంత్రి కింజరాపు ఎర్రంనాయుడు తో పాటు చాలామంది ఇక్కడ చదివి ఉన్నత స్థానాలకు వెళ్లారు. అటువంటి ఏయూ వందేళ్ల పండుగ జరుపుకుంటుంది అంటే ఎలా ఉండాలి. కానీ కనీసం ఆ సందడి లేకుండా పోయింది. ఎవరు రాకుండానే ఏయూ శతాబ్ది ఉత్సవాలు పేలవంగా ప్రారంభం అయ్యాయి. విశాఖ బీచ్ రోడ్లో వాక్ థాన్ నిర్వహించారు. కానీ ఉత్సాహం అయితే పెద్దగా కనిపించలేదు.ఏయూ శతాబ్ది ప్రారంభ ఉత్సవాలకు సీఎం చంద్రబాబు వచ్చి ఉంటే బాగుండేదన్న అభిప్రాయం వినిపిస్తోంది. కనీసం విద్యాశాఖ మంత్రిగా ఉన్న నారా లోకేష్ హాజరైన పర్వాలేదనిపించేది. కనీసం ఇక్కడ చదువుకున్న ప్రముఖులు వచ్చినా కొంత కళ వచ్చేది. కానీ ఎవరు హాజరు కాకపోవడంతో తూతూ మంత్రంగా ప్రారంభించారు. ఏయూకి జాతీయస్థాయిలో మంచి గుర్తింపు ఉంది. ఇప్పటికీ ఆంధ్ర యూనివర్సిటీ కి విదేశీ విద్యార్థులు వస్తూనే ఉన్నారు. నాక్ గ్రేడింగ్ లో నంబర్ వన్ స్థానంలో కొనసాగుతోంది. కనీసం యూనివర్సిటీ ఖ్యాతిని చాటి చెప్పేందుకే నైనా వేడుకగా ఈ ప్రారంభోత్సవాన్ని జరిపించాల్సి ఉంది. కానీ ఏదో తూతూ మంత్రంగా మామ అనిపించేశారు.వాస్తవానికి ఏపీలో ఇప్పుడు ఉన్న యూనివర్సిటీలో అత్యంత పురాతనమైనది ఆంధ్ర విశ్వకళా పరిషత్. ఇప్పటికీ అదే ఆదరణతో కొనసాగుతోంది. దాదాపు పదివేల మంది విద్యార్థులు ఇక్కడ విద్యను అభ్యసిస్తున్నారు. విదేశీ విద్యార్థులు సైతం ఉన్నారు. పురాతన కోర్సుల నుంచి అత్యాధునిక కోర్సుల వరకు అన్ని రకాలు అందుబాటులో ఉన్నాయి. ఇంతటి ఘనచరిత కలిగిన ఆంధ్ర యూనివర్సిటీ విషయంలో నిర్లక్ష్యం మాత్రం విమర్శలకు తావిస్తోంది. వందేళ్ల వేడుకలు కళ తప్పడం మాత్రం విస్మయం వ్యక్తం అవుతోంది.

# ఇంకా అదే విశ్వాసమా...

తిరుపతి, ఏప్రిల్ 28, వై నాట్ కుప్పం.. వైయస్సార్ కాంగ్రెస్ హయాంలో వినిపించిన మాట ఇది. కుప్పంలో చంద్రబాబును సైతం 2024లో ఓడిస్తామని గంటాపథంగా చెప్పారు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నేతలు. దానికి కారణం లేకపోలేదు. స్థానిక సంస్థల ఎన్నికలతో పాటు మున్సిపల్ ఎన్నికల్లో సత్తా చాటింది వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ. తెలుగుదేశం పార్టీని ఒక వ్యూహాత్మకంగా దెబ్బతీసింది. అప్పటినుంచి కుప్పం తో పాటు వై నాట్ 175 అన్న నినాదాన్ని కూడా బలంగా తీసుకెళ్లింది వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ. అయితే స్థానిక సంస్థల గెలుపు కాదు.. సార్వత్రిక ఎన్నికల్లో ప్రజల ఆలోచన సరళి మారుతుందని అంచనా వేయలేకపోయింది వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ. విశ్వాసం, అతి విశ్వాసానికి మించి.. మరింత అతి చేసింది. దానికి మూల్యం చెల్లించుకుంది. ఇప్పుడు అదే కుప్పం టిడిపికి దాసోహం అవుతోంది. కుప్పంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ బలం నీటి బుడగగా తేలిపోయిందిమున్సిపల్ చైర్మన్ ఉప ఎన్నికల్లో టిడిపి గెలిచింది కుప్పంలో గత ఏడాది కుప్పం మున్సిపల్ చైర్మన్ గా ఉన్న సుధీర్ రాజీనామా చేశారు. దీంతో ఇక్కడ ఉప ఎన్నిక అనివార్యంగా మారింది. 2021 లో జరిగిన కుప్పం మున్సిపల్ తొలి ఎన్నికల్లో వైసిపి విజయం సాధించింది. 2019లో మేజర్ పంచాయితీగా ఉన్న కుప్పంను మున్సిపాలిటీగా అప్ గ్రేడ్ చేసింది వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ. మొత్తం 25 వార్డులకు గాను 19 చోట్ల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ విజయం సాధించింది. దీంతో వై నాట్ 175 అన్న నినాదం తెరపైకి వచ్చింది.కుప్పం నియోజకవర్గం నుంచి వరుసగా గెలుస్తూ వస్తున్నారు చంద్రబాబుఎప్పుడు భారీ మెజారిటీ నమోదు అవుతూ వస్తోంది. అటువంటిది 2019 ఎన్నికల్లో జగన్ ప్రభంజనంతో అమాంతం మెజారిటీ పడిపోయింది. పైగా చంద్రబాబును నిర్వీర్యం చేయడం ద్వారా రాజకీయంగా దెబ్బతీయవచ్చని జగన్మోహన్ రెడ్డి భావించారు. ఆ బాధ్యతను సీనియర్ నేత పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డికి అప్పగించారు. దీంతో తన పుంగనూరు నియోజకవర్గాన్ని వదిలి ఎక్కువగా కుప్పంపై దృష్టి పెట్టారు పెద్దిరెడ్డి. అన్ని రకాల ప్రయోగాలు చేశారు. దీంతో నియోజకవర్గంలోని అన్ని పంచాయితీల్లో వైసిపి పాగా వేసింది. అంతటితో ఆగకుండా నియోజకవర్గంలోని నాలుగు మండలాల్లోని ప్రాదేశిక ఎన్నికల్లో కూడా వైసిపి సత్తా చాటింది. తొలిసారిగా మున్సిపాలిటీగా అవతరించిన కుప్పంను కైవసం చేసుకుంది వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ.అయితే 2024 సాధారణ ఎన్నికలకువచ్చేసరికి ప్రజల మూడ్ మారింది. అప్పటివరకు ఉన్న పరిస్థితుల్లో పూర్తిగా మార్పు కనిపించింది. అప్పటివరకు తమ చేతుల్లో ఎన్నికలు నిర్వహిస్తూ ప్రలోభాల పర్వం నడిచింది. కానీ సాధారణ ఎన్నికల్లో తిరిగి చంద్రబాబు నాయకత్వాన్ని కుప్పం నియోజకవర్గ ప్రజలు కోరుకున్నారు. అయితే వై నాట్ కుప్పం అని సౌండ్ చేసిన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి సార్వత్రిక ఎన్నికల్లో దిమ్మతిరిగి మైండ్ బ్లాక్ చేసేలా తీర్పు ఇచ్చారు కుప్పం ప్రజలు. అటు స్థానిక సంస్థల ప్రతినిధులు సైతం స్వచ్ఛందంగా టిడిపికి సరెండర్ అయ్యారు. దీంతో క్రమేపి స్థానిక సంస్థలు కూడా టిడిపి ఆధీనంలోకి వచ్చాయి.

# సైన్యం పేరుతో సైబర్ నేరగాళ్ల టోపి

హైదరాబాద్,ఏప్రిల్ 29, సైబర్ మోసగాళ్లకు అన్నీ అవకాశాలే. ఏ సందర్భం వచ్చినా బ్యాంక్ ఖాతాలు ఇచ్చి డబ్బులు జమ చేయమని ఫోర్స్ చేస్తూ ఉంటారు. ఇప్పుడు భారత్, పాకిస్తాన్ మధ్య ఉద్రిక్త పరిస్థితులను అలాగే క్యాష్ చేసుకోవాలని అనుకుంటున్నారు. ఇందు కోసం వాట్సాప్ ను వినియోగించుకుంటున్నారు. జమ్మూ కాశ్మీర్‌లోని పహల్గామ్‌లో జరిగిన ఉగ్రవాద దాడి తర్వాత భారతదేశం , పాకిస్తాన్ మధ్య ఉద్రిక్తత పరిస్థితి ఏర్పడింది. ఈ పరిస్థితిని ఆసరాగా చేసుకుని వాట్సాప్‌లో ఒక సందేశం వైరల్ అవుతోంది. కేంద్ర ప్రభుత్వం భారత సైన్యం కోసం బ్యాంకు ఖాతాను తెరిచిందని, సైన్యానికి సహాయం చేయడానికి ప్రజల నుండి ఆర్థిక సహాయం కోరిందని ఆ వాట్సాప్ సందేశం సారాంశం. ఫేస్‌బుక్, వాట్సాప్ ,మఇతర సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్‌లలో వైరల్ అవుతున్న సందేశంలో కనీసం ఒక్క రూపాయి అయినా జమ చేసి దేశభక్తిని చాటుకోవాలని సూచిస్తోంది. ఈ డబ్బుతో ఆయుధాలు కూడా కొనుగోలు చేస్తామని అందులో పేర్కొన్నారు. ఈ అంశం కేంద్రం దృష్టికి వెళ్లడంతో వెంటనే స్పందించింది. అది సైబర్ నేరగాళ్ల కుట్ర అని.. మొత్తం ఫేక్ అని ప్రెస్ ఇన్ఫర్మేషన్ బ్యూరో ప్రకటించింది. ఖఐః తన అధికారిక వెబ్‌సైట్ ద్వారా వైరల్ పోస్టుల గురించి ఖండించింది. వాట్సాప్‌లో తప్పుదారి పట్టించే సందేశం వైరల్ అవుతోందని, అందులో భారత సైన్యాన్ని ఆధునీకరించడం, యుద్ధంలో గాయపడిన లేదా అమరవీరులైన సైనికుల కోసం ప్రత్యేక బ్యాంకు ఖాతాలో ఆర్థిక విరాళాలు ఇవ్వడం గురించి చర్చ జరుగుతోందని పిఐబి తెలిపింది. అలాంటి పోస్టులను నమ్మవద్దని తెలిపింది. నటుడు అక్షయ్ కుమార్ పేరు కూడా ఈ వాట్సాప్ మెసెజ్‌లో ఉపయోగించారు. ఈ ప్రతిపాదనకు అక్షయ్ కుమార్ ప్రధాన ప్రమోటర్‌గా ఉన్నట్లుగా చెప్పుకుంటున్నారని.. అది కూడా పచ్చి అబద్ధమని స్పష్టం చేసింది. తెలంగాణ పోలీసులు కూడా ఇలాంటి మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలని ప్రకటన చేశారు.

# పీఓకే నుంచి పరార్

పహల్గాం ఉగ్రదాడితో భారత్– పాకిస్థాన్ మధ్య తీవ్ర ఉద్రిక్తతలు నెలకొన్నాయి. భారత్ ధీటైన సమాధానం ఇచ్చే సూచనలు కనిపిస్తున్నాయి. దీంతో.. దేనికైనా సిద్ధం, యుద్ధానికి రెడీ అంటూ పైకి మేకపోతు గాంభీర్యాలు ప్రదర్శిస్తున్నా.. పాకిస్థాన్ లోలోపల వణికిపోతుంది. ఉగ్రవాదులకు ఆశ్రయం ఇస్తున్నామని ఆధారాలతో తెలిస్తే.. అంతర్జాతీయంగా పాక్ ఒంటరి అవుతుందని తెలిసి ముందస్తు చర్యలు ప్రారంభించింది. పీవోకేలోని ఉగ్రవాద లాంచ్ ప్యాడ్‌లను పాకిస్థాన్ సైన్యం ఖాళీ చేయిస్తున్నట్లు తెలుస్తోంది. వారిని ఆర్మీ షెల్టర్లు, బంకర్లకు తరలిస్తున్నట్లు ఇంటెలిజెన్స్ వర్గాలు చెబుతున్నాయి.జమ్మూ కాశ్మీర్‌లోని పహల్గామ్‌లో జరిగిన ఉగ్రవాద దాడి తర్వాత భారత్ ప్రతీకారం తీర్చుకుంటామనే భయంతో.. పాకిస్తాన్ సైన్యం పాకిస్తాన్ ఆక్రమిత కాశ్మీర్ (పిఓకె) అంతటా అనేక ఉగ్రవాద లాంచ్ ప్యాడ్‌లను ఖాళీ చేయడం ప్రారంభించిందని నిఘా వర్గాలు సోమవారం వెల్లడించాయి.. భారత దాడులను నివారించడానికి ఉగ్రవాదులను ఆర్మీ షెల్టర్లు, భూగర్భ బంకర్లలోకి మారుస్తున్నారని నిఘా వర్గాలు తెలిపాయి..పీఓకే ప్రాంతం అంతటా చాలా లాంచ్ ప్యాడ్‌లు ఉన్నట్లు భారత భద్రతా సంస్థలు గుర్తించిన కొంతసేపటికే.. పాకిస్తాన్ ఈ చర్య తీసుకుంది.. కెల్, సర్ది, దుధ్నియల్, అత్ముకం, జురా, లిపా, పచ్చిబన్, ఫార్వర్డ్ కహుటా, కోట్లి, ఖుయిరట్టా, మంధర్, నికైల్, చమన్‌కోట్, జంకోట్ నుండి ఉగ్రవాదులను తరలించినట్లు నిఘా వర్గాలు చెబుతున్నాయి..ఈ లాంచ్ ప్యాడ్‌లు చాలా కాలంగా ఉగ్రవాదులను నియంత్రణ రేఖ (ఎల్ఓసి) దాటి జమ్మూ కాశ్మీర్‌లోకి ప్రవేవేశించడానికి..అలాగే.. ఉగ్రవాదులను సమీకరించే కీలక కేంద్రాలుగా పనిచేస్తున్నాయి. భారత నిఘా, ముందస్తు చర్యల నుంచి తన ఉగ్రవాద మౌలిక సదుపాయాలను కాపాడుకోవడానికి పాకిస్తాన్ ప్రయత్నాలు చేస్తున్నట్లు నిఘా వర్గాలు తెలిపాయి. ఏప్రిల్ 22న జరిగిన పహల్గామ్ ఉగ్రదాడి తర్వాత ఎల్ఓసి వెంబడి ఉద్రిక్తతలు తీవ్రంగా పెరిగాయి.. ఈ ఉగ్రదాడిలో 26 మంది మరణించారు.గత వారం, భారత భద్రతా దళాలు పాకిస్తాన్ ఆక్రమిత కాశ్మీర్ అంతటా పనిచేస్తున్న కనీసం 42 ఉగ్రవాద లాంచ్ ప్యాడ్‌లు, శిక్షణా కేంద్రాలపై నిఘా పెట్టాయి. నిఘా నివేదికల ప్రకారం, 150 నుండి 200 మంది శిక్షణ పొందిన ఉగ్రవాదులు ప్రస్తుతం వివిధ శిబిరాల్లో ఉండి, చొరబాటు ప్రయత్నాలకు సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. భారత్ వద్ద ప్రస్తుతం రెండు విమాన వాహక నౌకలు ఉన్నాయి. ఒకటి విక్రమాదిత్య, మరొకటి విక్రాంత్. ఈ నౌకలను హిందూ మహాసముద్రం, అరేబియా సముద్రం, బంగాళాఖాతంలో భద్రతా ప్రయోజనాల కోసం వినియోగిస్తారు" అని యూనివర్సిటీ ఆఫ్ మద్రాస్‌లో డిఫెన్స్ అండ్ స్ట్రాటజిక్ స్టడీస్ విభాగంలో పీహెచ్‌డీ చేస్తున్న తిరునావుక్కరసు చెప్పారు."ఇది చాలా ఉద్రిక్త పరిస్థితి. పహల్గాం దాడి వెనుక నిజంగా పాకిస్తాన్ హస్తం ఉండి, యుద్ధానికి అవకాశం ఉంటే గుజరాత్, ముంబయిలను ఆ దేశం సులభంగా లక్ష్యంగా చేసుకుంటుంది. అందుకే ఆ ప్రదేశాల్లో ఎలాంటి దాడులనైనా తిప్పికొట్టేందుకు ఈ నౌకను నిర్మించారు" అని తిరునావుక్కరసు అన్నారు.శ్రీనగర్ లేదా దిల్లీ వైమానిక స్థావరాల నుంచి విమానాలను నడపడం, ఇతర ప్రాంతాల నుంచి దాడులు చేయడం కంటే, ఈ వైమానిక స్థావరం పైనుంచి దాడిని మరింత సులభంగా, వేగంగా చేయవచ్చు. పాకిస్తాన్‌కు అలాంటి విమాన వాహక నౌక లేకపోవడం ఇండియాకు అనుకూలమైన విషయం" అని అన్నారాయన.యుద్ధనౌకకు పూర్తిగా ఇంధనం నింపితే మాటిమాటికి తీరానికి రావాల్సిన పనిలేకుండా సుదీర్ఘకాలం సముద్రంలోనే పనిచేయగలదన్నారు.మధ్య యుద్ధం జరుగుతుందో లేదో ఎవరూ ఊహించలేరు. ఇప్పుడు జరుగుతున్నదంతా భారతదేశపు సంసిద్ధతను తెలియజేయడానికే" అని మాజీ లెఫ్టినెంట్ కల్నల్ త్యాగరాజన్ అన్నారు.భారత సైన్యం తన యుద్ధనౌకలు, విమానాలు, సైనిక దళాలను అంతర్జాతీయ సరిహద్దు, నియంత్రణ రేఖ (ఎల్ఓసీ) వద్ద ఉన్న స్థావరాలలో మోహరిస్తోంది. శత్రుదళాలు ఏదైనా దాడికి సిద్ధమైతే భారత్ ముందుగానే ఎదుర్కోగలుగుతుంది.ఐఎన్ఎస్ విక్రాంత్ ప్రస్తుతం కార్వార్ నుంచి ముందుకు వెళ్తోందంటే అది కూడా ఒక కారణమే. శత్రువుల ఇంధన ఉత్పత్తి కేంద్రాలు, భూ, సముద్ర, వైమానిక స్థావరాలు, సమాచార కేంద్రాలు, ఆయుధ డిపోలు, చమురు డిపోలను లక్ష్యంగా చేసుకుని దాడులు చేసేందుకు అవకాశం ఉంటుంది.'1971 యుద్ధం సమయంలో ఐఎన్ఎస్ విక్రాంత్ తూర్పు పాకిస్తాన్ (ప్రస్తుత బంగ్లాదేశ్)పై సైనిక చర్యలు, నౌకాదళ దాడులు నిర్వహించింది. ప్రస్తుత కార్యకలాపాలు 1971 యుద్ధ వ్యూహాన్నిఅనుసరిస్తూ జరిగి ఉండొచ్చు" అని త్యాగరాజన్ అన్నారు.రెండో ప్రపంచ యుద్ధం ముగిశాక ఈ నౌక నిర్మాణ పనులు ఆగిపోయాయి. అప్పుడు బ్రిటీష్ ప్రభుత్వం ఆ అసంపూర్ణ నౌకను అమ్మేస్తామని ప్రకటించింది. 1957లో భారత్ ఈ నౌకను కొనుగోలు చేసింది. నిర్మాణ పనులు పూర్తయిన తర్వాత 1961లో దానిని జాతికి అంకితం చేశారు.సముద్ర మార్గం ద్వారా పాక్ సైనికుల దాడులను అడ్డుకుని, శత్రు లక్ష్యాలను ధ్వంసం చేసిందని ప్రెస్ ఇన్ఫర్మేషన్ బ్యూరో పేర్కొంది.భారత నౌకాదళంలో 36 ఏళ్లపాటు సేవలందించిన తరువాత 1997లో విక్రాంత్‌కు విశ్రాంతిని ఇచ్చారు. దీనిని పూర్తిగా ధ్వంసం చేయడానికి ముందు 15 ఏళ్లపాటు మ్యూజియంగానూ ఉపయోగించారు.హిజ్బుల్ ముజాహిదీన్, జైష్-ఎ-మొహమ్మద్ , లష్కరే-ఎ-తోయిబా నుండి దాదాపు 60 మంది విదేశీ ఉగ్రవాదులు జమ్మూ కాశ్మీర్‌లో చురుగ్గా ఉన్నారని, 17 మంది స్థానిక ఉగ్రవాదులు ఉన్నారని నిఘా వర్గాలు నివేదించాయి..

# ఆపరేషన్ కగార్ పై
# పెరుగుతున్న వ్యతిరేకత

హైదరాబాద్, ఏప్రిల్ 29, 2026 మార్చి నాటికి దేశంలో నక్సలిజం అనేది లేకుండా చేయాలని కేంద్రం భావిస్తోంది. ఈ క్రమంలో ఆపరేషన్ కగార్ పేరుతో మావోయిస్టుల వేట కొనసాగిస్తోంది. గడిచిన నాలుగు నెలల్లో వందల మందిని ఎన్‌కౌంటర్ చేయించింది. ఈ నేపథ్యంలో ఆపరేషన్ కగార్ పేరుతో జరుగుతున్న హత్యాకాండపై వ్యతిరేకత పెరుగుతోంది. మావోయిస్టులు చర్చలకు వస్తామని ప్రకటించినా.. కేంద్రం ఆపరేషన్ కొనసాగించడంపై ఇప్పుడు చర్చ జరుగుతోంది.తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్.. బీఆర్ఎస్ సిల్వర్ జూబ్లీ వేడుకల్లో ఆపరేషన్ కగార్ నిలిపివేయాలని కేంద్రాన్ని డిమాండ్ చేశారు. ఎల్కతుర్తి సభ వేదికగా పిలుపునిచ్చారు. మరుసటి రోజే తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి కూడా ఆపరేషన్ కగార్‌పై కీలక సమావేశం నిర్వహించారు. మాజీ హోం మంత్రి జానారెడ్డితో సమావేశమై ఆపరేషన్ కగార్ అంశంపై చర్చించారు. ఈ సమావేశంలో ప్రభుత్వ సలహాదారులు కే. కేశవరావు, వేం నరేందర్‌రెడ్డి కూడా పాల్గొన్నారు. తెలంగాణ?ఛత్తీస్‌గఢ్ సరిహద్దుల్లో కేంద్ర ప్రభుత్వం చేపట్టిన ఆపరేషన్ కగార్‌లో మావోయిస్టుల టార్గెట్‌పై తీవ్ర విమర్శలు వ్యక్తమవుతున్న నేపథ్యంలో, ఈ భేటీ ప్రాధాన్యత సంతరించుకుంది.తెలంగాణ, ఛత్తీస్‌గఢ్ సరిహద్దు ప్రాంతాల్లోని కర్రెగుట్టలో కేంద్ర ప్రభుత్వం ఆపరేషన్ కగార్ పేరుతో మావోయిస్టులపై దాడులు చేస్తోంది. ఈ ఆపరేషన్‌లో బాంబు దాడుల ద్వారా వందలాది మంది మావోయిస్టులు మరణిస్తున్నట్లు సమాచారం. ఈ చర్యలను తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌తో పాటు పలు పౌర హక్కుల సంఘాలు తీవ్రంగా ఖండించాయి. ఈ ఆపరేషన్ మానవ హక్కుల ఉల్లంఘనకు దారితీస్తోందని, సామాజిక సమస్యలను సైనిక చర్యలతో పరిష్కరించలేమని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.ఈ క్రమంలో తెలంగాణ సీఎం మీడియాతో మాట్లాడుతూ నక్సలిజం సమస్యను సామాజిక కోణంలో పరిశీలించాలని, కేవలం శాంతి భద్రతల సమస్యగా చూడకూడదని స్పష్టం చేశారు. "మావోయిస్టుల భావజాలాన్ని చంపడం సరైన పరిష్కారం కాదు. ఈ అంశంపై జాతీయ స్థాయిలో సమగ్ర చర్చ జరగాలి," అని ఆయన అన్నారు. శాంతి చర్చల కమిటీ సమావేశంలో కూడా ఈ విషయాన్ని ఆయన ఉద్ఘాటించారు. ఆపరేషన్ కగార్‌ను నిలిపివేయాలని, ఈ విషయంపై మంత్రులతో చర్చించిన అనంతరం కేంద్ర ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపిస్తామని రేవంత్ తెలిపారు.కాంగ్రెస్ పార్టీ ఈ అంశంపై అంతర్గతంగా చర్చించి నిర్ణయం తీసుకున్న తర్వాత, రాష్ట్ర ప్రభుత్వం తమ అధికారిక విధానాన్ని ప్రకటిస్తుందని సీఎం స్పష్టం చేశారు. ఈ నేపథ్యంలో, రాష్ట్రంలోని సీనియర్ నాయకులు, సలహాదారులతో సమావేశాలు కొనసాగుతున్నాయి. ఈ చర్చలు రాష్ట్రంలో నక్సలిజం సమస్యకు శాశ్వత పరిష్కారం కనుగొనే దిశగా ఒక ముందడుగుగా భావిస్తున్నారు.ఆపరేషన్ కగార్‌లో అమాయక పౌరులు, గిరిజనులు కూడా బలవుతున్నారని పౌర హక్కుల సంఘాలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. ఈ ఆపరేషన్‌ను వెంటనే నిలిపివేయాలని, సామాజిక?ఆర్థిక సమస్యలను పరిష్కరించడం ద్వారా మావోయిస్టు ఉద్యమాన్ని నియంత్రించాలని వారు కోరుతున్నారు. ఈ డిమాండ్‌కు మద్దతుగా రాష్ట్రంలోని పలు సామాజిక సంస్థలు, రాజకీయ నాయకులు కూడా గళం విప్పుతున్నారు.

శాంతి చర్చలు: నక్సలిజం సమస్యను శాంతియుతంగా పరిష్కరించేందుకు శాంతి చర్చల కమిటీ ద్వారా చర్చలు కొనసాగించాలని సీఎం సూచించారు.

సామాజిక సంస్కరణలు: గిరిజన, బడుగు వర్గాల ఆర్థిక?సామాజిక సమస్యలను పరిష్కరించడం ద్వారా మావోయిస్టు ఉద్యమానికి మూల కారణాలను తొలగించాలని రేవంత్ రెడ్డి అభిప్రాయపడ్డారు.

కేంద్రంతో సంప్రదింపులు: ఆపరేషన్ కగార్ నిలిపివేయడానికి కేంద్ర ప్రభుత్వంతో చర్చలు జరపాలని రాష్ట్ర ప్రభుత్వం యోచిస్తోంది.

ఆపరేషన్ కగార్‌పై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీసుకున్న వైఖరి, నక్సలిజం సమస్యను సామాజిక కోణంలో పరిష్కరించాలనే ఆలోచన రాష్ట్రంలో కొత్త చర్చకు దారితీసింది. జాతీయ స్థాయిలో ఈ అంశంపై చర్చ జరిగితే, శాశ్వత పరిష్కారం సాధ్యమవుతుందని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తోంది. ఈ దిశగా కాంగ్రెస్ పార్టీ, రాష్ట్ర ప్రభుత్వం తీసుకునే నిర్ణయాలు రాబోయే రోజుల్లో ఆసక్తికరంగా ఉండనున్నాయి.

# రాయలసీమ ఎక్స్ప్రెస్లో భారీ దోపిడీ

అనంతపురం నిజామాబాద్ నుంచి తిరుపతి వెళ్తున్న రాయలసీమ ఎక్స్ప్రెస్లో భారీ దోపిడీ జరిగింది. అనంతపురం జిల్లాలోని గుత్తి వద్ద మంగళవారం తెల్లవారుజామున 1.30 గంటల సమయంలో ఈ ఘటన చోటుచేసుకుంది. అమరావతి ఎక్స్ప్రెస్కు లైన్ క్లియర్ చేసేందుకు గుత్తి శివారులో రాయలసీమ ఎక్స్ప్రెస్ను నిలిపారు. అప్పటికే అక్కడ మాటువేసిన ఐదుగురు దుండగులు రైలులోకి చొరబడ్డారు. మొత్తం పది బోగీల్లో దోపిడీకి పాల్పడ్డారు. ప్రయాణికుల బంగారం, నగదుతోపాటు విలువైన వస్తువులను ఎత్తుకెళ్లారు. ఈ ఘటనపై బాధితులు తిరుపతి రైల్వే పోలీసులకు ఫిర్యాదు చేశారు.

# రేవంత్ ను లైట్ తీసుకున్న కేసీఆర్




హైదరాబాద్, ఏప్రిల్ 29, సంబరం అంబరాన్ని అంటింది.. ఉత్సాహం తారస్థాయికి చేరింది.. మొత్తంగా గులాబీ పార్టీ.25 ఏళ్ల వేడుక ఎల్కతుర్తి లో అంగరంగ వైభవంగా సాగింది.. ఒకరకంగా అనధికారిక దర్పంగా ఈ కార్యక్రమం సాగింది. ఇంతటి వేడుకలో పార్టీ నాయకులకు మాట్లాడే అవకాశం రాలేదు. కేవలం ఒకే ఒక్క వ్యక్తికి మాత్రమే ప్రసంగించే అవకాశం లభించింది.సిల్వర్ జూబ్లీ వేడుకలో కల్వకుంట్ల చంద్రశేఖర రావు పార్టీ అధ్యక్షుడి హోదాలో మాట్లాడారు. దాదాపు గంట వరకు కేసీఆర్ ప్రసంగం సాగింది. తెలంగాణ రాష్ట్రంలో గడచిన 10 సంవత్సరాల కాలంలో ఏం చేశామో ఆయన చెప్పుకొచ్చారు? కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం వల్ల తెలంగాణ రాష్ట్రం వెనుకబడిపోయిందని ఆరోపించారు? తాము స్కీములు పెట్టి ప్రజలను బాగు చేస్తే.. కాంగ్రెస్ నాయకులు స్కామ్ లతో రాష్ట్రాన్ని లూటీ చేస్తున్నారని మండిపడ్డారు. గంటసేపు సాగిన మాజీ ముఖ్యమంత్రి ప్రసంగంలో కొత్తదనం కనిపించలేదు. పైగా ఆయన విమర్శలకు.. ఆరోపణలకు.. 10 సంవత్సరాల తన పరిపాలన వరకే పరిమితమయ్యారు. అంతేకాదు తెలంగాణకు మొదటి నుంచి కూడా కాంగ్రెస్ పార్టీ శత్రువు అని వ్యాఖ్యానించారు. తెలంగాణ రాష్ట్రాన్ని ఏర్పాటు కాకుండా నాడు, నేడు కాంగ్రెస్ పార్టీ అడ్డుకున్నదని వివరించారు. మొత్తంగా కల్వకుంట్ల చంద్రశేఖర రావు ఇన్ని రోజుల పాటు మౌనంగా ఉండి.. ఇప్పుడు బయటికి రావడం.. సభను భారీగా నిర్వహించడంతో.. కీలక వ్యాఖ్యలు చేస్తారని అందరూ అనుకున్నారు. కానీ దానికి తగ్గట్టుగా ఆయన మాట్లాడకపోవడం ఒకరకంగా భారత రాష్ట్ర సమితి శ్రేణులను నిరాశకు గురి చేసిందని రాజకీయ విశ్లేషకులు అంటున్నారు. గంటసేపు సాగిన కెసిఆర్ ప్రసంగంలో ఎక్కడా కూడా రేవంత్ పేరు వినిపించలేదు. కనీసం రేవంత్ పేరును ప్రస్తావించడానికి కూడా కేసీఆర్ ఇష్టపడలేదు. రాష్ట్రంలో కాంగ్రెస్ పాలనపై విమర్శలు గుప్పించిన ఃఖీూ అధినేత కేసీఆర్..ఎక్కడా సీఎం రేవంత్ రెడ్డి పేరును ప్రస్తావించలేదు. కాంగ్రెస్ పార్టీని నమ్మి ప్రజలు బోల్తా పడ్డారని..ప్రభుత్వంలో ఉన్న నాయకులు..నోరు తెరిస్తే అబద్ధాలు చెబుతున్నారని మండిపడ్డారు.బీఆర్ఎస్, కేసీఆర్ మీద నిందలు వేస్తున్న కాంగ్రెస్ పాలకులు మంచిగా ఉన్న తెలంగాణను ఆగమాగం చేశారని ఫైర్ అయ్యారు. కేసీఆర్ శాసనసభకు ఎందుకు రారని ప్రశ్నించేవారికి చెబుతున్నానంటూ.. అసెంబ్లీలో తమ పార్టీ నాయకులు ప్రశ్నిస్తేనే ఈ ప్రభుత్వానికి సమాధానం చెప్పే దిక్కులేదని?అలాంటప్పుడు వాళ్లకు నేనెందుకంటూ సీఎం రేవంత్ పేరును ప్రస్తావించకుండానే కౌంటర్ ఇచ్చారు.

ఇలా కాంగ్రెస్ ప్రభుత్వంపై పలు అంశాల్లో ఆగ్రహం వ్యక్తం చేసిన కేసీఆర్..ఎక్కడా సీఎం రేవంత్ రెడ్డి పేరును ఎత్తలేదు. కనీసం ముఖ్యమంత్రి అనిగాని, సీఎం అనిగాని ప్రస్థావించలేదు. ఒకటి రెండు సందర్భాల్లో డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క పేరును ప్రస్తావించకుండానే ఆర్థిక మంత్రి అని మాట్లాడారు. కేసీఆర్ సుధీర్ఘ ప్రసంగంలో ఒక్కసారి కూడా సీఎం రేవంత్ రెడ్డి పేరును పలకకపోవడంపై తెలంగాణ రాజకీయవర్గాల్లో ఆసక్తికరమైన చర్చ జరుగుతోంది.ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రంలో ప్రతిపక్షంలో భారత రాష్ట్ర సమితి.. అధికారంలో కాంగ్రెస్ పార్టీ ఉన్నాయి. ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకురావాల్సిన బాధ్యత భారత రాష్ట్ర సమితిపై ఉంది. ప్రజలకు మెరుగైన పాలన అందించే బాధ్యత కాంగ్రెస్ పార్టీపై ఉంది. ఈ సమయంలో ఒకరిపై ఒకరు విమర్శలు చేసుకోవడం పరిపాటి. ఎందుకంటే ప్రజాస్వామ్యం వర్ధిల్లుతున్న మనదేశంలో అధికార, ప్రతిపక్ష పార్టీల మధ్య మాటల తూటాలు పేలుతుంటాయి. పరస్పరం విమర్శలు కొనసాగుతుంటాయి. అయితే విచిత్రంగా భారత రాష్ట్ర సమితి 25 సంవత్సరాల వేడుకలో కల్వకుంట్ల చంద్రశేఖర రావు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేరు పలకకపోవడం వెనక పెద్ద కారణమే ఉందని భారత రాష్ట్ర సమితి నాయకులు అంటున్నారు. ఇక ఇదే సమయంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు కూడా గట్టిగా కౌంటర్ ఇస్తున్నాయి. తన పేరు కూడా పలకడానికి భయపడే పరిస్థితిని కల్వకుంట్ల చంద్రశేఖర రావు కు రేవంత్ రెడ్డి కల్పించారని వ్యాఖ్యానిస్తున్నాయి. ఇంతవరకు అసెంబ్లీకి ఒకటి లేదా రెండుసార్లు మాత్రమే వచ్చారని.. అప్పుడు యుద్ధం చేస్తానని పెద్దపెద్ద ప్రకటనలు చేశారని.. యుద్ధం కాదు కదా కనీసం బయటికి కూడా రాలేని పరిస్థితిని మాజీ ముఖ్యమంత్రి కి రేవంత్ రెడ్డి కల్పించారని కాంగ్రెస్ నాయకులు అంటున్నారు.. 2023 ఎన్నికల్లో ఓటమి తర్వాత మాజీ ముఖ్యమంత్రి అసెంబ్లీకి రెండు సందర్భాల్లో మాత్రమే వచ్చారు. శాసన సభ్యుల ప్రమాణ స్వీకార సమయంలో మాజీ ముఖ్యమంత్రి కాలు జారిపడి.. ఆస్పత్రి పాలయ్యారు. ఆ సమయంలో ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న ఆయన ను రేవంత్ రెడ్డి పరామర్శించారు. ఆ తర్వాత కల్వకుంట్ల చంద్రశేఖర రావు ఆరోగ్యం కుదురుకున్న తర్వాత శాసనసభ సభ్యుడిగా ప్రమాణస్వీకారం చేశారు. ఇక ఆ మధ్య బడ్జెట్ సమావేశాల సందర్భంగా ఒకసారి అసెంబ్లీకి వచ్చారు. ఇప్పుడు తన వ్యవసాయ క్షేత్రానికి మాత్రమే కెసిఆర్ పరిమితమవుతున్నారు.

పార్లమెంట్ ఎన్నికల్లో కేసీఆర్ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా విస్తృతంగా ప్రచారం చేసినప్పటికీ.. భారత రాష్ట్ర సమితి ఒక్క సీటు కూడా గెలుచుకోలేదు.

బహుశా ఆ పార్టీ చరిత్రలో ఇది అత్యంత దారుణమైన ఓటమి. ఇక దీని కవర్ చేయడానికి భారత రాష్ట్ర సమితి సోషల్ మీడియాను ప్రధాన అస్త్రంగా వాడుకుంటున్నది. అయితే సోషల్ మీడియా ప్రచారం వేరు.. వాస్తవ పరిస్థితి వేరని కాంగ్రెస్ నాయకులు అంటున్నారు. భారత రాష్ట్ర సమితి నాయకులు సోషల్ మీడియాలో బలంగా ఉన్నారని.. తమ ప్రజల్లో బలంగా ఉన్నామని.. ప్రజల్లో బలంగా ఉన్న వారే గెలుస్తారని కాంగ్రెస్ నాయకులు అంటున్నారు..

# బీజేపీతో బీఆర్ ఎస్ పోత్తా...

## మోడీని పల్లెత్తుమాట అనని గులాబీ బాస్

## సభ సక్సెస్సా.. ఫెయిలా..

వరంగల్,, ఏప్రిల్ 29, వెనకటికి ఎవడో కొండంత రాగం తీసి అదేదో పాట పాడాడంట. బి ఆర్ ఎస్ వరంగల్ రజతోత్సవ సభ చూస్తే అలాగే అనిపించింది. టిఆర్ఎస్ పాతికేళ్ల పండగ పేరిట రేవంత్ సర్కార్ మీద యుద్ధం ప్రకటించే వేదిక గా కెసిఆర్ కుటుంబం చేసిన హడావుడి అంతా ఇంతా కాదు. చివరికి సభకు వచ్చిన జనం?. కెసిఆర్ స్పీచ్ చూశాక 200 కోట్లు బొందలో పోశారు కదరా అని మాట్లాడుకోవాల్సి వచ్చింది. ప్రభుత్వంపై ఉన్న వ్యతిరేకతని క్యాష్ చేసుకోవడానికి 200 కోట్లు ఖర్చుపెట్టి సిల్వర్ జూబ్లీ సభ చేస్తే?. వచ్చిన జనం లక్షన్నర దాటలేదు. జనం రాకపోతే పాయె? కెసిఆర్ సార్ స్పీచ్ ఇరగదీస్తాడేమో అనుకుంటే? పాడిందే పాట పాచిపల్ల దాసరి లాగా చెప్పిందే చెప్పి బోర్ కొట్టిచ్చాడు కేసీఆర్.రాబోయే రోజుల్లో బిజెపితో మాకు సంబంధాలు ఉంటాయి అని చెప్పడానికి అనుకుంటా ఒక్కచోట తప్ప మోడీని పల్లెత్తు మాట అనలేదు. బిజెపిని ఎక్కడ విమర్శించలేదు. ఈ విషయంలో కేసీఆర్ ముందుచూపునీ కచ్చితంగా మెచ్చుకోవాలి. ఏతవాతా కెసిఆర్ స్పీచ్ మాత్రం అట్టర్ ఫ్లాప్. ఈ ఒక్క విషయంలో కాంగ్రెస్ వాళు ృ సంతోషించవచ్చు. వరంగల్ రజతోత్సవ సభకి పాతిక లక్షలు జనం వస్తారని బి ఆర్ ఎస్ అంచనా వేసింది. కాంగ్రెస్ పై ఉన్న వ్యతిరేకత మొత్తం సభలో కనిపించవచ్చని చాలా ఆశలు పెట్టుకుంది. బ్లాక్ అండ్ వైట్ కలిపి ఈ సభ కోసం 200 కోట్లు రూపాయలు ఖర్చుపెట్టి ఉంటారని ఒక అంచనా. పార్టీ సొమ్ము కాకుండా ప్రతి జిల్లాస్థాయి లీడర్ కి, ఎమ్మెల్యే కి టార్గెట్ పెట్టారు. దేశంలోనే అత్యధికంగా పార్టీ అకౌంట్లో 1450 కోట్లు ఉన్న బి ఆర్ఎస్ పార్టీ ఈ మీటింగ్ కోసం 30 కోట్లు అధికారికంగా చెల్లించింది.ఇది దేశంలోనే అతిపెద్ద బహిరంగ సభ కానుందని ఊదరగొట్టారు బిఆర్ఎస్ నేతలు. రైతుల దగ్గర రిలీజ్ తీసుకున్న 1200 ఎకరాల్లో చదును చేయడం ,బారికేడ్లు, రోడ్లు వేయడం, స్టేజి ,గెస్ట్ ల కోసం ప్రత్యేక ఏర్పాట్లు ?..వీటి కోసమే 25 కోట్లు ఖర్చు చేశారు. రాష్ట్రవ్యాప్తంగా 500 మంది ఆర్టిస్టులతో వాల్ రైటింగ్ ,గులాబీ జెండాలు ,ఫ్లెక్సీలు ,హోర్డింగులు, పేపర్లు ,టీవీలో ప్రకటనలు దీనికోసం మరో 25 కోట్లు ఖర్చు పెట్టారు. ఇక జన సమీకరణం కోసం అయితే ఆర్టీసీ కే 9 కోట్లు చెల్లించారు. ప్రైవేట్ వాహనాలు?? ప్రయాణం మధ్యలో వారికి భోజనాలు ,మందు షరా మామూలే. వీటన్నిటికీ మరో పాతిక కోట్లు ఖర్చు అయినట్లు సమాచారం. ఏ మాటకు ఆ మాట చెప్పుకోవాలి జనం దగ్గర కొట్టేసిన సొమ్ము జనానికి ఖర్చు పెట్టడంలో కెసిఆర్ ఏ మాత్రం వెనకడుగు వేయరని మరోసారి నిరూపించారు. బస్సుల్లో టిఆర్ఎస్ కార్యకర్తలు మందు బాటిల్స్ తాగుతూ విలాసంగా నినాదాలు చేస్తుంటే?. ఇది కదా గులాబీ పార్టీ హవా అనిపించింది. ఇదంతా బానే ఉంది. ఇన్ని వందల కోట్లు ఖర్చుపెట్టి రెండు నెలలు హంగామా చేస్తే మొత్తం వచ్చిన జనం లక్షన్నర. వేసిన కుర్చీలు 75 వేలు. నిలబడిన వాళ్లు మరో 75 వేలు. సరే కాంగ్రెస్ ప్రభుత్వం అడ్డుకుంది రాలేకపోయారు ?చాలామంది జనం అని అనుకుంటే వాళ్లు 50 వేలు ఉంటారు అనుకున్నా? మొత్తం కలిసి కూడా రెండు లక్షలు నిండలేదు. మనిషికి 500 ఇచ్చి, బిర్యానీ ప్యాకెట్లు, మందు బాటిల్స్ ఇన్ని సప్లై చేసినా కూడా జనాన్ని తీసుకురావడం కష్టం అయిపోయింది. ప్రతి బి ఆర్ఎస్ నాయకుడికి టార్గెట్లు పెట్టిన ఒకరిద్దరు మినహా మిగిలిన వాళు ృ ఎవరు టార్గెట్ రీచ్ కాలేకపోయారు. ఈ మాత్రం దాని కోసమా రెండు నెలల నుంచి 200 కోట్లు ఖర్చుపెట్టి ఇంత హంగామా చేసింది అని అనిపించింది బి ఆర్ ఎస్ సభ చివరికిఇక కెసిఆర్ స్పీచ్ విషయానికొస్తే. అంతఅన్నాడు ఇంత అన్నాడు? గంగరాజు అయినాక వగ్గిస్తాడే గంగరాజు అన్నట్లు? అసలు కెసిఆర్ వస్తే భూకంపం పుట్టిస్తాడు అన్నట్టుగా బిల్డప్ ఇచ్చారు. ఇంకా బాధాకరమైన విషయం ఏంటంటే?. ఈ సభలో ఒక్క నాయకుడు కూడా మాట్లాడలేదు. కెసిఆర్ స్పీచ్ కి మళ్ళీ ఎక్కడ ఆటంకం కలుగుతుందో అన్నట్లు సభ మొత్తం వన్ అండ్ ఓన్లీ కెసిఆర్ స్పీచ్ తో అదిరిపోవాలి అనుకున్నారు. కెసిఆర్ హెలికాప్టర్ లో దిగి సభ పైకి రావడానికి చాలా సేపు వేచి ఉండాల్సి వచ్చింది. సరే వచ్చిన తర్వాత అయినా ఇరగదీసాడా అంటే మళ్లీ పాడిన పాటే పాడాడు. అవే పిల్లి శాపనార్థాలు? అవే తిట్లు. కెసిఆర్ స్పీచ్ లో కనీసం కొత్త తిట్లు కూడా లేవు. పోనీ ఏదైనా సంచలన ప్రకటన ఉంటదా అన్న అంటే అది లేదు. కాంగ్రెస్?. రేవంతు టార్గెట్ గానే కెసిఆర్ స్పీచ్ మొత్తం సాగిందిమొత్తం మీద రాష్ట్రంలో కాంగ్రెస్ పాలనపై ఇంత వ్యతిరేకత ఉంటే?. ఆ వ్యతిరేకతని క్యాష్ చేసుకోవడంలో బి ఆర్ఎస్ అట్టర్ ఫ్లాఫ్ అయింది.200 కోట్ల రూపాయలు వందలో పోసినట్లయింది. ఇంత చేసి పాపం హరీష్ రావు చివరికి సభలో ట్రాఫిక్ కానిస్టేబుల్ ఉద్యోగం కూడా చేశాడు. కానీ ఎక్కడ హరీష్ రావు బొమ్మ కనపడకుండా వేదిక మీద చాలా జాగ్రత్త పడ్డారు కేసీఆర్ కేటీఆర్. పాపం హరీష్ కి ఇదొక విషాదం. మొత్తం మీద కెసిఆర్ భూకంపం పుట్టించడం మాట నుంచి, టిఆర్ఎస్ భ్రమలో ఉంది అనే విషయం మాత్రం ఈ సభ ద్వారా అందరికీ తెలిసింది.

# విద్యావిధానాలు మార్పు దిశగా అడుగులు

హైదరాబాద్, ఏప్రిల్ 29, తెలంగాణ రాష్ట్రంలో వచ్చే విద్యా సంవత్సరం (2025-26)లో 1వ తరగతి నుంచి 10 తరగతుల వరకు పరీక్షా విధానంలో కీలక మార్పులు చోటు చేసుకోనున్నాయి. ప్రతీయేటా విద్యా సంవత్సరం ప్రారంభానికి ముందుగా అకడమిక్ క్యాలెండర్ ప్రకటించాల్సి ఉంది. అయితే, విద్యాశాఖ అధికారులు అకడమిక్ క్యాలెండర్ ను రూపొందించారు. ప్రతిపాదన క్యాలెండర్ ను ప్రభుత్వానికి పంపనున్నారు.ప్రతియేటా సమ్మేటివ్ అసెస్మెంట్ (ఎస్ఏ-1) పరీక్ష దసరా సెలవుల కంటే ముందే నిర్వహిస్తారు. అయితే, వచ్చే విద్యా సంవత్సరంలో దసరా సెలవుల తరువాత ఎస్ఏ-1 పరీక్ష నిర్వహించాలని ఎస్సీఈఆర్టీ నిర్ణయించింది. ఈసారి దసరా పండుగ ముందుగా వస్తున్నందున పండుగ సెలవుల తరువాత అక్టోబర్ చివరి వారంలో ఎస్ఏ-1 పరీక్ష జరపాలని నిర్ణయించారు.ప్రతీయేటా ఫార్మేటివ్ అసెస్మెంట్ (ఎఫ్ఏ) పరీక్షలు నాలుగు దఫాలుగా జరుగుతాయి. వచ్చే విద్యా సంవత్సరం నుంచి వాటిని రెండుకు తగ్గించాలని ఉపాధ్యాయులు డిమాండ్ చేస్తున్నారు. అయితే, దీనిపై ప్రభుత్వం నుంచి ఎటువంటి సంకేతాలు రాకపోవటంతో ఎప్పటిలాగే నాలుగు సార్లు ఎఫ్ఏ పరీక్షలు ఉండేలా అకడమిక్ క్యాలెండర్ ను విద్యాశాఖ అధికారుల రూపొందించారు. ప్రతీయేటా విద్యా సంవత్సరం ప్రారంభానికి ముందు జయశంకర్ బడిబాటను జూన్ 1 నుంచి 11వ తేదీ వరకు నిర్వహిస్తారు. ఈ విద్యా సంవత్సరం నుంచి ముందుగా నిర్వహించాలని తొలుత భావించినా.. అకడమిక్ క్యాలెండర్ లో మాత్రం యథావిధిగానే బడిబాట కార్యక్రమం నిర్వహించేలా పొందుపర్చినట్లు తెలిసింది.ప్రతిపాదన క్యాలెండర్ ను అధికారులు ప్రభుత్వానికి పంపించనున్నారు. అయితే, ప్రభుత్వం ఏమైనా మార్పులు చేస్తుందా..? ఎస్ఏ-1, ఎఫ్ఏలలో ఏమైనా మార్పులు చేస్తుందా.. యథావిధిగా అమోదం తెలుపుతుందా అనేది వేచి చూడాల్సిందే.

# రేవంత్, కేసీఆర్... ఒకటే మాట...

## ఆపరేషన్ కగార్ ను ఆపాలంటూ డిమాండ్

హైదరాబాద్, ఏప్రిల్ 29, తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి, మాజీ సీఎం, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ మధ్య పచ్చగడ్డి వేస్తే భగ్గుమంటుంది. పదేళ్లుగా వీరిమధ్య రాజకీయ వైరం కొనసాగుతోంది. అయితే రాజకీయాల్లో శాశ్వత మిత్రులు, శాశ్వత శత్రువులు ఉండరు అంటారు. పార్టీ సిద్దాంతం పరంగా మాజీ సీఎం కేసీఆర్, మాజీ ముఖ్యమైన మంత్రి కేటీఆర్ ప్రస్తుత సీఎం రేవంత్‌రెడ్డిని విమర్శిస్తారు. కానీ, నియోజకవర్గాల పునర్విభజన విషయంలో రేవంత్‌రెడ్డికి కేటీఆర్ మద్దతు తెలిపారు. ఇప్పుడు మావోయిస్టుల విషయంలో కేసీఆర్ మద్దతు తెలిపారు.

తెలంగాణ రాజకీయాల్లో అసాధారణ పరిణామం చోటుచేసుకుంది. రాజకీయ ప్రత్యర్థులైన సీఎం రేవంత్ రెడ్డి, మాజీ సీఎం కేసీఆర్ మావోయిస్టు సమస్యపై ఒకే విధమైన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. 'ఆపరేషన్ కగార్'ను నిలిపివేసి శాంతి చర్చలు జరపాలని ఇద్దరూ కేంద్ర ప్రభుత్వాన్ని కోరడం రాష్ట్ర రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారింది.తెలంగాణ?చత్తీస్‌గఢ్ సరిహద్దుల్లో కేంద్ర బలగాలు 'ఆపరేషన్ కగార్' పేరుతో మావోయిస్టుల ఏరివేత కార్యక్రమాన్ని తీవ్రతరం చేశాయి. ఈ కార్యక్రమంలో ఇప్పటివరకు దాదాపు 30 మంది నక్సలైట్లు హతమైనట్లు సమాచారం. అయితే, ఈ ఆపరేషన్ అమాయక గిరిజనులు, సామాన్య ప్రజలపై ప్రభావం చూపుతోందని రేవంత్, కేసీఆర్ ఆందోళన వ్యక్తం చేశారు.

ఈ కార్యక్రమాన్ని తక్షణం నిలిపివేయాలని ఇద్దరూ డిమాండ్ చేశారు.మావోయిస్టులు శాంతి చర్చలకు సిద్ధంగా ఉన్నారని, కేంద్రం కూంబింగ్ ఆపరేషన్లు, కాల్పులను ఆపి చర్చలకు ముందుకు రావాలని కేసీఆర్ వరంగల్‌లోని ఎల్కతుర్తి బీఆర్ఎస్ సభలో పేర్కొన్నారు. బీఆర్ఎస్ తరపున కేంద్రానికి లేఖ రాస్తామని ఆయన ప్రకటించారు. మరోవైపు, శాంతి చర్చల కమిటీ నేతలు సీఎం రేవంత్ రెడ్డిని కలిసి, కేంద్రాన్ని కాల్పుల విరమణకు ఒప్పించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమస్యను సామాజిక కోణంలో చూస్తామని, శాంతి?భద్రతల సమస్యగా కాదని రేవంత్ స్పష్టం చేశారు.నక్సలిజం సమస్యపై చర్చలకు అనుభవం ఉన్న మంత్రి జానారెడ్డి సలహాలు తీసుకుని, ఇతర మంత్రులతో చర్చించి తగిన నిర్ణయం తీసుకుంటామని సీఎం రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారు. ఈ విషయంలో రాష్ట్ర ప్రభుత్వం సునిశితంగా వ్యవహరిస్తూ, కేంద్రంతో సమన్వయం చేసుకునే అవకాశం ఉందని తెలుస్తోంది. కేసీఆర్ కూడా ఈ అంశాన్ని బలంగా లేవనెత్తి, కేంద్రంపై ఒత్తిడి తీసుకొచ్చేందుకు ప్రయత్నిస్తున్నారు.

సాధారణంగా ఒకరి విధానాలను మరొకరు తీవ్రంగా విమర్శించుకునే రేవంత్, కేసీఆర్ మావోయిస్టు సమస్య విషయంలో ఒకే గొంతుతో మాట్లాడటం తెలంగాణ రాజకీయాల్లో అరుదైన సంఘటన. ఈ ఏకాభిప్రాయం రాష్ట్రంలో శాంతి ప్రక్రియను బలోపేతం చేస్తుందా లేదా రాజకీయ లబ్ధికి ఉపయోగపడుతుందా అనేది చర్చనీయాంశం.

ఈ అంశంపై కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వాలు ఎలాంటి చర్యలు తీసుకుంటాయో వేచి చూడాలిమావోయిస్టు సమస్యను శాంతియుతంగా పరిష్కరించాలనే రేవంత్, కేసీఆర్ ఉద్దేశం తెలంగాణలో శాంతి ప్రక్రియకు కొత్త దిశను ఇవ్వవచ్చు. ఈ సమస్యకు హింసాత్మక పరిష్కారం కాకుండా, చర్చల ద్వారా మార్గం సుగమం చేయాలనే ఇద్దరి నేతల ఆలోచన రాష్ట్రంలో సామాజిక సమస్యల పరిష్కారానికి ఒక ముందడుగుగా పరిగణించబడుతోంది. ఈ ఏకాభిప్రాయం రాష్ట్ర రాజకీయాల్లో ఎలాంటి ప్రభావం చూపుతుందో రాబోయే రోజులు తేల్చనున్నాయి.

# లబ్ధిదారుల్లో అయోమయం

నిజామాబాద్, ఏప్రిల్ 29, పేదల సొంతింటి కలను నిజం చేసేందుకు తెలంగాణ ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని అమలు చేస్తున్న సంగతి తెలిసిందే. అయితే ఈ ఇళ్ల నిర్మాణం విషయంలో లబ్ధిదారులు అయోమయానికి గురవుతున్నారు. ప్రభుత్వం 400 నుంచి 600 చదరపు అడుగుల విస్తీర్ణంలోపే ఇళ్లను నిర్మించాలని షరతు విధించడంతో ఈ పరిస్థితి నెలకొంది. రాష్ట్రంలో మొదటి విడతగా 70,122 ఇళ్లకు అనుమతులు ఇవ్వగా.. 2,830 మంది లబ్ధిదారులు ఇప్పటికే పునాది పనులు పూర్తి చేశారు. అయితే వీరిలో దాదాపు 280 మంది 600 చదరపు అడుగుల కంటే ఎక్కువ విస్తీర్ణంలో నిర్మాణాలు చేపట్టారని అధికారులు గుర్తించారు.దీంతో వారికి మొదటి విడత బిల్లు రూ.లక్షను విడుదల చేయడానికి అధికారులు నిరాకరించారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం పునాదిలో మార్పులు చేసుకుంటేనే బిల్లులు చెల్లిస్తామని స్పష్టం చేశారు. దీనిపై లబ్ధిదారులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గతంలో సొంత స్థలాలు ఉన్నవారు తమకు నచ్చిన విస్తీర్ణంలో ఇళ్లు నిర్మించుకోవచ్చని, ఇంటి నిర్మాణానికి రూ.5 లక్షలు ఇస్తామని ప్రభుత్వం అనేక సందర్భాల్లో చెప్పిందని వారు గుర్తు చేస్తున్నారు. అంతేకాకుండా, మోడల్ ఇళ్లను అందుబాటులో ఉంచి ఎలాంటి నిబంధనలు ఉండవని తెలిపిందంటున్నారు.ఇప్పుడు హఠాత్తుగా 400 నుంచి 600 చదరపు అడుగుల మధ్యలోనే నిర్మించాలని చెప్పడం సరికాదని అంటున్నారు. ప్రభుత్వం ఇచ్చే రూ.5 లక్షలతో పాటు అదనంగా తాము కూడా డబ్బులు ఖర్చు చేసుకుంటున్నామని, ఇప్పుడు నిబంధనలు విధిస్తే ఎలా అని లబ్ధిదారులు ప్రశ్నిస్తున్నారు. అయితే 600 చదరపు అడుగులు దాటితే బీపీఎల్ పరిధిలోకి రారని అధికారులు చెబుతున్నారు. వాస్తవానికి పేదల ఇళ్లను 400 చదరపు అడుగుల్లోనే నిర్మించాలని.. ప్రభుత్వం అదనంగా 200 చదరపు అడుగులకు పెంచిందని గృహ నిర్మాణ శాఖ పేర్కొంటోంది. ఈ మేరకు ఇండ్ల నిర్మాణాలు చేపడితేనే బిల్లులు వస్తాయని క్లారిటీ ఇచ్చారు.ఇక మే 5వ తేదీలోపు ఇందిరమ్మ ఇళ్ల రెండో జాబితాను ప్రకటించే అవకాశం ఉంది. ఈ మేరకు ఇంటి నిర్మాణం 400 నుంచి 600 చదరపు అడుగుల లోపు ఉండాలనే నిబంధనను విస్తృతంగా ప్రచారం చేయాలని జిల్లా యంత్రాంగాలకు గృహ నిర్మాణ శాఖ ఉన్నతాధికారులు ఆదేశాలు జారీ చేస్తున్నారు. లబ్ధిదారులు ఈ విషయాన్ని గమనించి, ప్రభుత్వ నిబంధనల ప్రకారం తమ ఇంటి నిర్మాణాలను చేపట్టాలని అధికారులు సూచిస్తున్నారు.

# మోడీ సభను

# విజయవంతం చేయాలి

మైలవరం ఇబ్రహీంపట్నం లోని ఎమ్. వి. ఆర్ హాల్ లో మైలవరం నియోజకవర్గం ఎన్. డి. యే కూటమి నాయకులు, కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశం జరిగింది. అమరావతి రాజధాని పునర్నిర్మాణ పనులకి వస్తున్నన్న ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ బహిరంగ సభ ను విజయవంతం చేయాలని తీర్మానం చేసారు.

కృష్ణ నది పై నూతనంగా నిర్మించిన గొల్లపూడి వంతెన పై మే 2వ తేదీ వాహనాలకు ప్రత్యేక అనుమతి ఇస్తున్నట్లు ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణ ప్రసాద్ తెలిపారు. అమరావతి ప్రాంతానికి సమీపంలో ఉన్న మైలవరం నియోజకవర్గం నుంచి ప్రజలు ప్రధాన మంత్రి మోడీ కి స్వాగతం పలికెందుకు స్వచ్ఛందంగా వేలాదిగా రానున్న ప్రజలకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణ ప్రసాద్ వెల్లడించారు.

గత ఐదేళ్లలో జగన్ అమరావతి రాజధాని నిర్మాణ పనులు ఆపివేసి రాష్ట్ర అభివృద్ధి అడ్డుకున్నారు. అమరావతి రాజధాని నిర్మాణానికి ముఖ్య మంత్రి చంద్రబాబు చేస్తున్న కృషి కి, ప్రధానమంత్రి నరేంద్ర మోడీ సహకారం తో రాష్ట్ర అభివృద్ధి దిశగా పయనిస్తుందని అయన అన్నారు.

## రీల్స్ కోసం వచ్చి

## నీటి క్వారీలో పడి యువకుడు మృతి

మేడ్చల్ జవహార్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని మల్కారం అటవీ ప్రాంతంలో గల నీటి క్వారీలో పడి తరుణ్ (17) మృతి చెందాడు. మేడ్చల్ జిల్లా, కౌకూర్ భరత్ నగర్ కాలనీకి చెందిన ఆరుగురు యువకులు రిల్స్ చేయడానికి అని కెమెరా తీసుకొని జవహార్ నగర్ లోని అడవి ప్రాంతంలో గల ఒక క్వారీకి చేరారు. ఫోటోషూట్ చేస్తుండగా ప్రమాదవశాత్తు నీటి క్వారీలో తరుణ్ పడిపోయాడు. ఈత రాకపోవడంతో నీటిలో మునిగిపోయాడు. పోలీసులు ఘటన స్థలానికి చేరుకున్నారు.

# తెలంగాణ బ్రాండ్ తోనే మామిడి ఎగుమతులు

హైదరాబాద్, ఏప్రిల్ 29, తెలంగాణ మామిడి రైతులకు రాష్ట్ర ప్రభుత్వం తీపి కబురు అందించింది. రాష్ట్రంలో పండించే మామిడి పండ్లను శుద్ధి చేసి, తెలంగాణ బ్రాండ్ పేరుతో రైతులే నేరుగా విదేశాలకు ఎగుమతి చేసేందుకు అవసరమైన మౌలిక సదుపాయాలను కల్పించాలని నిర్ణయించింది. ఇందుకోసం ఉద్యానశాఖ రూ.35 కోట్లతో సమగ్ర ప్రతిపాదనలు రూపొందించింది. తెలంగాణ మామిడికి అంతర్జాతీయంగా మంచి డిమాండ్ ఉంది. రాష్ట్రంలో ఏటా సుమారు ఆరు వేల టన్నుల మామిడి ఉత్పత్తి అవుతుండగా.. అందులో వెయ్యి టన్నుల వరకు ప్రైవేటు కంపెనీల ద్వారా ముంబై, బెంగళూరుల మీదుగా విదేశాలకు ఎగుమతి అవుతోంది. ఈ క్రమంలో మధ్యవర్తులు లాభాలు గడిస్తుండటంతో, రైతులకు సరైన ఆదాయం అందడం లేదు.ఈ పరిస్థితిని మార్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం నడుం బిగించింది. ఎగుమతులకు అవసరమైన అత్యాధునిక శుద్ధి సౌకర్యాలను ఏర్పాటు చేయాలని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆదేశించారు. దీనిలో భాగంగా, మామిడిపై ఉండే పురుగులను తొలగించే రేడియేషన్ ప్రక్రియ కోసం రూ.24 కోట్లతో అటామిక్ రీసెర్చ్ ఎనర్జీ యంత్రం, పండ్లను మెరిసేలా చేసే వేపర్ హీట్ ట్రీట్‌మెంట్ ప్లాంట్‌కు రూ.5 కోట్లు, మామిడిని మగ్గబెట్టే హాట్‌వాటర్ ట్రీట్‌మెంట్ ప్లాంట్‌కు రూ.3 కోట్లు, నిల్వ కోసం కోల్డ్ రూమ్స్‌కు రూ.4 కోట్లు మరియు ఇంటిగ్రేటెడ్ ప్యాకింగ్ కోసం రూ.2 కోట్లు కేటాయించనున్నారు.ఈ ప్రాజెక్టులో భాగంగా బాటసింగారం పండ్ల మార్కెట్‌తో పాటు మరికొన్ని ప్రాంతాల్లో ఇంటిగ్రేటెడ్ ప్యాక్‌హౌస్‌లను ఏర్పాటు చేస్తారు. భవిష్యత్తులో కోహెడ అంతర్జాతీయ మార్కెట్ ప్రారంభమయ్యాక అక్కడ కూడా పదికి పైగా అత్యాధునిక ప్యాక్‌హౌస్‌లను నెలకొల్పాలని ఉద్యానశాఖ యోచిస్తోంది. ఈ చర్యల ద్వారా తెలంగాణ మామిడి రైతులు నేరుగా అంతర్జాతీయ మార్కెట్‌లోకి ప్రవేశించి అధిక లాభాలు పొందడానికి అవకాశం లభిస్తుంది. అంతేకాకుండా, తెలంగాణ మామిడి బ్రాండ్‌కు అంతర్జాతీయంగా గుర్తింపు లభిస్తుంది. ఈ నిర్ణయం రాష్ట్రంలోని లక్షలాది మామిడి రైతులకు నిజంగా ఒక తీపి కబురుతెలంగాణలో ప్రధానంగా హిమాయత్, బంగినపల్లి, దశేరి వంటి రకాలు పండుతాయి. వీటికి అంతర్జాతీయ మార్కెట్‌లో మంచి గిరాకీ ఉంది. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే రైతుబంధు, రైతుబీమా వంటి పథకాలతో రైతులకు అండగా నిలుస్తోంది. తాజాగా నిర్ణయం వారి ఆదాయాన్ని మరింత పెంచనుంది. ఈ ప్రాజెక్టు పూర్తయితే, స్థానికంగా ఉపాధి అవకాశాలు కూడా మెరుగుపడతాయి. ప్యాక్‌హౌస్‌లలో, ఎగుమతి ప్రక్రియలో అనేక మందికి ఉపాధి దొరకనుంది.

# 30న టెన్త్ రిజల్ట్స్

హైదరాబాద్, ఏప్రిల్ 29, తెలంగాణ టెన్త్ ఫలితాలు విడుదలకు రంగం సిద్ధమైంది. ఒకటి రెండు రోజుల్లోనే రోజుల్లోనే రిజల్ట్స్‌ను విద్యాశాఖ ప్రకటించనున్నట్లు సమాచారం. విడుదల తేదీని ఖరారు చేయాలని కోరుతూ పరీక్షల విభాగం ప్రభుత్వానికి లేఖ రాసినట్లు తెలుస్తోంది. అఓ రేవంత్ రెడ్డి ఆమోదం లభించగానే ఫలితాలను విడుదల చేస్తారు. త్వరలో అధికారికంగా ఫలితాల విడుదల తేదీ ఖరారు కానుంది. అనంతరం వెంటనే తెలంగాణ ట్రిపుల్‌ఐటీ నోటిఫికేషన్ 2025 విడుదల కానుంది. 10వ తరగతిలో మంచి మార్కులతో పాసైన విద్యార్థులు దరఖాస్తు చేసుకోవచ్చు. రిజల్ట్స్ చెక్ చేసుకోవడానికి డైరెక్ట్ లింక్ ఇదే.పరీక్షలకు హాజరైన విద్యార్థులు ఎస్ఎస్‌సీ బోర్డు అధికారిక వెబ్‌సైట్ ష్ట్రబిబిజూబ://ఎబవ.బివశ్రీజీనిణజీనిజీ.ణనీల.తిని/ ద్వారా తమ ఫలితాలు చెక్ చేసుకోవచ్చు. అంతే కాకుండా ష్ట్రబిబిజూబ://లిలిలి.ఎజీనిజీఎజీటతి.ఇనీ.తిని/ ద్వారా ఫలితాలు చెక్ చేసుకోవచ్చు. విద్యార్థి దశలో 10వ తరగతి పరీక్షలు భవిష్యత్తుకు ఎంత కీలకమైనవో మనందరికీ తెలిసిందే. కెరీర్‌కు పునాదులు వేసుకునే క్రమంలో పదో తరగతి అనేది ఎంతో కీలకమైంది. అందుకే విద్యార్థులు, తల్లిదండ్రులు టెన్త్ పబ్లిక్ పరీక్షలంటే ఎంతో శ్రద్ధ చూపెడతారు.ఫలితాల అనంతరం విద్యార్థులు ఉన్నత విద్యను అభ్యసించేందుకు పలు కీలక నిర్ణయాలు తీసుకుంటారు.. అందుకే.. పదో తరగతి ఫలితాలపై ఎప్పుడూ ఉత్కంఠ ఉంటూనే ఉంటుంది. ఈక్రమంలో తెలంగాణ పదో తరగతి ఫలితాలు ఎప్పుడు విడుదలవుతాయా అని విద్యార్థులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.

ఫలితాలు విడుదల తర్వాత ఇంటర్మీడియట్, ట్రిపుల్ ఐటీ, డిప్లొమా తదితర కోర్సుల్లో ప్రవేశాలకు సంబంధించి నిర్ణయం తీసుకుంటారు.తెలంగాణలో మార్చి 21వ తేదీన ప్రారంభమైన పదో తరగతి పరీక్షలు ఏప్రిల్ 2 తో ముగిశాయి. మొత్తం 2,650 కేంద్రాల్లో రాష్ట్రవ్యాప్తంగా పదో తరగతి పరీక్షలు నిర్వహించారు. దాదాపు 5 లక్షల మంది విద్యార్థులు టీఎస్ ఎస్ఎస్‌సీ పబ్లిక్ పరీక్షలు రాసినట్లు సమాచారం. పలు ప్రాంతాల్లో క్వశ్చన్ పేపర్ లీకేజీ ఘటనలు మినహా పరీక్షలు ప్రశాంతంగా ముగియడంతో.. తెలంగాణ ఎస్-స్‌సీ బోర్డు ము?ల్యాంకనం నిర్వహించి ఆ ప్రక్రియను సైతం విజయవంతంగా ముగించింది.10బిష్ట్ర పరీక్షలను నిర్వహించిన ప్రభుత్వ పరీక్షల డైరెక్టరేట్ ఏప్రిల్ 7వ తేదీ నుండి 15వ తేదీ వరకు రాష్ట్రవ్యాప్తంగా ఏర్పాటు చేసిన 19 శిబిరాల్లో సమాధాన పత్రాల స్పాట్ మూల్యాంకనాన్ని నిర్వహించింది. అనంతరం మరోసారి ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా రీచెక్ చేసి ఫలితాలు కంప్యూటరీకరణ ప్రక్రియ సైతం పూర్తి చేశారు. అయితే.. ప్రభుత్వ అనుమతి రాగానే టీఎస్ ఎస్ఎస్‌సీ ఫలితాలు విడుదల చేయనున్నట్లు సమాచారం.

## అద్భుత ఫలితాల పర్వదినం అక్షయ తృతీయ

## -హిందువులందరికీ అక్షయ తృతీయ శుభాకాంక్షలు




అక్షయ తృతీయ? వైశాఖ శుద్ధ తదియనే అక్షయ తృతీయ గా వ్యవహరిస్తారు. అక్షయ అంటే తరగనిది, క్షయం లేనిది అని అర్థం. మహాభారతంల్లో అక్షయపాత్ర పేరు ప్రస్తావనకు వస్తుంది. ఈ పాత్ర ఉన్నవారి ఇంటికి ఎంతమంది అతిథులు వచ్చినా కావాల్సినంత ఆహారాన్ని ఇస్తుందని పురాణాలు చెబుతున్నాయి. వైశాఖ మాసం శుక్లపక్ష తదియను అక్షయ తృతీయగా పురాణాలు పేర్కొన్నాయి. త్రేతాయుగం ప్రారంభం, మహాభారత రచన ఈ రోజునే మొదలైంది. సంపదలకు అధిపతి కుబేరుడు శివుడ్ని ప్రార్థించగా లక్ష్మీ అనుగ్రహాన్ని ఈనాడే ఇచ్చినట్టు శివపురాణం తెలుపుతుంది. అక్షయ తృతీయ పండగ మన హిందువుల్లోనే కాకుండా జైనులలో కూడా చెపుకోతగ్గ పెద్ద పండగ. ఈరోజు ఏ పని ప్రారంభించినా విజయం సిద్దిస్తుందని పండితుల మాట. ఈ పర్వదినాన ప్రజలు కొత్త పని ఏది ప్రారంభించినా అద్భుత ఫలితాలు దక్కుతాయని విశ్వాసం. అందుకే కొందరు ప్రజలు ఈ రోజు కొత్త ఆస్తులు, కొత్త వస్తువులు కొనుగోలు చెయ్యడం చేస్తారు. మహిళల్లో బంగారం కొంటె లక్ష్మీ దేవి తమతోనే ఉంటుందని నమ్మకం. అక్షయ తృతీయ నాడు ఎంతో కొంత బంగారం కొనేందుకు జనం ఎగబడతారు. ఈ రోజున బంగారాన్ని కొనుగోలు చేస్తే ఏడాది మొత్తం సంపద ఉంటుందన్న నమ్మకంతో బంగారాన్ని కొనుగోలు చేస్తారు. మహిళలకు బంగారం పట్ల ఉన్న సహజ ఆసక్తిని గుర్తించిన బంగారం షాపులు ఆకర్షణీయమైన ప్రకటనలతో , అక్షయ తృతీయరోజు అర్ధరాత్రి దాకా వ్యాపార్ని కొనసాగిస్తాయి. అయితే పండితులు మాత్రం అప్పుచేసి అక్షయ తృతీయనాడు బంగారం కొనవద్దని సలహానిస్తున్నారు. అక్షయ తృతీయ నాడు చేసిన ఏ పుణ్య కార్యానికైనా సరే నశించిపోవడం అన్నమాట ఉండదు. అక్షయ తృతీయ విశిష్టతలు×మన పురాణాలు, పండితులు చెబుతున్న అక్షయ తృతీయ విశిష్టతలు ఎన్నో ఉన్నాయి. వాటి వివరాలు క్లుప్తముగా?ఈ రోజే మహా విష్ణువు ఆరవ అవతారమైన పరశురాముని జననం.ఈ పవిత్ర దినానే త్రేతాయుగం ప్రారంభమైనదని పండితుల మాట.ఈరోజే సింహాచలం దివ్యక్షేత్రం లో సింహాద్రి అప్పన్న నిజరూప దర్శనం మరియు చందనోత్సవం ప్రారంభపు రోజు. ఆదిశంకరుల వారు ఓ పేద వృద్ద జంట లబ్ది కోసం సృష్టిలో తొలిసారి “కనకధారాస్థవం” స్తుతించిన రోజు. ఈ పవిత్ర దినానే, దివ్య క్షేత్రం “బద్రీనాథ్” ఆలయ ద్వారాలు 4 నెలల దర్శన విరామం తర్వాత, పునః దర్శనార్థమై తెరుచుకోబడతాయి. ఏఏటికాఏడు ఒడిషా పూరి రథయాత్ర సంబరాల కొరకు నిర్మించే రథ నిర్మాణం ప్రారంబించే రోజు. గంగమ్మ భువి పై ఉద్భవించిన రోజు ఈ రోజే. అక్షయ తృతీయ నాడే వ్యాస మహర్షి “మహాభరతం” పవిత్ర గ్రంధాన్ని రచన ప్రారంబించిన రోజు. ఈ రోజే అమ్మ “అన్నపూర్ణ దేవి” అవతరించిన రోజు. అక్షయ తృతీయ పవిత్ర దినాన్నే కుబేరుడు శివానుగ్రహాన్ని పొంది మహలక్ష్మి ద్వారా అనంత సంపదను పొంది సంరక్షకుడిగా నియమింపబడ్డాడు. శ్రీకృష్ణుడు ద్రౌదపదిని దుశ్శాసునుడి నుండి కాపాడిన రోజు. శ్రీకృష్ణుడు తన బాల్యమిత్రుడైన కుచేలుడు తెచ్చిన అటుకులను ఆరగించి అపార సంపదను అనుగ్రహించిన రోజు. సూర్యభగవానుడు అజ్ఞాతవాసంలో పాండవులకు “అక్షయపాత్ర”ను ఇచ్చినరోజు. బృందావనంలోని బంకే బిహరి ఆలయంలో శ్రీకృష్ణుని పాదాలను దర్శించుకొనే అవకాశం ఒక్క అక్షయ తృతీయ రోజునే దక్కుతుంది.

# ప్రభుత్వ వైద్య కాళాశాలకు తాళాలు

రంగారెడ్డి జిల్లా మహేశ్వరం ప్రభుత్వ వైద్య కళాశాలకు భారత్ కాలేజ్ యాజమాన్యం తాళం వేసింది. కళాశాల అద్దె చెల్లించకపోవడంతో కాలేజీ బోర్డ్ ను భారత్ కాలేజీ యాజమాన్యం తొలగించింది. మహేశ్వరం ప్రభుత్వ వైద్య కళాశాల కు కేటాయించాల్సిన భవనం సరైనా వసతులులేక ఇబ్బందులకు గురవుతున్నామని అధ్యాపకులు తెలిపారు. ప్రభుత్వ వైద్య కళాశాల అద్దెను కాలేజ్ ప్రారంభం నుండి ఇవ్వకపోవడం వలనే కళాశాలకు తాళం వేసినట్లు భారత్ కాలేజ్ యాజమాన్యం వాదించింది.

## ఇరవయ్యవ శతాబ్దపు తెలుగు సాహిత్యాన్ని శాసించిన మహాకవి శ్రీశ్రీ

## -నేడు ఆయన జయంతి



ఇరవయ్యవ శతాబ్దపు తెలుగు సాహిత్యాన్ని శాసించి, తెలుగు కవిత్వాన్ని మలుపు తిప్పి శ్రీశ్రీగా ఎదిగి, మహాకవిగా గుర్తింపు పొందారు శ్రీరంగం శ్రీనివాసరావు, 1910 ఏప్రిల్ 30న పూడిపెద్ది వెంకటరమణయ్య, అప్పటకొండ దంపతులకు విశాఖపట్నంలో జన్మించాడు. శ్రీరంగం సూర్యనారాయణకు దత్తుడగుట వలన ఈయన ఇంటి పేరు శ్రీరంగం గా మారింది. శ్రీశ్రీ ప్రాథమిక విద్యాభ్యాసం మొత్తం విశాఖపట్నం లో జరిగింది. శ్రీశ్రీ తన రచనా వ్యాసంగాన్ని తన ఏడవ యేటనే ప్రారంభించాడు. తన మొదటి గేయాల పుస్తకం ఎనిమిదవ యేట ప్రచురింపబడింది. 1931లో మద్రాసు యూనివర్సిటీలో బి.ఏ పూర్తి చేశాడు. 1935లో విశాఖలోని మిసెస్ ఎవిఎన్ కాలేజీలో డిమాన్స్ట్రేటరుగా చేరాడు. 1938 లో మద్రాసు ఆంధ్రప్రభలో సబ్ ఎడిటరుగా చేరారు. ఆ తర్వాత ఢిల్లీ ఆకాశవాణిలోను, నిజాం సంస్థానంలోను, ఆంధ్రవాణి పత్రికలోను వివిధ ఉద్యోగాలు చేసారు. 1933 నుంచి 1940 వరకు తాను రాసిన ‘గర్జించు రష్యా’, ‘జగన్నాథ రథ చక్రాలు’ వంటి గొప్ప కవితలను సంకలనం చేసి ‘మహా ప్రస్థానం’ అనే పుస్తకంగా ప్రచురించాడు శ్రీశ్రీ. తెలుగు సాహిత్యపు దశను, దిశను మార్చిన పుస్తకం గా శ్రీశ్రీ మహాప్రస్థానం మిగిలిపోయింది. ఈయన ప్రముఖ హాస్యనటుడు రాజబాబుకు తోడల్లుడు. శ్రీరంగం శ్రీనివాసరావు శ్రీశ్రీగా ప్రసిద్ధుడయ్యాడు. విప్లవ కవిగా, సాంప్రదాయ, ఛందోబద్ధ కవిత్వాన్ని ధిక్కరించినవాడిగా, అభ్యుదయ రచయితల సంఘం అధ్యక్షుడిగా, విప్లవ రచయితల సంఘం స్థాపక అధ్యక్షుడిగా, సినిమా పాటల రచయితగా ఆయన ప్రసిద్ధుడు. శ్రీశ్రీ హేతువాది మరియు నాస్తికుడు. మహాకవిగా శ్రీశ్రీ విస్తృతామోదం పొందాడు. వివిధ దేశాల్లో ఎన్నోమార్లు పర్యటించాడు. ఎన్నో పురస్కారాలు పొందాడు. కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు, మొదటి “రాజా లక్ష్మీ ఫౌండేషను” అవార్డు వీటిలో కొన్ని. అభ్యుదయ రచయితల సంఘానికి (అరసం) అధ్యక్షుడిగా పనిచేసాడు. 1970లో అతని షష్టిపూర్తి ఉత్సవం విశాఖపట్నంలో జరిగింది. ఆ సందర్భంగానే అతను అధ్యక్షుడుగా విప్లవ రచయితల సంఘం (విరసం) ఏర్పడింది. కొంతకాలం క్యాన్సరు వ్యాధి బాధకు లోనై 1983 జూన్ 15 న శ్రీశ్రీ మరణించాడు. మహాప్రస్థానం ఆయన రచించిన కావ్యాల్లో ప్రసిద్ధమైనది... మరో ప్రపంచం,మరో ప్రపంచం,మరో ప్రపంచం పిలిచింది!పదండి ముందుకు,పదండి త్రోసుకు!పోదాం, పోదాం పైపైకి!కదం త్రొక్కుతూ,పదం పాడుతూ,హృదాంతరాళం గర్జిస్తూ-పదండి పోదాం,వినబడలేదామరో ప్రపంచపు జలపాతం?దారిపొడుగునా గుండె నెత్తురులుతర్పణ చేస్తూ పదండి ముందుకు!బాటలు నడచీ,పేటలు కడచీ,కోటలన్నిటిని దాటండి!నదీ నదాలూ,అడవులు, కొండలు,ఎడారులా మన కడ్డంకి?పదండి ముందుకు!పదండి త్రోసుకు!పోదాం, పోదాం, పైపైకి!ఎముకులు క్రుళ్ళిన,వయస్సు మళ్ళినసోమరులారా! చావండి!నెత్తురు మండే,శక్తులు నిండే,సైనికులారా! రారండి!”హరోం! హరోం హర!హర! హర! హర! హర!హరోం హరా!” అని కదలండి!మరో ప్రపంచం,మహా ప్రపంచంధరిత్రినిండా నిండింది!పదండి ముందుకు,పదండి త్రోసుకు!ప్రభంజనంవలె హోరెత్తండీ!భావ వేగమున ప్రసరించండీ!వర్షుకాభ్రముల ప్రళయఘోషవలెపెళ పెళ పెళ పెళ విరుచుకు పడండి!పదండి,పదండి,పదండి ముందుకు!కనబడలేదా మరో ప్రపంచపుకణకణమండే త్రేతాగ్ని?ఎగిరి, ఎగిరి, ఎగిరి పడుతున్నవిఎనభై లక్షల మేరువులు!తిరిగి, తిరిగి, తిరిగి సముద్రాల్జలప్రళయ నాట్యం చేస్తున్నవి!సలసలక్రాగే చమురా? కాదిదిఉష్ణరక్త కాసారం!శివసముద్రమూ,నయాగరావలెఉరకండీ! ఉరకండీ ముందుకు!పదండి ముందుకు!పదండి త్రోసుకు!మరో ప్రపంచపు కంచు నగారావిరామ మెరుగక మ్రోగింది!త్రాచులవలెనూ,రేచులవలనూ,ధనంజయునిలా సాగండి!కనబడలేదా మరో ప్రపంచపుఅగ్నికిరీటపు ధగధగలు,ఎర్రబావుటా నిగనిగలు,హోమజ్వాలల భుగభుగలు?

## భారతీయ సినిమా పితామహుడు దాదాసాహెబ్ ఫాల్కే

## -నేడు ఆయన జయంతి






దాదాసాహెబ్ పాల్కే అసలు పేరు ధుండీరాజ్ గోవింద్ ఫాల్కే ఈయన ఒక భారతీయ సినీ నిర్మాత, దర్శకుడు, స్క్రీన్‌ప్లే-రచయిత, భారతీయ సినిమా కు ఇతను పితామహుడు. ఇతడి ప్రథమ సినిమా రాజా హరిశ్చంద్ర (భారతీయ మొదటి సినిమా) 1913. ఇతడు తన జీవితంలో 95 ఫీచర్ ఫిల్మ్ లు, నిర్మించాడు. బొంబాయిలో భారతీయ సినిమా జూబ్లీ ఉత్సవాల సందర్భంగా 1939 లో ఫాల్కేకు అయిదువేల రూపాయలు పర్సు బహూకరించారు.1966 లో ఇతని పేరు మీద దాదాసాహెబ్ ఫాల్కే అవార్డు, భారత ప్రభుత్వంచే స్థాపించబడింది. దాదాసాహెబ్ ఫాల్కే సంస్కృత పండితుని కుమారుడు. ఏప్రిల్ 30 1870లో నాసిక్‌లోని త్రయంబకేశ్వర్‌లో జన్మించారు. బొంబాయిలోని జెజె కాలేజ్ ఆఫ్ ఆర్ట్స్‌లో, బరోడాలోని కళాభవన్ విద్యార్థి. మంచి చిత్రకారుడు, నాటకాల్లో మేకప్ వేశారు. మంచి మెజీషియన్ కూడా... ప్రింటింగ్ ప్రెస్‌ను ఏర్పాటు చేశారు. ఆ కాలంలోనే ప్రింటింగ్‌లో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం కోసం జర్మనీ వెళ్లాలనుకున్నారు. సినిమాకు సంబంధించిన వార్త ఒకటి పత్రికలో వచ్చింది. తనను ఆ వార్త బాగా ఆలోచింపజేసింది. మన దేశంలో కూడా సినిమాను ఎందుకు తీయకూడదు అనే ఆలోచన అతన్ని కుదురుగా ఉండనివ్వలేదు. తన వద్ద ఉన్న డబ్బు, మిత్రుల నుంచి తీసుకున్న అప్పు, జీవిత బీమా డబ్బు మొత్తం తీసుకొని సినిమా నిర్మాణానికి సంబంధించిన పరికరాలు కొనడానికి 1912లో ఇంగ్లాండ్ వెళ్లారు. అయితే ఫాల్కేకు తాను చరిత్ర సృష్టించబోతున్నానని తెలియదు, అదే తన జీవితాన్ని పేదరికంలోకి నెట్టివేస్తుందనీ ఊహించలేదు.ఫాల్కే 1913లో రాజా హరిశ్చంద్ర, ఆదే సంవత్సరం మోహినీ భస్మాసుర, సత్యవాన్ సావిత్రి (1914) శ్రీకృష్ణ జననం (1918) కాళీయ మర్దన్ (1919) నిర్మించారు. ఆ తరువాత సినిమా రంగంలో క్రమంగా వ్యాపార ధోరణి మొదలైంది. దాంతో పాల్కే పక్కకు తప్పుకున్నారు. సినిమా ప్రేమ ఆయన్ని నిలువనివ్వలేదు. తన పలుకుబడి, పరిచయాలు ఉపయోగించి నిధులు సమీకరించి 1937లో గంగావతరణ సినిమా తీశారు. నిండా మునిగిపోయారు. సినిమాను వ్యాపారంగా చూసి ఉంటే ఆయన పరిస్థితి బాగానే ఉండేది. సినిమాను విపరీతంగా ప్రేమించి దెబ్బతిన్నారు. తన వారసులను పేదరికంలోకి నెట్టేశారు. ఆయన దేశానికి తీసుకు వచ్చిన సినిమాతో సినీ వ్యాపారులు కోట్లు సంపాదించారు. పాపులారిటీని, రాజకీయాల్లో పదవులు సంపాదించారు కానీ ఫాల్కే మాత్రం కఠిక దరిద్రంలో మరణించారు. ఆయన కుమారుడు ముంబై వీధుల్లో చిల్లర వ్యాపారిగా జీవితం గడిపారు. బాగున్న రోజుల్లో ఫాల్కే ఫోర్డ్ కారును ఉపయోగించేవారు. 1920 ప్రాంతంలో ఆ కారులోనే షూటింగ్‌కు వెళ్లేవారు. తిరిగి సినిమా తీయాలని నిర్ణయించుకున్న కాలంలో దాన్ని అమ్మేశారు. ఆ కారు పెళ్ళిళ్ల ఊరేగింపునకు ఉపయోగించారు. ఐదేళ్ల క్రితం ఈ కారు నాసిక్ డంప్ యార్డ్‌లో లభించింది. తొలి భారతీయ సినిమా కెమెరాను ఫాల్కే జర్మనీ నుంచి తెప్పించారు. అదేమైందో ఇప్పుడు ఎవరికీ తెలియదు. సినిమా నిర్మాణానికి ఎలాంటి ఏర్పాట్లు లేని కాలంలో ఎంతో వ్యయ ప్రయాసల కోర్చి ఫాల్కే తొలి సినిమా తీశారు. ఫాల్కే భార్య సరస్వతి భారతీయ తొలి సినిమా రాజా హరిశ్చంద్ర నిర్మాణంలో కీలక భూమిక పోషించారు. ఆమెనే తొలి భారతీయ సినిమా టెక్నీషియన్. సరస్వతి షూటింగ్ సమయంలో వెలుతురు కెమెరాపై పడకుండా బెడ్ షీట్‌ను అడ్డుగా పట్టుకుని ఉండేవారట. షూటింగ్‌కు కావలసినవన్నీ సమకూర్చేవారు. రాత్రి పూట క్యాండిల్ వెలుగులోనే ఈ సినిమాకు సంబంధించిన సాంకేతిక పనులు నిర్వహించేవారు. సినిమా బృందం 60-70 మందికి ఆమెనే వంట చేసి పెట్టేవారు. రాజా హరిశ్చంద్రలో హరిశ్చంద్రుని కుమారునిగా ఫాల్కే కుమారుడు బాలచంద్ర నటించారు. తొలి భారతీయ బాలనటుడు అతనే. శ్రీకృష్ణ జననం, కాళీయ మర్దన్‌లో బాల శ్రీకృష్ణునిగా మందాకిని నటించారు. ఆమె ఫాల్కే పెద్ద కూతురు. ఆమెనే తొలి భారతీయ బాలనటి. భారతీయ సినిమా రజతోత్సవ వేడుకల్లో దాదాసాహెబ్ ఫాల్కే ఒక అనామకుడిగా కూర్చోవడం చూసిన శాంతారాం ఆయన్ని గుర్తించి వేదికపైకి తీసుకు పోయి 1938లో అప్పటికప్పుడు వేదికపై ఐదువేల రూపాయల పర్స్ అందజేశారు. ఆ డబ్బుతో ఫాల్కే తిరిగి సినిమా తీస్తాడేమోనని చాలా మంది భయపడ్డారు. ఎందుకంటే సినిమా అంటే ఆ మహనీయునికి అంత పిచ్చి. అందరూ ఒత్తిడి తెచ్చి ఆ డబ్బుతో నాసిక్‌లో ఒక ఇంటిని కొనిపించారు. అప్పటి వరకు ఫాల్కేకు సొంత ఇల్లు కూడా లేదు. ఆ ఇంటిలోనే తుది శ్వాస విడిచారు.బొంబాయిలో జూబ్లీ ఉత్సవాల సందర్భంగా బహుమతి పొందిన తర్వాత ఫాల్కే పేదరికంతోనే స్వగ్రామం చేరుకున్నాడు. దాదాపు అందరూ మర్చి పోయిన తరుణంలో 1944, ఫిబ్రవరి 16 న తుది శ్వాస విడిచాడు. 90 సినిమాలను నిర్మించిన భారతీయ సినిమా పితామహుడు దరిద్రంతోనే కన్నుమూసినా, ఈ నాటికీ అతని జీవన మూల్యాలు ఆదర్శంగా, స్ఫూర్తినిచ్చేవిగానే ఉన్నాయి. అతని పేరు మీద జాతీయ అవార్డుల సంరంభం ప్రతి యేటా జరుగుతున్నా, అతని జీవిత చరమాంకం ఎంతటి దైన్యావస్థలో గడిచిందో ఎవరూ తలచకపోవటం శోచనీయం.

# గుల్లలమోద క్షిపణి పరీక్షా కేంద్రాన్ని సందర్శించిన జిల్లా ఎస్పీ గంగాధరరావు



విజయవాడ రక్షణ పరిశోధన అభివృద్ధి సంస్థ(డీఆర్డీవో) ఆధ్వర్యంలో నాగాయలంక మండలం గుల్లలమోద గ్రామంలో అత్యాధునికంగా నిర్మించిన క్షిపణి పరిశోధన కేంద్రాన్ని మే 2 తేదీన ప్రధానమంత్రి నరేంద్ర మోడీ వర్చువల్ గా ప్రారంభించనున్నారు. ఈ నేపథ్యంలో అక్కడ చేపట్టవలసిన బందోబస్తు కార్యక్రమాలు ఇతర ఏర్పాట్లను గూర్చి జిల్లా ఎస్పీ ఆర్.గంగాధరరావు జిల్లా కలెక్టర్ డీ.కే. బాలాజీ తో కలిసి సమీక్షించారు.

వర్చువల్ విధానంలో ప్రారంభించనున్నప్పటికీ ప్రముఖ వ్యక్తులు ఈ కార్యక్రమానికి హాజరయ్యే నేపథ్యంలో ఇక్కడే భద్రత ఏర్పాట్లు గూర్చి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు ఎస్పీ తెలిపారు. క్షిపణి పరిశోధనా కేంద్రాన్ని కృష్ణాజిల్లాలో ప్రారంభించడం దేశానికే తలమానికమని, కనుక ఈ కార్యక్రమాన్ని జిల్లాకు గర్వకారణంగా ఉండేలా అన్ని విభాగాల సమన్వయంతో విజయవంతంగా నిర్వహించేందుకు కృషి చేస్తామని తెలిపారు.

## పేహల్గాం మృతులకు నివాళులర్పించిన మణుగూరు ఏరియా అఖిలపక్ష కార్మిక సంఘాలు

### చరిత్రలో చీకటి రోజు ఆవేదన వ్యక్తం చేసిన నాయకులు



మణుగూరు పేహల్గాం ఉగ్ర దాడి పాశావీక, అనాగరికమైన చర్య అని చరిత్రలో చీకటి రోజు అని ఇలాంటి దుశ్చర్యలను ప్రతి ఒక్కరూ ఖండించాలని మణుగూరు సింగరేణి ఏరియా అఖిలపక్ష కార్మిక సంఘాల నాయకులు పిలుపునిచ్చారు. కార్మిక సంఘాల ఆధ్వర్యంలో మంగళవారం ఉదయం ఏరియా ఓసీ-2లో జరిగిన పెహల్గాం మృతుల సంతాప సభ నిర్వహించారు.మృతుల సంతాప సూచకంగా నివాళులర్పిస్తూ రెండు నిమిషాలు మౌనం పాటించారు. పేహల్గాం అమరులకు జోహార్లు అంటూ సామూహికంగా నినదించారు అనంతరం జరిగిన సంతాప సభలో నాయకులు మాట్లాడుతూ జమ్ము కాశ్మీర్ లోని పేహల్గాంలో టెర్రరిస్టులు అత్యంత క్రూరంగా దాడి చేసి ఇరవయి ఆరుగురు భారత పౌరులను చంపేయడం అత్యంత కిరాతకమైన చర్య అని ఇలాంటి దుశ్చర్యలను ప్రతి ఒక్కరు ఖండించాలని వారు పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ సాధారణ పర్యాటకులే లక్ష్యంగా ఆర్మీ యూనిఫాంలో వచ్చి దొరికిన వాళ్లను దొరికినట్లు పిట్టలను కాల్చినట్టు కాల్చి రక్తశక్తం చేసి మరణహోమం చేసిన మత ఉన్మాదుల చర్యలను పిరికిపంద చర్యగా వారు అభివర్ణించారు. భూలోక స్వర్గం కాశ్మీరును నరకప్రాయంగా మార్చిన సంఘటన పట్ల వారు తీవ్రగ్భ్రాంతి ప్రకటించారు. ఉగ్ర దాడిలో ప్రాణాలు కోల్పోయిన వారిలో తెలుగు రాష్ట్ర యువకులు కూడా ఉన్నారనీ మృతులకు సంతాపం తెలియజేయడంతో పాటు వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి ప్రకటించారు. టెర్రరిస్టుల దాడిని కులమతాలకు అతీతంగా యావత్ భారత్ ముక్తకంఠంతో ఖండిస్తోందన్నారు. మృతుల కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలని ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ప్రతిష్టమైన చర్యలు చేపట్టాలని వారు కోరారు ఐ ఎఫ్ టియు నాయకులు యస్ డి నా సర్ పాషా అధ్యక్షత వహించగా ఈ కార్యక్రమంలో సింగరేణి గుర్తింపు సంఘం ఏఐటియుసి నాయకులు వై రాంగోపాల్, శనిగరపు కుమారస్వామి, ఏరియా ప్రాతినిధ్య సంఘం ఐ ఎన్ టి యు సి ఉపాధ్యక్షులు వత్సవాయి కృష్ణంరాజు, మల్లికార్జున్, సిఐటియు నాయకులు మంద నరసింహారావు, వల్లూరి వెంకటరత్నం, సత్ర పల్లి సాంబశివరావు, కోడిసాల రాములు వివిధ కార్మిక సంఘాల నాయకులు లక్ష్మణరావు, ఇందూరి శంకర్, జానీ, వి సుదర్శన్ రావు, రామారావు, అంజయ్య ఎం శ్రీనివాస్, ప్రవీణ్, మాజీ సైనికులు పెరుమాళ్, రాధాకృష్ణ అధికారులు సూపర్వైజర్లు సింగరేణి కార్మికులు కాంట్రాక్ట్ కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## విద్యార్థి వేదాన్షిత్ రెడ్డి ప్రపంచ రికార్డు....



కొడిమ్యాల, కరీంనగర్ చాక్లెట్ కిడ్స్ స్కూల్ లో మూడో తరగతి చదువుతున్న కొడిమ్యాల మండలం చెప్యాల గ్రామానికి చెందిన మందల మందల కార్తీక్ రెడ్డి కుమారుడు వేదాన్షిత్ రెడ్డి తన అద్భుత మేధాశక్తితో ప్రపంచ రికార్డు సాధించాడు . మల్టీ టాలెంటెడ్ చైల్డ్ ప్రాడిజి గా గుర్తింపు పొందడమే కాకుండా నేషనల్ సూపర్ మెమరీ చాంప్ అవార్డు సైతం కైవసం చేసుకున్నారు. కంప్యూటర్ కోడింగ్ అయిన బైనరీ డిజిట్స్ 10011... సిరీస్ ను 100 సంఖ్య గల నంబర్లను ఒకసారి చూసి పూర్తిగా జ్ఞాపకం ఉంచుకొని ప్రదర్శించారు. దీంతోపాటు శ్రీకృష్ణదేవరాయల కాలం నాటి వికటకవి తెనాలి రామకృష్ణుడు సృష్టించినటువంటి తోక మేక మేక తోక... అనే టంగ్ ట్విస్టర్ పదజాలాన్ని 100 సార్లు చెప్పినప్పుడు వాటిని రాయడానికి 15 నిమిషాలు పడితే తను కేవలం 100 సెకన్లలోనే గుర్తుంచుకొని ప్రపంచ రికార్డు సాధించారు. ఎంతో అద్భుత మేధస్సు ఉన్నటువంటి ఈ చిన్నారి బాలుడు భారత రాజ్యాంగనీ జీకే, స్టేట్స్ క్యాపిటల్స్ తో పాటు భగవద్గీత మరియు ఇతర శ్లోకాలు సైతం చెప్పి అందరిని అబ్బురపరిచారు. తన టాలెంట్ను గుర్తించినటువంటి చేంజ్ మెమరీ అకాడమీ డైరెక్టర్ ప్రముఖ మెమరీ ట్రైనర్ డాక్టర్ వేణు కుమార్ ఈ బాలుడికి శిక్షణ ఇచ్చారు. ఆయన మాట్లాడుతూ కంప్యూటర్లో ఫోల్డర్స్ క్రియేట్ చేసినట్టుగా మన మైండ్ లో కూడా హోల్డర్స్ క్రియేట్ చేయవచ్చని, ఈ పద్ధతిని మెమరీ ఫైలింగ్ అంటారని తెలిపారు. ఈ బాలునికి మెమరీ టెక్నిక్స్ నేర్పించి రికార్డు సాధించడం ఎంతో గర్వంగా ఉందని ఆయన తెలిపారు. కరీంనగర్ జిల్లా నుండి వేదాన్షిత్ చిన్న ప్రాయంలోనే చేసినటువంటి ఈ రికార్డు ఎంతోమంది చిన్నారులకు ఆదర్శంగా ఉంటుందని ఆయన సంతోషం వ్యక్తం చేశారు. చిన్నారుల ప్రతిభను వెలికి తీయడంలో తామెప్పుడు ముందు ఉంటామని తెలిపారు. తల్లిదండ్రులు పావని నాగలక్ష్మి, కార్తీక్ రెడ్డి మాట్లాడుతూ వేదన్షిత్ ఇవాళ రికార్డు సాధించి తమకెంతో సంతోషాన్ని కలిగించాడని వారు హర్షం వ్యక్తం చేశారు. తమ బాలుని అద్భుత మైన టాలెంట్ కు తగిన గుర్తింపుని ఇచ్చిన శిక్షకులకు మరియు చేంజ్ మెమరీ అకాడమీకి కృతజ్ఞతలు తెలిపారు. అలయన్స్ క్లబ్ గవర్నర్ పోలు సత్యనారాయణ, సౌత్ మల్టిపుల్ వైస్ చైర్మన్ మోర అంజయ్య, చాక్లెట్స్ ప్రిన్సిపల్ శ్రీవిద్య, ట్రైనర్స్ తిరుపతి, అశోక్ సామ్రాట్, సదానందం బంధుమిత్రులు,సభ్యులు పాల్గొన్నారు.

## అక్రమ ఇసుక డంపు పై కోహెడ పోలీసుల కొరడా

కోహెడ అక్రమంగా డంపు చేసిన 95 టన్నుల ఇసుకను కోహెడ పోలీసులు పట్టుకున్నారు. కోహెడ పోలీస్ స్టేషన్ పరిధిలోని తంగళ్ళపల్లి గ్రామ శివారులో రెండు చోట్లలో గుర్తు తెలియని కొంతమంది వ్యక్తులు ఎలాంటి ప్రభుత్వ అనుమతి లేకుండా అక్రమంగా ఇసుక డంపు చేసినారని నమ్మదగిన సమాచారం పై కోహెడ పోలీసులు వెళ్లి డంపును స్వాధీనం చేసుకొని తదుపరి చర్యలకోసం స్థానిక తహశీల్దార్కు అప్పగించారు.

## అంగరంగ వైభవంగా నడివీధి గంగమ్మ జాతర ఉత్సవాలు

### నడివీధి గంగమ్మకు సారె సమర్పించి మొక్కులు చెల్లించుకున్న తిరుపతి మేయర్ డాక్టర్ శిరీష దంపతులు.



తిరుపతి తిరుపతి 27వ డివిజన్ పరిధిలోని మల్లయ్య గుంట కట్ట నడివీధి గంగమ్మ తల్లి జాతర మూడవ మంగళవారం ఘనంగా నిర్వహించారు. ప్రతి యేటా జరిగే మల్లయ్య గుంటకట్ట నడివీధి గంగమ్మ జాతర ఆనవాయితీగా గ్రామ పెద్దలు నిర్వహించడం జరుగుతుందని గ్రామ పెద్దలు తెలియజేశారు. తిరుపతి నగరపాలక సంస్థ మేయర్ డాక్టర్ శిరీష దంపతులు వైష్ణవి హాస్పిటల్ అధినేత డాక్టర్ మునిశేఖర్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి, తాతయ్య గుంట గంగమ్మ గుడి ఆవరణం నుండి మేళతాళాలతో సారె అందజేశారు. ఈ సందర్భంగా మేయర్ డాక్టర్ శిరీష మాట్లాడుతూ ప్రతి యేటా గంగ జాతర మూడో వారం ముందు జరిగే నడివీధి గంగమ్మ జాతర నిర్వహించడం ఆనవాయితీగా వస్తుందని తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో మేయర్ తో పాటు డాక్టర్ మునిశేఖర్, భరణి యాదవ్, తులసి యాదవ్, హేమంత్ కుమార్, చింతా రమేష్, మునిశేఖర్ రెడ్డి, భాష, సంధ్య, కృష్ణ, గజేంద్ర, శివ,బాలాజీ, గంగమ్మ భక్తులు పాల్గొన్నారు.

## మేడే రోజున కానుకగా కాంట్రాక్ట్ కార్మికుల జీతం పెంపుపై ముఖ్యమంత్రి ప్రకటన చేయాలి

**కాంట్రాక్టు కార్మికులు కూడా మనుషులే**
**వారికి శ్రమకు తగ్గ వేతనం ఇవ్వాలి.**
**ఈనెల 30న హెడ్ ఆఫీస్ ముందు జరిగే దీక్ష, మహాధర్నాను జయప్రదం చేయండి.**
**సింగరేణి కాంట్రాక్ట్ కార్మిక సంఘాల జాయింట్ యాక్షన్ కమిటి డిమాండ్.**




మణుగూరుమణుగూరు,సింగరేణి కాంట్రాక్టు కార్మిక సంఘాల జాయింట్ యాక్షన్, రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో ఈ నెల 30 న కొత్తగూడెం సింగరేణి హెడ్ ఆఫీస్ నందు కాంట్రాక్టు కార్మికుల జీతాలు పెంచాలని దీక్ష,మరియు మహా ధర్నాను జయప్రదం చేయాలని కోరుతూ మంగళవారం కే సి ఎస్ పి వద్ద కాంట్రాక్టు కార్మికులతో మీటింగ్ జరిగింది. ఈ మీటింగ్ లో జేఏసీ నాయకులు గద్దల శ్రీనివాస్, ఆర్. మధుసూదన్ రెడ్డి పాల్గొని మాట్లాడుతూ మేడే ఒకటి కార్మికుల దినోత్సవం సందర్భంగా ఈ రాష్ట్ర ముఖ్యమంత్రి కార్మికుల జీతాలపై పెంపు ప్రకటన చేయాలని డిమాండ్. ఈనెల 30 న కాంట్రాక్టు కార్మికులు ఒకరోజు నిరసన దీక్ష, మహా ధర్నా కార్యక్రమం ద్వారా ఈ రాష్ట్ర ప్రభుత్వం పై సింగరేణి యాజమాన్యం పై ఒత్తిడి పెంచుతామని అన్నారు. ఈసందర్భంగా

వారు మాట్లాడుతూ సింగరేణి యాజమాన్యం కాంట్రాక్ట్ కార్మికుల శ్రమను దోచుకుంటుంది అని కోల్ ఇండియా ఒప్పందాలు సైతం అమలు చేయకుండా కాంట్రాక్ట్ కార్మికులను వెట్టిచాకిరికీ గురిచేస్తున్నారని, గతసమ్మె సందర్భంగా సింగరేణి యాజమాన్యం లేబర్ కమిషనర్ సమక్షంలో చేసుకున్న అగ్రిమెంటు సైతం అమలు చేయడం లేదు అని అన్నారు. ఈ స్థితిలో సింగరేణి వ్యాప్తంగా మళ్లీ పోరాటం చేయాలని సింగరేణి కాంట్రాక్టు కార్మిక సంఘాల జాయింట్ యాక్షన్ రాష్ట్ర కమిటీ నిర్ణయించింది అని, మేడే రోజున వేతనాలు పెంచుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటన చేయాలని రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. ఈనెల 30న జరిగే నిరసన దీక్ష మహాధర్నాలో సింగరేణి వ్యాప్తంగా అన్ని విభాగాల కాంట్రాక్టు కార్మికులంతా పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

## ఉగ్రదాడి బాధిత కుటుంబానికి జనసేన ఆర్థిక సాయం







విజయవాడ పహల్గావ్ ఘటనలో మృతి చెందిన మధుసూదన్ కుటుంబానికి జనసేన రూ.50 లక్షల సాయం ప్రకటించింది. మధుసూదన్ కుటుంబానికి అండగా ఉంటామని ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ అన్నారు. కొందరు భారత్లోఉండి పాకిస్తాన్ను ప్రేమిస్తున్నారు. పాక్ను ప్రేమించేవాళ్లు ఆ దేశానికి వెళ్లిపోవచ్చు. కొందరు కాంగ్రెస్ నేతలు, పాకిస్తాన్కు అనుకూలంగా మాట్లాడుతున్నారని అయన అన్నారు.

## పెర్కెపల్లి లో వంతెనకు మంత్రి పొన్నం శంకుస్థాపన



హుస్నాబాద్ సైదాపూర్ మండల పెర్కెపల్లి లో 347.00 లక్షలతో పెర్కెపల్లి ల నుండి వెన్కేపల్లి వెళ్ళే రోడ్డు పై హైలెవల్ వంతెన నిర్మాణం కోసం మంత్రి పొన్నం ప్రభాకర్ శంకు స్థాపన చేసారు.దశాబ్దకాలంగా బ్రిడ్జి లు లేక ద్వీపంలో మాదిరి తమ గ్రామస్థులు తీవ్ర ఇబ్బందులు పడ్డారని మంత్రి పొన్నం ప్రభాకర్ చొరవ తో బ్రిడ్జి లు శంకు స్థాపన చేసుకోవడం పట్ల గ్రామస్థులు హర్షం ప్రకటించారు. .గతంలో పేర్కెపల్లి లో వాగులో పడి కొట్టుకుపోయిన ఘటనలు ఎన్నో ఉన్నాయని ఇక నుండి వర్ష కాలంలో ఎలాంటి ఇబ్బందులు ఉండవన్నారు. పేర్కెపల్లి లో హైలెవల్ బ్రిడ్జి ల శంకుస్థాపన చేసుకోవడం పట్ల మంత్రి పొన్నం ప్రభాకర్ కు ధన్యవాదాలు తెలిపారు.మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ సైదాపుర మండల పేర్కపల్లి గ్రామానికి సంబంధించిన రెండు రోడ్లలో హైలెవల్ బ్రిడ్జిల నిర్మాణానికి శంకుస్థాపన చేసుకోవడం జరిగింది.పెరికపల్లి నుండి వెన్కేపల్లి బ్రిడ్జి నిర్మాణానికి 3.47 కోట్లు , పెర్కేపల్లి నుండి దుద్దెనపల్లి మధ్య హైలెవల్ బ్రిడ్జి నిర్మాణానికి 3.47 కోట్లతో శంకుస్థాపన చేసుకోవడం జరిగిందిప్రజల ఆకాంక్షల దాదాపు 7 కోట్ల రూపాయలు రెండు బ్రిడ్జిల వల్ల పెర్కెపల్లి గ్రామం ద్వీపం నుండి బయటపడి వివిధ గ్రామాలతో సంబంధాలు మెరుగుపడేలా సమాజంలో అడుగు పెడుతున్నారు.పెరికపల్లి గ్రామస్థులకు శుభాకాంక్షలు.ఎన్నికల సమయంలో హామీ ఇచ్చాం..అనుమతులు పొంది టెండర్ ప్రక్రియ పూర్తి అయి పనులు పూర్తి చేయాలని చెప్పం.ముఖ్యమంత్రి, ఆర్థిక శాఖ మంత్రి, పంచాయితీ రాజ్ శాఖ మంత్రి ధన్యవాదాలని అన్నారు.

# పకడ్బందీగా పారదర్శకంగా భూ భారతి చట్టం అమలు

## రైతులు కార్యాలయాల చుట్టూ తిరిగే పనిలేదు మంత్రి పొన్నం ప్రభాకర్



చిగురుమామిడి భూ భారతి నూతన ఆర్ఓఆర్ చట్టాన్ని పకడ్బందీగా పారదర్శకంగా అమలు చేస్తామని, రైతులు కార్యాలయాల చుట్టూ తిరిగే పనిలేదని, గ్రామీణ రెవెన్యూ వ్యవస్థను అలోపేతం చేస్తామని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు.

సైదాపూర్ మండల కేంద్రంలోని విశాల సహకార పరపతి సంఘం కళ్యాణమండపంలో, చిగురుమామిడి మండల కేంద్రంలోని మహాలక్ష్మి ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన భూభారతి అవగాహన సదస్సులకు మంత్రి హాజరయ్యారు.మొదటగా సైదాపూర్ మండల కేంద్రంలో విశాల సహకార పరపతి సంఘం నూతన భవనాన్ని, కళ్యాణమంటపాన్ని మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రారంభించారు. అనంతరం ఇదే మండపంలో ఏర్పాటు చేసిన భూభారతి నూతన రెవిన్యూ చట్టం అవగాహన సదస్సులో పాల్గొన్నారు.

ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ. భూమి ఒక గౌరవంగా భావించే రైతుకు ధరణి వచ్చిన తర్వాత మనశ్శాంతి లేకుండా పోయిందని అన్నారు. ధరణి తెచ్చిన భూ వివాదాల కారణంగా రైతుల ఆవేదన, ఆక్రోశం తహసిల్దార్ పై దాడి చేసే వరకు వెళ్లిందని అన్నారు. ధరణి వ్యవస్థ వల్ల రైతు తన భూమిని తాను అమ్ముకునే పరిస్థితి లేదని అన్నారు. అధికారులను గత ప్రభుత్వం దొంగలుగా చిత్రీకరించి రాత్రికి రాత్రి వందల ఎకరాల భూములను వారి పేరు పైకి బదిలాయించుకున్నారని తెలిపారు. 30 సంవత్సరాల కింద ఉన్న భూములు విక్రయించి వెళ్లిపోయిన వారి పేర్లు ధరణిలో వచ్చాయని, దీనివల్ల అసలైన రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ఈ సమస్యలన్నీ పరిష్కరించాలని సంకల్పంతో, భవిష్యత్తులో ఎలాంటి భూ సమస్యలు ఉండకూడదనే ఉద్దేశంతో ప్రభుత్వం భూ భారతి నూతన రెవిన్యూ చట్టాన్ని అమల్లోకి తెచ్చిందని తెలిపారు. జూన్ 2 నుండి ఈ చట్టం ద్వారా సమస్యలు పరిష్కరిస్తామని అన్నారు. ఈ చట్టం ద్వారా రైతులు ఎదుర్కొంటున్న ప్రతి సమస్య పరిష్కారం అవుతుందని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరి భూమికి భూధార్ సంఖ్య కేటాయిస్తామని తెలిపారు.

భూమికు సంబంధించిన రికార్డులన్నీ ప్రతి సంవత్సరం డిసెంబర్ 31న రికార్డు చేయడం జరుగుతుందని వెల్లడించారు. చెప్పిన పని చేయలేదని సాకుతో విఆర్ఓ వ్యవస్థను రద్దు చేశారని, భూముల హక్కులను కాపాడేందుకు గ్రామీణ రెవిన్యూ వ్యవస్థను బలోపేతం చేస్తామని తెలిపారు. భూ భారతి చట్టాన్ని పారదర్శకంగా, పకడ్బందీగా అమలు చేస్తామని అన్నారు. తెలంగాణలో రైతులకు చెందిన ప్రతి భూ సమస్య పరిష్కారం అవుతుందని అన్నారు. ప్రభుత్వ ఆస్తులు ప్రభుత్వ అవసరాలకు మాత్రమే వినియోగించాలని తెలిపారు. ఎవరైనా భూకబ్జాలకు పాల్పడి ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని, తిరిగి ఆ భూములను ప్రజా అవసరాలకు వినియోగిస్తామని అన్నారు. రాష్ట్రంలో ధాన్యం కొనుగోళ్లు సజావుగా సాగుతున్నాయని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపికలో అత్యంత నిరుపేదలకు మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని, దఫదఫాలుగా పేదలందరికీ ఈ పథకం వర్తింపజేయాలని అధికారులకు సూచించారు. హుస్నాబాద్ నియోజకవర్గం లో తాగు, తాగునీటి అవసరాలు పూర్తిగా పరిష్కరిస్తామని అన్నారు. సహకార పరపతి సంఘాలు సమర్థవంతంగా పనిచేస్తూ రైతు సమస్యలను పరిష్కరించాలని ఆకాంక్షించారు.

జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూ భూభారతి చట్టం ద్వారా అధికారాల వికేంద్రీకరణ జరిగిందని, అధికారుల బాధ్యత జవాబుదారితనం పెరిగిందని తెలిపారు. గ్రామ పరిపాలన అధికారాల వ్యవస్థ బలోపేతం కానుందని అన్నారు. సాదా బైనామాతో సాగు చేసుకుంటున్న వారికి భూభారతిలో న్యాయం జరగనుందని తెలిపారు. ధరణిలో నియమనిబంధనలు లేకపోవడంతో అధికారులకు, ప్రజలకు మధ్య వాగ్వాదాలు చోటు చేసుకున్నాయని తెలిపారు. భూభారతి ద్వారా స్పష్టమైన నియమాలను ప్రభుత్వ రూపొందించిందని, భూ వివాదాల పరిష్కారానికి ఈ చట్టంలో అన్ని వివరాలు పొందుపరిచారని తెలిపారు. అనువంశికంగా వచ్చే భూములను క్షేత్రస్థాయిలో పరిశీలించి, విచారించి వివాదాలకు తావు లేకుండా వారసత్వం హక్కు కల్పిస్తారని తెలిపారు.

రెండంచెల అప్పీలు వ్యవస్థ ఉండడం వల్ల రైతుకు న్యాయం జరగకపోతే ఉన్నతాధికారులను ఆశ్రయించవచ్చని తెలిపారు. కోర్టులకు వెళ్ళవలసిన అవసరం ఉండదని అన్నారు. ఆరు నెలల కింద ప్రభుత్వం తహసిల్దార్, ఆర్డీవోలకు అధికారాలు ఇవ్వడం ద్వారా జిల్లాలోని 9 వేలకు పైగా భూ సమస్యల దరఖాస్తులు పరిష్కరించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ ప్రఫుల్ దేశాయి, ఆర్డీవోలు మహేశ్వర్, రమేష్ బాబు, సహకార సంఘం చైర్మన్ కొత్త తిరుపతిరెడ్డి, ఏఎంసీ చైర్మన్ సుధాకర్, డీసీఓ రామానుజాచార్య, డీఏవో భాగ్యలక్ష్మి, తహసిల్దార్లు రమేష్, మంజుల, ఎంపిడీవో యాదగిరి పాల్గొన్నారు.

# చైనాలో ఘోరో అగ్ని ప్రమాదం22 మంది మృతి



బీజింగ్ ఏప్రిల్ 29 : చైనాలో ఘోరో అగ్ని ప్రమాదం సంభవించింది. చైనాలోని లియోనింగ్ ప్రావిన్స్‌లోని ఇయాయోంగ్ నగరంలో మంగళవారం జరిగిన ప్రమాదంలో 22 మంది మృతి చెందారు. ఈ ఘటనలో మరో ముగ్గురు గాయపడ్డారని అధికారులు తెలిపారు. సమాచారం అందుకున్న పోలీసులు, అగ్ని మాపక సిబ్బంది హుటాహుటిన సంఘటనాస్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. ఫైరింజన్లతో మంటలను అదుపుచేసేందుకు తీవ్రంగా శ్రమిస్తున్నారు. గాయపడిన వారిని చికిత్స కోసం ఆస్పత్రికి తరలించారు. ఈ ఘటనపై స్పందించిన చైనా అధ్యక్షుడు జి జిన్‌పింగ్.. గాయపడిన వారికి మెరుగైన వైద్యం అందించాలని అధికారులను ఆదేశించారు. ఈ అగ్నిప్రమాదానికి గల కారణం ఇంకా తెలియరాలేదని అధికారులు తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.కాగా, ఈ నెలలో చైనాలో జరిగిన రెండవ అతిపెద్ద అగ్నిప్రమాదం రెస్టారెంట్ అగ్నిప్రమాదం. అంతకుముందు, ఉత్తర చైనాలోని హెబీ ప్రావిన్స్‌లోని ఒక నర్సింగ్ హోమ్‌లో జరిగిన అగ్నిప్రమాదంలో 20 మంది వృద్ధులు మరణించారు.

# కార్మికులు వీరోచితంగా పోరాడిన దినం మేడే

**మేడే ర్యాలీలు,సభల్లో కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొనేలా సీటు సన్నాహాలు**

**1886 మే 1 వ తేదీన అధిక పనిగంటలకు వ్యతిరేకంగా వీకార్మికులు వీరోచితంగా పోరాడిన దినం లిమేడే**

**మేడే ర్యాలీలు,సభల్లో కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొనేలా సీటు సన్నాహాలు**

గోషామహల్ ప్రజాబలం ప్రతినిధి:1886 మే 1 వ తేదీన అధిక పనిగంటలకు వ్యతిరేకంగా వీరోచితంగా పోరాడి 8 గంటల పనిదినాన్ని కార్మికులు సాధించుకు దినం మేడే అనీ సీటు గోషామహల్ జోన్ సీనియర్ నాయకులు పి.నాగేశ్వర్ పేర్కొన్నారు.మేడే సన్నాహాల్లో బాగంగా నేడు ఫీల్కానా, చుడీ బజార్,జుమ్మెరాత్ బజార్ లలోని హమాలీ, ఆటో ట్రాలీ కార్మికులను కలిసి మేడే సన్నాహాలు చేశారు.ఈ సందర్భంగా ఆయా కార్మికులతో జరిగిన గ్రూప్ మీటింగ్ లలో ఆయన మాట్లాడుతూ మేడే వారోత్సవాల సందర్భంగా గోషామహల్ నియోజకవర్గం లో జరిగే ర్యాలీలు,సభల్లో అన్ని సెక్షన్ల కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. మేడే ను పోరాట దినంగా పాటిస్తున్న కార్మికవర్గానికి కేంద్రం లోని బీజేపీ పాలకుల తో ముప్పు ఏర్పడిందని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.అనేక దశాబ్దాలు పోరాడిసాధించుకున్న కార్మిక హక్కులను రద్దుచేసి వాటి స్థానం లో దోపిడీదార్లకు అనుకూలంగా ఉండేలా కొత్తగా 4 లేబర్ చట్టాలను తెచ్చారని ఆందోళన వ్యక్తం చేశారు. వీటికి వ్యతిరకంగా దేశవ్యాప్తంగా కార్మికసంగాలు పెద్దఎత్తున పోరాటానికి సన్నాహాలు చేస్తున్నాయని గుర్తుచేశారు.

మేడే సన్నాహక కార్యక్రమాల్లో స్థానిక నాయకులు బి.సత్యనారాయణ, ఎం డి అయూబ్ ఖాన్ఎస్ డి రహీమ్,డి.కురుమయ్య,ఎం డి నసీరుద్దీన్ , ఏ.హనుమంతు తదిత్తరులు పాల్గొన్నారు.రోచితంగా పోరాడి 8 గంటల పనిదినాన్ని కార్మికులు సాధించుకు దినం మేడే

అనీ సీటు గోషామహల్ జోన్ సీనియర్ నాయకులు పి.నాగేశ్వర్ పేర్కొన్నారు.మేడే సన్నాహాల్లో బాగంగా నేడు ఫీల్కానా, చుడీ బజార్,జుమ్మెరాత్ బజార్ లలోని హమాలీ, ఆటో ట్రాలీ కార్మికులను కలిసి మేడే సన్నాహాలు చేశారు.ఈ సందర్భంగా ఆయా కార్మికులతో జరిగిన గ్రూప్ మీటింగ్ లలో ఆయన మాట్లాడుతూ మేడే వారోత్సవాల సందర్భంగా గోషామహల్ నియోజకవర్గం లో జరిగే ర్యాలీలు,సభల్లో అన్ని సెక్షన్ల కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. మేడే ను పోరాట దినంగా పాటిస్తున్న

కార్మికవర్గానికి కేంద్రం లోని బీజేపీ పాలకుల తో ముప్పు ఏర్పడిందని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.అనేక దశాబ్దాలు పోరాడిసాధించుకున్న కార్మిక హక్కులను రద్దుచేసి వాటి స్థానం లో దోపిడీదార్లకు అనుకూలంగా ఉండేలా కొత్తగా 4 లేబర్ చట్టాలను తెచ్చారని ఆందోళన వ్యక్తం చేశారు. వీటికి వ్యతిరకంగా దేశవ్యాప్తంగా కార్మికసంగాలు పెద్దఎత్తున పోరాటానికి సన్నాహాలు చేస్తున్నాయని గుర్తుచేశారు.

మేడే సన్నాహక కార్యక్రమాల్లో స్థానిక నాయకులు బి.సత్యనారాయణ, ఎం డి అయూబ్ ఖాన్ఎస్ డి రహీమ్,డి.కురుమయ్య,ఎం డి నసీరుద్దీన్ , ఏ.హనుమంతు తదిత్తరులు పాల్గొన్నారు.

## 30న తెలంగాణలో పదో తరగతి ఫలితాలు విడుదల

రేపు(ఏప్రిల్ 30వ తేదీ బుధవారం) తెలంగాణలో పదో తరగతి ఫలితాలు విడుదల కానున్నాయి. రేపు ఉదయం 11 గంటలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి టెన్త్ ఫలితాలను విడుదల చేసే అవకాశం ఉంది. ఈసారి మెమోలో విద్యార్థుల మార్కులు, సబ్జెక్టుల వారీగా గ్రేడ్‌లు ఇవ్వనున్నారు. కాగా, మార్చి 21 నుంచి ఏప్రిల్ 4 వరకు పదో తరగతి పరీక్షలు జరిగిన సంగతి తెలిసిందే. ఈ పరీక్షలకు మొత్తం 5 లక్షల మంది విద్యార్థులు హాజరయ్యారు.

# ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన 231వ ఎస్ఎల్‌బీసీ సమావేశం

## 2025-2026కు రూ.6,60,000 కోట్ల క్రెడిట్ ప్లాన్ ఆవిష్కరణ

### గత సంవత్సరం కంటే 22 శాతం అధికంగా రుణ ప్రణాళిక

### రాష్ట్రానికి రూ.వేల కోట్ల విలువైన ప్రాజెక్టులు వస్తున్నాయి

### అండగా నిలవాలని బ్యాంకర్లకు సూచన

### ఎంఎస్ఎంఈలకు బ్యాంకులు చేయూతనివ్వాలి : ముఖ్యమంత్రి



అమరావతి, ఏప్రిల్ 29: వచ్చే నాలుగేళ్లలో ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి, సంపద సృష్టి, పేదరిక నిర్మూలన లక్ష్యంగా పెద్దఎత్తున కార్యక్రమాలు చేపడుతున్నామని... ఓవైపు స్వర్ణాంధ్ర-2047 విజన్‌కు అనుగుణంగా పనిచేస్తూనే... మరోవైపు 2029 కల్లా పూర్తి చేయాల్సిన ప్రాజెక్టులు, లక్ష్యాలపై ప్రధానంగా దృష్టి పెట్టామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. దీనికి బ్యాంకులు సంపూర్ణ మద్దతివ్వాలని, 2025-26లో నిర్దేశించుకున్న క్రెడిట్ ప్లాన్ లక్ష్యాలను అధిగమించేలా కృషి చేయాలని మంగళవారం సచివాలయంలో జరిగిన 231వ స్టేట్ లెవెల్ బ్యాంకర్ల కమిటీ సమావేశంలో ముఖ్యమంత్రి సూచించారు. 2024-25 ఆర్థిక సంవత్సరంలో సాధించిన ఫలితాలపై బ్యాంకింగ్ అధికారులతో చర్చించిన ముఖ్యమంత్రి, 2025-26 లక్ష్యాలను నిర్దేశించారు. నూరు శాతం లక్ష్యాలను అధిగమించి దక్షిణ భారతదేశంలోనే మేటిగా ఉన్నందుకు ముఖ్యమంత్రి బ్యాంకర్లను అభినందించారు. సమావేశంలో 2025-2026 ఆర్థిక సంవత్సరానికి 'ఏపీ యాన్యువల్ క్రెడిట్ ప్లాన్'ను ముఖ్యమంత్రి ఆవిష్కరించారు. సమావేశంలో ముఖ్యమంత్రి మాట్లాడుతూ... డ్వాక్రా మహిళలు, కౌలు రైతులు, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీల ఎదుగుదలకు ప్రత్యేకంగా ఏం చేయగలం అనేది బ్యాంకర్లు ఆలోచించాలని చెప్పారు.

**ఆర్థిక మద్దతుకే ఎస్ఎల్‌బీసీ సమావేశాలు:**

తాను ముఖ్యమంత్రిగా ఎప్పుడున్నా తరచూ ఎస్-ఎల్‌బీసీ సమావేశాలు నిర్వహించడానికి ప్రధాన కారణం... రాష్ట్ర అభివృద్ధి, ప్రజల జీవన ప్రమాణాలు పెంచేందుకు బ్యాంకుల మద్దతు కూడగట్టేందుకేనని అన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో సేవలు, పరిశ్రమల రంగాలకు అత్యధిక ప్రాధాన్యత ఇచ్చామని... కానీ రాష్ట్ర విభజన తర్వాత ప్రాధాన్యతలు మారాయని... ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ రంగ ఆధారిత రాష్ట్రం కావడం, దీనిపై ఎక్కువమంది ఆధారపడి జీవిస్తుండటంతో వ్యవసాయరంగానికి అండగా నిలిచామన్నారు. వ్యవసాయ అనుబంధరంగాలను సైతం బలోపేతం చేసేలా వివిధ కార్యక్రమాలు చేపడుతున్నామని చెప్పారు.

**బ్యాంకుల సహకారంతోనే పురోగతి :**

డిమాండ్‌కు తగ్గట్టుగా ఏ రంగం పురోగతి సాధించాలన్నా బ్యాంకుల మద్దతు తప్పనిసరి అని చెప్పారు. వివిధ రంగాల్లో భారీగా ప్రాజెక్టులు వస్తున్నాయని, వాటికి అవసరమైన ఆర్థిక మద్దతు ఇవ్వాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. ఇంటికో ఎంట్రప్రెన్యూర్ లక్ష్యంతో ప్రతి నియోజకవర్గంలో ఎంఎస్ఎంఈలు, అలాగే రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్‌లు ఏర్పాటు చేస్తున్నట్టు ముఖ్యమంత్రి చెప్పారు. 2029 కల్లా పేదరికం నిర్మూలించేలా జీరోపావర్టీ-పీ4 అమలు చేసి అసమానతలు తొలిగించేలా కృషి చేస్తున్నామని తెలిపారు. సంపద సృష్టికి, మౌలిక సదుపాయాల కల్పనకు పీపీపీ విధానాన్ని రాష్ట్రంలో విస్తృతంగా అమలు చేస్తున్నామన్నారు.

**అన్ని ప్రాంతాల అభివృద్ధి మా విధానం :**

విశాఖ ఆర్థికాభివృద్ధిలో అనూహ్య పురోగతి సాధిస్తోందని, పారిశ్రామికంగా అభివృద్ధి చెందుతోందని అన్నారు. అలాగే అమరావతి భవిష్యత్ అవకాశాలకు వేదికగా చేస్తున్నామని, అటు రాయలసీమ ప్రాంతాన్ని హార్టికల్చర్ హబ్‌గా, ఎలక్ట్రానిక్ ఉత్పత్తులకు కేంద్రంగా తీర్చిదిద్దుతామని ముఖ్యమంత్రి అన్నారు. పెట్రో కారిడార్‌పై బ్యాంకర్లు దృష్టి పెట్టాలని, మత్స్యకారులు మధ్యవర్తుల ప్రమేయంతో నష్టపోతున్నారని... వారికి నేరుగా రుణాలు ఇవ్వాలని సూచించారు. సముద్ర ఆర్థిక వ్యవస్థలో ఎన్నో అవకాశాలు ఉన్నాయని, వాటిని సద్వినియోగం చేసుకుంటే అద్భుతాలు చేయొచ్చని దీనికి బ్యాంకర్ల మద్దతు అవసరమన్నారు.

**అన్నివర్గాలకు విరివిగా రుణాలు :**

ఇంటికో ఎంట్రప్రెన్యూర్‌ను తీసుకురావాలన్న ముఖ్యమంత్రి ఆశయం మేరకు క్రెడిట్ ప్లాన్ అమలు చేస్తున్నామని... ఈ ఆర్థిక సంవత్సరంలో కచ్చితంగా లక్ష్యాన్ని అధిగమిస్తామని ముఖ్యమంత్రికి బ్యాంకర్ల తెలిపారు. ప్రత్యేకంగా మహిళా ఎంట్రప్రెన్యూర్లకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నామని వివరించారు. స్వయం సహాయక బృందాలకు రుణాలు విరివిగా అందిస్తున్నామని చెప్పారు. అలాగే ఎడ్యుకేషన్, హౌసింగ్ విషయంలోనూ ప్రత్యేక దృష్టి సారించామని అన్నారు.

**లక్ష్యాన్ని మించి క్రెడిట్ ప్లాన్ అమలు :**

2024-25 ఆర్థిక సంవత్సరానికి మొత్తం క్రెడిట్ ప్లాన్ రూ.5,40,000 కోట్లు లక్ష్యం పెట్టుకోగా, లక్ష్యాన్ని అధిగమించి రూ.6,83,672 కోట్ల రుణాలు ఇవ్వడం జరిగింది. ఇది లక్ష్యంలో 127 శాతం వృద్ధి. ఇందులో ప్రయారిటీ సెక్టార్‌కు రూ.4,14,824 కోట్లు, నాన్ ప్రయారిటీ సెక్టార్‌కు రూ.2,68,848 కోట్లు అందించాయి.

**వ్యవసాయరంగం :**

గడిచిన ఆర్థిక సంవత్సరంలో వ్యవసాయ రంగం వరకు చూస్తే క్రెడిట్ ప్లాన్ రూ.2,64,000 కోట్లు లక్ష్యం కాగా, అంతకు మించి రూ.3,07,089 కోట్లు బ్యాంకులు అందించాయి. ఇది లక్ష్యంలో 116 శాతం వృద్ధి. ఇందులో ఖరీఫ్‌లో రూ.1,69,797 కోట్లు, రబీలో రూ.1,37,291 కోట్లు అందించాయి.

**ఎంఎస్ఎంఈలు :**

అలాగే రాష్ట్ర ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యం ఇస్తున్న ఎంఎస్ఎంఈ రంగాలకు ఈసారి భారీఎత్తున్న క్రెడిట్ ప్లాన్ అమలు చేశారు. గత ఆర్థిక సంవత్సరం మొత్తం రూ.87,000 కోట్ల లక్ష్యానికి గాను... రూ.95,620 కోట్లు ఇచ్చాయి. ఇది లక్ష్యంలో 110 శాతం వృద్ధి. ఇందులో మైక్రో ఎంట్రప్రైజెస్‌కు రూ.49,552 కోట్లు, స్మాల్ ఎంట్రప్రైజెస్‌కు రూ.27,632 కోట్లు, మీడియం ఎంట్రప్రైజెస్‌కు రూ.18,138 కోట్లు, ఇతర వాటికి రూ.298 కోట్లు అందించాయి.

**వృద్ధి శాతం తగ్గడంపై ప్రశ్నించిన ఆర్థిక మంత్రి :**

మరోవైపు క్రెడిట్ ప్లాన్ అమలులో ప్రతీ ఏటా వృద్ధి రేటు పడిపోవడంపై బ్యాంకర్లను ఆర్థికమంత్రి పయ్యావుల కేశవ్ ప్రశ్నించారు. 2021-22 సంవత్సరంలో లక్ష్యంలో వృద్ధి 133 శాతం, 2022-23లో 163 శాతం, 2023-24లో 138 శాతం ఉండగా... 2024-25లో లక్ష్యంలో వృద్ధి 127 శాతమే ఉండటంపై వివరణ అడిగారు.

**2025-2026 క్రెడిట్ ప్లాన్ ఇలా :**

2024-25 ఆర్థిక సంవత్సరానికి మొత్తం ఏపీ యాన్యువల్ క్రెడిట్ ప్లాన్ రూ.5,40,000 కోట్లు ఉండగా, 2025-26 ఆర్థిక సంవత్సరానికి 22 శాతం అధికంగా రూ.6,60,000 కోట్లకు లక్ష్యాన్ని పెంచారు. ఇందులో వ్యవసాయ రంగం లక్ష్యం రూ.3.06,000 కోట్లు, ఎంఎస్ఎంఈ రూ.1,28,000 కోట్లు ఉంది. మొత్తం ప్రాధాన్యరంగానికి రూ.4,58,000 కోట్లు, ప్రాధాన్యేతర రంగానికి రూ.2,02,000 కోట్లు లక్ష్యంగా నిర్దేశించారు.

# గ్రామ పంచాయితీల్లో నిధులు లేవు

# ప్రజాపాలనలోను నిధుల కొరత

## గ్రామాలలో కుంటూ పడుతున్న పల్లెపాలన

## పంచాయతీ కార్మికులకు జీతాలు లేవు

## గ్రామ కార్యదర్శులకు తప్పని తిప్పలు



**అందోల్ నియోజకవర్గం ప్రతినిధి ఏప్రిల్ 29 (ప్రజాబలం )** సంగారెడ్డి జిల్లాఅందోల్ నియోజకవర్గం లోని పలు గ్రామాలలోగ్రామపంచాయతీ లో,నిధులులేక కుంటుపడుతున్న గ్రామీణ వ్యవస్థ గ్రామాల అభివృద్ధికి సరిపడా నిధులు ఇవ్వకపోవడం వల్ల గ్రామాలుకొట్టుమిట్టాడుతున్నాయి, గత ఆగస్టు నుంచి నిధులు విడుదల కాకపోవడం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నుంచి నిధులు విడుదల చేయకపోవడంతో గ్రామ కార్యదర్శులు ఆర్థికంగా చతికిలపడ్డారు చేసిన పనులకు నిధులు రాక ప్రత్యేక అధికారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు, గ్రామపంచాయతీలో ప్రస్తుతం పారిశుద్ధ కార్మికులకు జీతాలు ఇవ్వలేని పరిస్థితి నెలకొంది, నిధుల కొరత కారణంగా గ్రామాల్లో సమస్యలు కుప్పలు తేప్పలుగా పేరుకుపోయాయి, ట్రాక్టర్ లో డీజిల్ లేకపోయినా వాటి ఫలితం ప్రజలు అనుభవించక తప్పని పరిస్థితులు నెలకొన్నాయి ఇంతకాలం కార్యదర్శులు సొంతగా వెచ్చించిన ఖర్చులు తిరిగి రాకపోగా నగదు చెల్లించకుండా సామాగ్రిని ఇచ్చేందుకు షాపుల నిర్వాహకులు నిరాకరిస్తుండడంతో ఎక్కడి పనులు అక్కడే నిలిచిపోయే పరిస్థితి నెలకొంది, (15వ ఆర్థిక సంఘం నిధులు ఇవ్వని కేంద్రం ) ప్రతి గ్రామ పంచాయతీకి కేంద్ర ప్రభుత్వం అభివృద్ధి కోసం నిధులు మంజూరు చేస్తుంది, ప్రస్తుతం 15వ ఆర్థిక సంఘం నిధులు మంజూరు కావాల్సి ఉన్నా,పంచాయతీలో,పాలకవర్గాలు లేనందున, కేంద్ర ప్రభుత్వం నిధులు విడుదల చేయలేదు, రాష్ట్ర ప్రభుత్వం సకాలంలో పంచాయతీ ఎన్నికలు నిర్వహించి ఉంటే, కేంద్రం నిధులు సక్రమంగా విడుదలై ఉండేవి, పంచాయతీ పాలకవర్గాల గడువు దాదాపు రెండేళ్లు గడుస్తున్నా, రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలు నిర్వహించకుండా తాత్సారం చేసింది,( అస్తవ్యస్తంగా గ్రామాల పరిస్థితి ) గ్రామాల్లో పారిశుధ్యం అభివృద్ధి పనులు చేపట్టేందుకు సరిపడా నిధులు లేక గ్రామాల పరిస్థితి అస్తవ్యస్తంగా తయారయింది, ప్రభుత్వం నుంచి నిధులు విడుదల కాకపోవడంతో, పారిశుధ్య నిర్వహణ రోడ్డు మరమ్మతు పనులు చేయలేని పరిస్థితి నెలకొంది, గ్రామాలలో వివిధ పనులను చేపట్టేందుకు అవసరమైన డబ్బుల కోసం చెక్కులను డిపాజిట్ చేస్తే పాస్ కావడం లేదని చెప్తున్నారు, ఒకవైపు ప్రభుత్వం నుంచి నిధులు విడుదల చేయకపోగా, మరోవైపు తాము వసూలు చేసి డిపాజిట్ చేసిన సొమ్ము, ఫ్రిజ్ కావడంతో ఇబ్బందులు తప్పడం లేదు పంచాయతీల్లో పాలకవర్గం ముగిసిన నాటి నుంచి, రోజువారి పారిశుధ్యం ట్రాక్టర్లలో డీజిల్ పోయడం,వాటికి మరమ్మత్తులు, బ్లీచింగ్ పౌడర్, బయోటెక్స్, పాగింగ్, తదితర సామాగ్రి కోసం దుకాణాల్లో ఖాతాలు పెట్టామని, అవి చెల్లించకుండా మళ్లీ సామాగ్రి ఇచ్చేందుకు నిరాకరిస్తున్నారని, ప్రత్యేక అధికారులు పేర్కొంటున్నారు, పెండింగ్లో ఉన్న చెక్కులను వెంటనే క్లియర్ చేయడంతో పాటు ట్రెజరీకి అనుసంధానం లేకుండా చెల్లింపులు జరిపేందుకు చర్యలు తీసుకోవాలని ఆయా గ్రామాల ప్రత్యేక అధికారులు ఉన్నత అధికారులను కోరుతున్నారు, గ్రామాల సమస్యలపై జిల్లా ఉన్నతాధికారులు స్పందించి, గ్రామాలలో నెలకొన్న సమస్యలను పరిష్కరించి, అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు...

# వంటవార్పుతో నిరసన వ్యక్తం చేస్తున్న ఒప్పంద అధ్యాపకులు



**అందోల్ నియోజకవర్గం ప్రతినిధి ఏప్రిల్ 29 (ప్రజాబలం)** సంగారెడ్డి జిల్లా అందోల్ నియోజకవర్గం పరిధిలోని చౌటకూర్ మండలం సుల్తాన్పూర్ జేఎన్టీయూలో న్యాయమైన డిమాండ్ సాధనకు మండల పరిధిలోని సుల్తాన్పూర్ జేఎన్టీయూ ఇంజనీరింగ్ కళాశాలలో అధ్యాపకులు చేపడుతున్న, నిరవధిక సమ్మె సోమవారంతో 10వ రోజుకు చేరుకుంది, సమ్మెలో భాగంగా సోమవారం ఒప్పంద అధ్యాపకులు వంట వార్పు చేసి సామూహిక భోజనాలు చేసి, నిరసన వ్యక్తం చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, రాష్ట్రంలోని 12 యూనివర్సిటీలో విధులు నిర్వహిస్తున్న 1200 మంది ఒప్పంద అధ్యాపకులను, క్రమబద్ధీకరించాలని ప్రభుత్వం వెంటనే స్పందించకుంటే ఉద్యమాన్ని మరింత ఉధృతం చేయాల్సి వస్తుందని, ఈ సందర్భంగా హెచ్చరించారు, శ్రమ దోపిడీకి గురవుతున్న తమకు న్యాయం చేయాల్సిన అవసరం ఉందని గుర్తు చేశారు, తరగతి గదుల్లో పాఠాలు చెప్పాల్సిన తాము మండుటెండలో రోడ్లపై టెంట్లు వేసుకుని నిరసన వ్యక్తం చేస్తున్న చాక్ పీసులు పట్టుకోవాల్సిన చేతులతో ప్లే కార్డులు పట్టుకున్న ప్రభుత్వం స్పందించకపోవడం విడ్డూరంగాఉందని దుయ్యబట్టారు..

## వేసవిలో అంగన్వాడీ పౌష్టికాహార సేవలు, ప్రీ స్కూల్ సేవలు కొనసాగుతాయి.

## జిల్లా సంక్షేమ అధికారి పీ. లక్ష్మీరాజం.




**రాజన్న సిరిసిల్ల ప్రతినిధి, బోయినపల్లి,( ప్రజాబలం ),** రాజన్న సిరిసిల్ల జిల్లాలోని గర్భిణీలకు, బాలింతలకు, ఆరు సంవత్సరాల లోపు చిన్నారులకు వేసవి సెలవుల్లో సైతం పౌష్టికాహారం అందించడం కోసం ప్రభుత్వం ప్రత్యేక ఏర్పాట్లు చేసింది. ఎండాకాలం నెలరోజుల పాటు గర్భిణీలకు, బాలింతలకు, ప్రీస్కూల్ విద్యార్థులకు పౌష్టికాహారం అందించేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేయడం జరిగింది. దీనిలో భాగంగా 15 రోజుల పాటు ఆయలకు, 15 రోజులపాటు టీచర్లకు సెలవులు ప్రకటించారు. అంగన్వాడి కేంద్రంలో ఒకరు తప్పనిసరిగా ఉండి నెలలో పూర్తిస్థాయి సేవలందిస్తారు. ఈ సందర్భంగా జిల్లా సంక్షేమ అధికారి పి. లక్ష్మీ రాజం బోయినపల్లి మండలం కొదురుపాక సెక్టర్లో మరియు ఎల్లారెడ్డిపేట సెక్టర్లో టీచర్లకి అవగాహన శిక్షణ శిబిరాలు నిర్వహించడం జరిగింది. వేసవికాలంలో వడదెబ్బ తగలకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, చేపట్టాల్సిన ప్రత్యేక కార్యక్రమాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్లు పోయిన పల్లిలో కొదురుపాక సెక్టర్ లో శంకరమ్మ, ఎల్లారెడ్డిపేట సెక్టర్ లో కళావతి, జిల్లా ఉమెన్ ఎంపవర్మెంట్ కోఆర్డినేటర్ రోజా, టీచర్లు పాల్గొన్నారు.

## తెలంగాణ ఉద్యమకారుల ఫోరం( టి యు ఎఫ్ ) కళాకారుల విభాగం ఆధ్వర్యంలో కళాకారుల సేకరణ.




**వేములవాడ టౌన్, ( ప్రజాబలం ), తేదీ 29-04-2025** మంగళవారం రోజున వరంగల్ జిల్లా, భీమదేవరపల్లి మండలం, ముల్కనూరు గ్రామంలో తెలంగాణ ఉద్యమకారుల( టి యు ఎఫ్ ) కళాకారుల విభాగం ఆధ్వర్యంలో కళాకారుల సేకరణ కార్యక్రమం జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ కళాకారుల రాష్ట్ర కన్వీనర్ ఎల్లా పోశెట్టి, ఉత్తర తెలంగాణ కళాకారుల విభాగం కోఆర్డినేటర్ బొడ్డు రాములు, హనుమకొండ జిల్లా కళాకారుల విభాగం కన్వీనర్ తెలంగాణ ఉద్యమ ఉత్తమ నంది అవార్డు గ్రహీత వెన్నమల్ల వెంకటేష్, హనుమకొండ జిల్లా కో కన్వీనర్ కొలిపాక భాస్కర్, సభాధ్యక్షులు సిద్ధమల్ల ప్రణీత, ఎలుకతుర్తి మండల కన్వీనర్ రాజోజు మధుసూదనాచారి, మొదలగు కళాకారులు పాల్గొన్నారు. కళాకారులు 30 మంది కళాకారులతో కాజీపేట మండలం, ఎలుకతుర్తి మండలం, భీమదేవరపల్లి మండలం కళాకారుల సేకరణ జరిగింది.

## వేములవాడలో రోడ్డు విస్తరణ, భూసేకరణ నిమిత్తం సర్వే సకాలంలో పూర్తి చేయాలి, జిల్లా కలెక్టర్.

## ఆలయ రోడ్డు విస్తరణ, భూసేకరణ పనులపై రివ్యూ నిర్వహించిన జిల్లా కలెక్టర్.






**వేములవాడ టౌన్, ( ప్రజాబలం ),** వేములవాడ పట్టణంలోని రాజన్న ఆలయ రోడ్డు విస్తరణ భూసేకరణ నిమిత్తం సర్వే సకాలంలో పూర్తి చేయాలని రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ అన్నారు. మంగళవారం రోజున జిల్లా సమీకృత కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో వేములవాడ ఆలయ రోడ్డు విస్తరణ, భూసేకరణ పనులపై జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ సంబంధిత అధికారులతో రివ్యూ నిర్వహించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ మాట్లాడుతూ వేములవాడ ఆలయం వద్ద రోడ్డు విస్తరణ పనులకు ప్రభుత్వం నిధులు మంజూరు చేసిందని, వీటికి అవసరమైన భూసేకరణ చేసేందుకు తొలగించాల్సిన భవన నిర్మాణాల ప్రతిపాదనలను నాలుగు టీం ల ద్వారా సర్వే చేసి అందించాలని కలెక్టర్ సంబంధిత ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు.

భూ సేకరణ చట్టం 2013 సెక్షన్12 ప్రకారం భూసేకరణ నిమిత్తం సర్వే చేసే పూర్తి అధికారాలు మనకు ఉన్నాయని కలెక్టర్ తెలిపారు. చట్టంపై అధికారులు అవగాహన పెంచుకొని ఏప్రిల్ చివరినాటికి సర్వే పూర్తి చేసి ప్రతిపాదనలు,భూసేకరణ తయారు చేయాలని అన్నారు.

ఈ సమావేశంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ రాదాబాయి, వేములవాడ మున్సిపల్ కమిషనర్ అన్వేష్, ఈ ఈ ఆర్ అండ్ బి రమణయ్య, ఈఈ మిషన్ భగీరథ జానకి, ఫారెస్ట్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# శివసత్తుల నృత్యాలతో దద్దరిల్లిన బద్ది పోచమ్మ ఆలయం.



**వేములవాడ టౌన్, ( ప్రజాబలం ),** దక్షిణ కాశీగా ప్రసిద్ధి పొందిన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి అనుబంధ దేవాలయమైన బద్ది పోచమ్మ ఆలయంలో మంగళవారం రోజున శివసత్తుల నృత్యాలతో దద్దరిల్లిపోయింది. సోమవారం రోజున రాజరాజేశ్వర స్వామిని దర్శించుకున్న భక్తులు ఆనవాయితి ప్రకారం మంగళవారం రోజున వేకువజామునుండే బద్ది పోచమ్మ అమ్మవారికి నైవేద్యం తయారుచేసి, నెత్తిన బోనంతో డప్పు సప్పుల మధ్య లయబద్ధంగా నృత్యాలు చేస్తూ బద్ది పోచమ్మ కు బోనాలు సమర్పించడానికి క్యూలైన్లో గంటల తరబడి వేచి ఉండి, బోనాలు సమర్పించి, కల్లు శాఖ సమర్పించి, పట్నాలు వేసి, భక్తులు తమ తమ మొక్కులను చెల్లించుకున్నారు. బోనాలు చెల్లించడానికి భారీ సంఖ్యలో మహిళ భక్తులు రావడంతో ఆలయ ప్రాంగణం, పరిసర ప్రాంతాలు సందడిగా మారినాయి. ఇదే అదునుగా భావించిన ఆలయంలోని వివిధ విభాగాలలో పనిచేసే కాంట్రాక్ట్ కార్మికులు బద్ది పోచమ్మ భక్తులను నిలువు దోపిడీ చేసినారు. భక్తులు కొబ్బరికాయ కొడితే ముక్కు పిండి మరీ ?10 వసూలు చేసినారు. బద్ది పోచమ్మ ఆలయంలో పట్నం వేయడానికి పట్నం వేసేవారు వేల రూపాయలను భక్తుల నుండి బలవంతంగా వసూలు చేసినారు. బద్ది పోచమ్మ ఆలయంలో అక్రమంగా డబ్బులువసూలు చేస్తున్న వారిని ఆలయ అధికారులు నియంత్రించవలసింది పోయి, చూసి చూడనట్లు వ్యవహరిస్తుండడంతో కాంట్రాక్టర్ వద్ద పనిచేసే సిబ్బంది ఆగడాలకు అడ్డు అదుపు లేకుండా పోయింది. కాంట్రాక్టర్ వద్ద పనిచేసే సిబ్బంది ఆగడాలపై పలుమార్లు ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసిన, వివిధ దిన పత్రికలలో ప్రచురితమైన, వివిధ టీవీ ఛానల్లో ప్రసారమైన కాంట్రాక్టర్ వద్ద పనిచేసే సిబ్బంది ఆగడాలు ఆగడం లేదు, ఆలయ అధికారుల నిర్లక్ష్యం వెనుక మతులవు ఏమిటి అని బద్ది పోచమ్మ భక్తులు తమ విచారాన్ని వ్యక్తపరుస్తున్నారు.

## కాకినాడ ఐడిఎ ఆధ్వర్యంలో “ అంతర్జాతీయ నృత్య దినోత్సవం”

కాకినాడ స్థానిక నాగమల్లి తోట వద్ద ఉన్న శ్రీసత్య దంత వైద్యశాల సమావేశ మందిరం లో కాకినాడ ఐడిఎ సభ్యుల ఆధ్వర్యాన అంతర్జాతీయ నృత్య దినోత్సవం సంధర్భంగావాగ్దేవి నృత్య కళాశాల స్థాపకురాలుప్రముఖ కూచిపూడి నాట్య గురువులు కళ్యాణి తేజేశ్వరరావు ని డా అడ్డాల ఘనంగా సత్కరించారు.

ఈ సంధర్భంగా కాకినాడ ఐడిఎ కార్యదర్శి డా అడ్డాల సత్యనారాయణ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ఏప్రిల్ 29న జీన్-జార్జెస్ నోవెర్రే జన్మదినం సందర్భంగా అంతర్జాతీయ నృత్య దినోత్సవం జరుపుకుంటామని, ఆయన ఆధునిక బ్యాలెట్ యొక్క “పితామహుడు” అని, ప్రపంచవ్యాప్తంగా ఈ తేదీన జరిగే కార్యక్రమాలు మరియు ఉత్సవాల ద్వారా నృత్య విద్యను ప్రోత్సహించడానికి ఈ రోజు కృషి చేస్తుందని అన్నారు.

చాలా రకాల నృత్యాలను ఏరోబిక్ వ్యాయామాలుగా పరిగణించవచ్చని అవి హృదయ సంబంధ వ్యాధుల ప్రమాదాన్ని తగ్గించగలవని,బరువు నియంత్రణలో సహాయపడతాయని, ఒత్తిడిని తగ్గించి శారీరక దృఢత్వంతో అనుబంధించబడిన ఇతర ప్రయోజనాలను తీసుకురాగలవని తెలిపారు. నృత్య సాధన లో మొత్తం శరీర కదలికలు ఉండటం వలన, శ్వాసక్రియ, రక్త ప్రసరణ మొదలైన శరీరంలోని వివిధ వ్యవస్థల మెరుగైన పనితీరును అందిస్తుందని తెలిపారు.

# ఉపాధి హామీ పనులు లక్ష్యాన్ని అధిగమించాలి. కోనరావుపేట ఎంపీడీవో శంకర్ రెడ్డి.



**రాజన్న సిరిసిల్ల ప్రతినిధి, కొనరావుపేట, ( ప్రజాబలం ),** రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండలం నాగారం గ్రామంలో మంగళవారం రోజున మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారి శంకర్ రెడ్డి ఉపాధి హామీ పనులను తనిఖీ చేశారు. ఉపాధి హామీ పథకంలో చేపట్టిన పనులను నిర్దేశించిన లక్ష్యాల మేరకు పారదర్శకంగా చేపట్టి పూర్తి చేయాలని కోరారు. నాగారం గ్రామంలో పని జరుగుతున్న ప్రదేశానికి క్షేత్రస్థాయిలో వెళ్లి ఉపాధి హామీ పథకం కింద చేపట్టిన పనుల వివరాలను పరిశీలించారు. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి ప్రజలందరూ ఉపాధి హామీ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ పథకం కింద మంజూరైన పనులకు సంబంధించి, పనులు అమలు, చెల్లింపు వివరాలను సమీక్షించి, అన్ని వివరాలు కచ్చితంగా ఉండాలని ఆదేశించారు. ఉపాధి హామీ నిధుల్లో 60 శాతం పనులు వ్యవసాయ అనుబంధ పనులకు కేటాయించాలన్నారు. మాస్టర్ రోల్ ను పరిశీలించి అన్ని రిజిస్టర్లలో స్పష్టంగా నిబంధనలకు అనుగుణంగా ఉండాలని, పనుల పురోగతి చెందిన వివరాలు ఎప్పటికప్పుడు అప్డేట్ చేయాలని టెక్నికల్ అసిస్టెంట్కు తెలిపారు. నాగారం పెద్ద చెరువులో జరుగుతున్న ఫిష్ పాండ్ పనుల నాణ్యత పరిశీలించి ఉపాధి హామీ కూలీలకు ఇబ్బంది లేకుండా త్రాగునీరు, ఫస్ట్ ఎయిడ్ కిట్టు, ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలని తెలిపారు. ఆయన వెంట టెక్నికల్ అసిస్టెంట్ రాజు, ఫీల్డ్ అసిస్టెంట్ బుర్రవేణి పద్మ, మెట్లు మేకల రమేష్, కొమ్ము శేఖర్, బొమ్మెన వెంకటేశ్వరరావు, ఉపాధి కూలీలు తదితరులు ఉన్నారు.

# స్తంభంపల్లి బ్రిడ్జి నిర్మాణ పనులు పూర్తి చేయాలి. బోయినపల్లి మండల సిపిఎం పార్టీ డిమాండ్.



**రాజన్న సిరిసిల్ల ప్రతినిధి, బోయినపల్లి, ( ప్రజాబలం ),** రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినపల్లి మండలం స్తంభం పల్లి, ప్రసిద్ధ పుణ్యక్షేత్రం వేములవాడ పట్టణానికి మధ్య న గల గంజి వాగు పై నిర్మిస్తున్న బ్రిడ్జి నిర్మాణ పనులు అసంపూర్తిగా మిగిలిపోవడంతో వేములవాడ పట్టణం నుండి బోయినపల్లి, మరియు గంగాధర మండలాలకు వెళ్లే ప్రయాణికులు, ద్విచక్ర వాహనదారులు, భారీ వాహనాలు వెళ్లడానికి ఇబ్బందికరమైన పరిస్థితి ఎదుర్కొంటున్న తరుణంలో గత మూడు సంవత్సరముల క్రితం గంజి వాగు పై నిర్మిస్తున్న బ్రిడ్జి నేటికీ పూర్తి కాకపోవడం పాలకుల నిర్లక్ష్య వైఖరి గా చెప్పవచ్చు, ఈ మధ్యకాలంలోనే వేములవాడ రూరల్ మండల పరిధిలోని హనుమాజీపేట నక్క వాగు పై 15 కోట్ల రూపాయలతో నిర్మించిన బ్రిడ్జి నిర్మాణం పూర్తయి రాకపోకలు కొనసాగుతున్నాయి. అలాగే వేములవాడ పట్టణం నుండి మల్లారం వెళ్లే రోడ్డులో రాజరాజేశ్వర ఫంక్షన్ హాల్ వద్ద ఈ మధ్యకాలంలోనే హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణ పనులు మొదలుపెట్టి, అట్టి పనులు దాదాపు పూర్తికావస్తున్నాయి. త్వరలోనే ఇంటి బ్రిడ్జి పై ప్రజల రాకపోకలు ప్రారంభించే సమయం ఆసన్నమైంది. ఈ రెండు బ్రిడ్జిల కంటే ముందు నిర్మాణం మొదలు పెట్టి సంవత్సరాలు గడుస్తున్న నేటికీ గంజి వాగుపై హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణం మధ్యలో ఆగిపోవడం వల్ల సామాన్య, మధ్యతరగతి ప్రజానీకం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు కాబట్టి ఇప్పటికైనా అధికారులు ఇట్టి బ్రిడ్జిని యుద్ధ ప్రాతిపదికన వర్షాకాలం రాకముందే బ్రిడ్జి నిర్మాణం పనులు పూర్తి చేయాలని బోయిన పల్లి మండల ప్రజల పక్షాన సిపిఎం పార్టీ కన్వీనర్ గురజాల శ్రీధర్ డిమాండ్ చేయడం జరిగింది.

# దాసరి శ్రీనివాసరావు, ప్రసన్న జ్ఞాపకార్థంగా ఉచిత మజ్జిగ పంపిణీ..




**కూకట్పల్లి (ప్రజా బలం)ఏప్రిల్ 29:**దాసరి శ్రీనివాసరావు, ప్రసన్న జ్ఞాపకార్థంగా, కె.పి.హెచ్.బి లోని భాగ్యనగర్ కాలనీలో రాహుల్ దాసరి ఆధ్వర్యంలో ఉచిత మజ్జిగ పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గోల్డ్ మాన్గా కొండా విజయ్ ముఖ్య అతిథిగా హాజరై మజ్జిగ పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కొండా విజయ్ మాట్లాడుతూ, వేసవి తీవ్రత నుండి ప్రజలకు ఉపశమనం కలిగించే విధంగా మజ్జిగ పంపిణీ చేయడం అనేది అభినందనీయమని, రాహుల్ దాసరి టీంకు తెలిపారు. మరెన్నో ఇలాంటి సామాజిక కార్యక్రమాలు చేపట్టాలని వారిని ప్రోత్సహించారు. ఈ వేసవి కాలం మొత్తం పాటు మజ్జిగ పంపిణీ కార్యక్రమాన్ని కొనసాగిస్తామని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో దయాసాగర్, శ్రీనివాస్ యాదవ్, హరికుమార్, హరికృష్ణ, సతీష్ నాయుడు, బుల్లెట్ రవి, రవీందర్, రాకేష్, అర్జున్ పాల్గొన్నారు.

## నార్త్ రాజుపాలెం లో జాతీయ రహదారిపై ప్రమాదం,ఇద్దరు యువకులు మృతి

నెల్లూరు జిల్లా కొడవలూరు మండలం నార్త్ రాజుపాలెం జాతీయరహదరిపై ఆంజనేయస్వామి దేవస్థానం వద్ద రోడ్డు ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలోఇద్దరు వ్యక్తులు మృతి చెందారు. స్థానిక ఐస్ ఫ్యాక్టరీ నుండి హైవే పైకి వస్తున్న లారీని వెనక వైపు ప్రమాదవశాత్తు నెల్లూరు నుండి బిట్రగుంటకు వెళ్తున్న బైక్ ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో బోగులు మండలం రామస్వామి పాలెం కు చెందిన ప్రవీణ్, ఇబ్రహీంపట్నం కు చెందిన మన్సూర్ ఇద్దరు స్నేహితులు మృతి చెందారు. సమాచారం అందుకున్న కోవూరు సీఐ సుధాకర్ రెడ్డి ప్రమాద స్థలానికి చేరుకుని పరిశీలించారు . మృతదేహాలను నెల్లూరు ప్రభుత్వ ఆసుపత్రి కి తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# సదాశివపేటలో కుస్తీ పోటీలు



**సంగారెడ్డి నియోజకవర్గ ప్రతినిధి ఏప్రిల్ 29(ప్రజాబలం)**సంగారెడ్డి జిల్లా/సదాశివపేట పట్టణం వీరశైవ సమాజం చౌకి మఠం శ్రీ జగద్గురు పంచాచార్య బసవ సేవా సదన్ నందు శ్రీ మహాత్మా బసవేశ్వర -892- వ జయంతి ఉత్సవాలను పురస్కరించుకొని వివిధ రకాల సేవ పోటీ కార్యక్రమాలు నిర్వహించినట్లు వీరశైవ సమాజం చౌకి మఠం అధ్యక్షులు చీల మల్లన్న అన్నారు,అదేవిధంగా అతి ప్రాచీనమైనటువంటి మల్ల యుద్ధము కుస్తీ పోటీలు ఈ సంవత్సరము సదాశివపేట చౌకి మఠం మందు నిర్వహించినట్లు మల్లన్న తెలియజేశారు.

అదేవిధంగా ప్రధాన కార్యదర్శి పిల్లోడి విశ్వనాథం మాట్లాడుతూ కనుమరుగై తున్న కుస్తీ పోటీలను సమాజం పక్షాన ఈరోజు నిర్వహించడం చాలా సంతోషదాయకం కర్ణాటక మహారాష్ట్ర ప్రాంతం నుండి పోటీదారులు పాల్గొన్నారు.ప్రథమ బహుమతిగా 50 గ్రాముల వెండి ద్వితీయ బహుమతిగా 30 గ్రాముల వెండి తృతీయ బహుమతిగా 20 గ్రాముల వెండి ఆభరణాలను వారికి అందజేసినట్లు తెలియజేశారు,ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు బడగామ శ్రీశైలం కోశాధికారి పులుమామిడి వీరేశం ఉపాధ్యక్షుడు గంటతల బసవరాజ్, ఉల్లిగడ్డ నాగన్న, సంగమేశ్వర్, పులుమామిడి సుధాకర్, దూది రామశెట్టి,రాచన్న స్వామి,చందు స్వామి, తుమ్మలపల్లి శంకర్ నాగిశెట్టి, జంగం మహేష్ స్వామి, మల్లయ్య స్వామి, ఈశ్వర్, అశోక్ స్వామి, నాగభూషణం మరియు గౌరవ సమాజ సభ్యులు, పోటీ దారులు వీక్షకులు పాల్గొన్నారు

# ఉగ్రవాదాన్ని కూకటివెళ్లతో కదిలించాలని ఆసుపత్రి ఎండీ కల్నల్ కమలాకర్ పిలుపు




**కూకట్పల్లి (ప్రజా బలం)ఏప్రిల్ 29:** ఉగ్రవాదాన్ని దేశం నుండి పాలద్రోలాలని, మానవత్వాన్ని పెంపొందించాలని ప్రముఖ రేఖి థెరపీ గ్రాండ్ మాస్టర్ లక్ష్మి కమలాకర్ తెలిపారు. ఏప్రిల్ 22న జమ్మూ కాశ్మీర్ లోని పహాల్గం లో జరిగిన మరణకాండకు నిరసనగా ఆ దమానకాండ లో మరణించిన వారి కుటుంబాలకు సంఘీభావం గా రాందేవ్రావు ఆసుపత్రి కుముదిని దేవి కాలేజ్ అండ్ స్కూల్ అఫ్ నర్సింగ్ సిబ్బంది తమ నిరసన ను శాంతి ర్యాలీ ద్వారా తెలియజేసారు.

ఈ కార్యక్రమం లో లక్ష్మి కమలాకర్ జాతీయ జండా ను ఊపి ర్యాలీ ని ప్రారంభించారు. ఈ సందర్భంగా లక్ష్మి కమలాకర్ మాట్లాడుతూ మానవత్వ విలువలను దేశ భక్తి ని అందరు పెంపొందించుకోవాలని అన్నారు. ఇలాంటి సంఘటనలను ఎవ్వరు పాల్పడకూడదని ఉగ్రవాదులకు చేతులెత్తి వేడుకుంటున్నాని అన్నారు.

ఆసుపత్రి ఎండీ కల్నల్ డాక్టర్ కామలాకర్ మాట్లాడుతూ దేశ సైనికులకు, దాని రక్షణ వ్యవస్థకు మరిన్ని విశేష అధికారాలు ఇవ్వాలని అన్నారు. ఉగ్రవాదం అనేది దేశానికీ హాని చేస్తుందని, శాంతి భద్రతలను భంగం కలిగిస్తుందని డాక్టర్ ఛాయా దేవి అన్నారు. దేశంలో భారతీయులందరు ఒకటే అని, మతాలు వేరైనా మనుషులంతా ఒక్కటే అని శిరీష అంబల్ల అన్నారు ఏ మతం ఐనా హింసను ప్రోత్సాహించారుదని సీఈఓ డాక్టర్ యోబు అన్నారు.

75 అడుగుల జాతీయ జండాను రాందేవ్రావ్ ఆసుపత్రి సిబ్బంది మరియు కుముదిని దేవి స్కూల్ అండ్ కాలేజ్ అఫ్ నర్సింగ్ విద్యార్థులు, సిబ్బంది కలిసి శాంతి ర్యాలీ ని నిర్వహించారు. ఈ ర్యాలీ లో ఉగ్రవాదుల దాడి కి మృతి చెందిన వారి ఫోటో ల ముందు కాండిల్స్ వెలిగించి మౌనం పాటించారు.

ఈ ర్యాలీ లో డాక్టర్లు,అడ్మిన్ స్టాఫ్, నర్సులు, హాస్పిటల్ సిబ్బంది మరియు నర్సింగ్ కాలేజీ విద్యార్థులు సిబ్బంది పాల్గొన్నారు.

# ఉమ్మడి మెదక్ జిల్లా న్యాయవాదుల కోపరేటివ్ సొసైటీ నూతన కమిటీ ఎన్నిక



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 29(ప్రజాబలం)**సంగారెడ్డి జిల్లా/సంగారెడ్డి:ఉమ్మడి మెదక్ జిల్లా పరిధిలోని ప్రస్తుత సంగారెడ్డి, సిద్దిపేట, మెదక్ జిల్లాల పరిధిలోని న్యాయవాదుల సహకార సంఘం డైరెక్టర్ల ఎన్నికలు భాగంగా రెండో నియోజకవర్గం నుండి పి,దామోదర్ రెడ్డి,మూడో నియోజకవర్గంలో నుంచి సిఎచ్, ప్రకాష్ నాల్గవ నియోజకవర్గ నుంచి బి,దయాకర్ రెడ్డి లు విజయం సాధించారు,గజ్వేల్ నియోజకవర్గం నుండి భాస్కర్ విషయం సాధించగా, సిద్దిపేట్ నియోజకవర్గం నుండి సంజీవరెడ్డి, నర్సాపూర్ నియోజక వర్గం నుండి శ్రీధర్ రెడ్డిలు ఏకగ్రీవంగా ఎన్నిక కాబడ్డారు.

# డబ్ల్యూ పిసి స్టేట్ ఓపెన్ ఛాంపియన్షిప్ పవర్ లిఫ్టింగ్ విజయం సాధించిన సన్మానించిన. ఎమ్మెల్యే మాధవరం



**కూకట్పల్లి (ప్రజా బలం)ఏప్రిల్ 29:**షంషీగూడ ఇంద్రహిల్స్ కు చెందిన స్నేహ విద్యా సంస్థలు స్నేహ జిమ్ చైర్మన్ . రాజు, డబ్ల్యూ పిసి చైర్మెన్ రేఖ ఆధ్వర్యంలో డబ్ల్యూ పిసి స్టేట్ ఓపెన్ ఛాంపియన్షిప్ పవర్ లిఫ్టింగ్ తెలంగాణ కాంపిటీషన్ లో విజయం సాధించిన అభ్యర్థులకు కూకట్పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు సాలువ కప్పి సన్మానించారు.. ఇందులో ప్రధానంగా 82 కేజీల కేటగిరి లో అభి బన్సారీ ..160 కేజీల డెడ్ లిఫ్ట్.. 80 కేజీల బెంచ్ ప్రెష్ ,67 కేజీల కేటగిరిలో రోహన్ 95 కేజీల డేట్ లిఫ్ట్ 150 కేజీలు విభాగంలో మొదటి బహుమతి సాధించారు. అలాగే 68 కేజీల కేటగిరిలో రవికుమార్..బెంచ్ ప్రెష్ 110 డెడ్ లిఫ్ట్ 180 కేజీలు విభాగంలో మొదటి బహుమతి..50 కేజీల డెడ్ లిఫ్ట్ 95 కేజీల బెంచ్ ప్రెష్.. 42.5 కేజీలు భాగంలో అఖిల్, స్నేహ జిమ్ నుంచి 85 కేజీల విభాగంలో డెడ్ లిఫ్ట్ జి. రాజు మొదటి బహుమతి సాధించారు.

## ఆలయ రోడ్డు విస్తరణ భూసేకరణ నిమిత్తం సర్వే సకాలంలో పూర్తి చేయాలి:బీజిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ

### వేములవాడ ఆలయ రొడ్డు విస్తరణ, భూ సేకరణ పనుల పై రివ్యూ నిర్వహించిన జిల్లా కలెక్టర్



**రాజన్న సిరిసిల్ల జిల్లా, ఏప్రిల్ -29: (ప్రజాబలం ప్రతినిధి)**ఆలయ రోడ్డు విస్తరణ భూసేకరణ నిమిత్తం సర్వే సకాలంలో పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ అన్నారు. మంగళవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో వేములవాడ ఆలయ రొడ్డు విస్తరణ, భూ సేకరణ పనుల పై జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులతో రివ్యూ నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ,వేములవాడ ఆలయం వద్ద రోడ్డు విస్తరణ పనులకు ప్రభుత్వం నిధులు మంజూరు చేసిందని, వీటికి అవసరమైన భూసేకరణ చేసేందుకు తొలగించాల్సిన నిర్మాణాల ప్రతిపాదనలను 4 టీం ల ద్వారా సర్వే చేసి అందించాలని సంబంధిత ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు.భూ సేకరణ చట్టం 2013 సెక్షన్ 12 ప్రకారం భూసేకరణ నిమిత్తం సర్వే చేసే పూర్తి అధికారాలు మనకు ఉన్నాయని కలెక్టర్ తెలిపారు. చట్టంపై అధికారులు అవగాహన పెంచుకొని ఏప్రిల్ చివరినాటికి సర్వే పూర్తి చేసి ప్రతిపాదనలు భూ సేకరణ తయారు చేయాలని అన్నారు.ఈ సమావేశంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ రాధ భాయి, వేములవాడ మున్సిపల్ కమిషనర్ అన్వేష్, ఈ ఈ ఆర్%డ%బి రమణయ్య, ఈ ఈ మిషన్ భగీరథ జానకి, ఫారెస్ట్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఉల్లాస్ మరియు న్యూ ఇండియా లెట్రిసి జిల్లాలో అమలు చేయాలి... జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్



**ప్రజాబలం ప్రతినిధి తేదీ.29-04-2025 ములుగు జిల్లా** మంగళవారం కలెక్టర్ తన చాంబర్లో జిల్లాలోని వివిధ సంబంధిత శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని డిఆర్డిఏ, పాఠశాల విద్యాశాఖ, ఇంటర్మీడియట్ విద్యాశాఖ, తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ, మెడికల్ అండ్ హెల్త్ డిపార్ట్మెంట్, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మరియు పంచాయతీరాజ్ శాఖలు సమన్వయపరచుకొని జిల్లాలో వయోజనుల స్త్రీల, పురుషుల అక్షరాస్యత పెంచడం కోసం కృషి చేయాలని అన్నారు.

డిఆర్డిఏ ఆధ్వర్యంలో జిల్లాలోని మహిళా సంఘాలలో సభ్యులుగా ఉన్న మహిళ నిరక్షరాస్యులను గుర్తించి వివరాలు సేకరించాలని, అదేవిధంగా జిల్లాలోని వివిధ అన్ని శాఖల పరిధిలోని వయోజనులైనటువంటి నిరక్షరాస్యులను గుర్తించి సకాలంలో విద్యాశాఖకు వారి వివరాలు అందజేయాలని తెలిపారు. నిరక్షరాస్యులను గుర్తించిన అనంతరం స్వచ్ఛందంగా వాలంటీర్లను ఏర్పాటు చేసుకొని, షెడ్యూల్ ప్రకారం అక్షరాస్యత పెంపొందించే కార్యక్రమాలను అమలు చేయాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ మహేందర్ జి, అదనపు కలెక్టర్ లోకల్ బాడీ సంపత్ రావు, జిల్లా విద్యాశాఖ అధికారి జి పాణిని, జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి గోపాలరావు, %ణఔ% శిరీష, డిపిఓ దేవరాజ్, %ణ×జూ% చంద్రకళ, అడల్ట్ ఎడ్యుకేషన్ జిల్లా నోడల్ అధికారి వేణుగోపాల్, %ఋణూ% తరపున ప్రధానోపాధ్యాయులు వేణుగోపాల్, ఓపెన్ స్కూల్ సొసైటీ జిల్లా బాధ్యులు అప్పని జయదేవ్, సమగ్ర శిక్ష కోఆర్డినేటర్ గుల్లపెల్లి సాంబయ్య వివిధ ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అద్భుతమైన పాలన అందిస్తుందని, అభివృద్ధి సైతం శరవేగంగా జరుగుతోందని పీసీసీ పరిశీలకులు చంద్రశేఖర్ గౌడ్ అవేజ్ లు అన్నారు




**ప్రజాబలం ప్రతినిధి నిర్మల్ జిల్లా..**నిర్మల్ జిల్లా కేంద్రంలోని మారుతి ఇన్ హొటల్ లో మంగళవారం కాంగ్రెస్ పార్టీ విస్తృత స్థాయి సమావేశం జిల్లా అధ్యక్షులు కూచాడి శ్రీహరి రావు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా జమ్మూకాశ్మీర్ లోని పహాల్గాం ఉగ్రదాడిలో మృతి చెందిన పర్యాటకుల ఆత్మకు శాంతి చేకూరాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు రెండు నిమిషాలు మౌనం పాటించారు. రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్లలో చేయలేని అనేక పనులు రేవంత్ రెడ్డి ప్రభుత్వం చేసిందన్నారు. ప్రభుత్వంపై ప్రతిపక్ష బీఆర్ఎస్,బీజేపీలు విపరీతంగా దుష్ప్రచారం చేస్తున్నాయని వాటిని తిప్పికొట్టేలన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ గెలుపే లక్ష్యంగా ఇన్నాళ్లు ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలను పూర్తిగా అవగాహన చేసుకొని ప్రజలకు వివరించాల్సిన అవసరం ఉందన్నారు. ప్రభుత్వం అమలు చేసిన రుణమాఫీ, ఆర్టీసీలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం,ఇందిరమ్మ ఇళ్లు, ఫ్రీ కరెంట్, రూ.500 కే గ్యాస్,50 వేల ఉద్యోగ నియామకాలతో పాటు కాంగ్రెస్ చేసిన కార్యక్రమాల ఘనతను ఇంటింటికీ ప్రతి కార్యకర్త తీసుకువెళ్లాలన్నారు. తెలంగాణ రాష్ట్రంలో బీఆర్ఎస్ అరాచక పాలనకు ప్రజలకు చరమగీతం పాడి కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వాన్ని ప్రజలు ఆశీర్వదించారని గడిచిన ఏడాదిన్నర కాలంలో తెలంగాణ రాష్ట్రంలో అభివృద్ధి సంక్షేమం రెండు కళ్ళల ముందుకెళుతుందన్నారు అందులో భాగంగానే రాష్ట్ర ప్రభుత్వం ఆరు గ్యారెంటీలకు పెద్దపీట వేసిందని అన్నారు

## జ్ఞానాపురం చర్చిలో 11 ఏళ్ల బాలిక మృతి ఘటన బాలిక తల్లి, అమ్మమ్మ ఆత్మహత్య

విశాఖపట్నం జ్ఞానాపురం చర్చిలో 11 ఏళ్ల బాలిక మృతి ఘటనలో ట్విస్ట్ నెలకొంది. బాలిక తల్లి, అమ్మమ్మ ఇద్దరూ బావిలో దూకి ఆత్మహత్య చేసుకున్నారు. పోలీసుల విచారణకు భయపడి ఆత్మహత్య చేసుకున్ఆరు. ఏప్రిల్ 25న గాలి సోకిందని జ్ఞానాపురం చర్చికి బాలికను తల్లి, అమ్మమ్మ తీసుకువచ్చారు. బాలిక పిచ్చి పట్టినట్లు కరుస్తుందని నోట్లో గుడ్డ కుక్కి, మూతికి బట్ట చుట్టారు. దాంతో ఊపిరి ఆడక బాలిక మృతి చెందిన విషయం తెలిసిందే. ...

# జిన్నారం ఘటన పై పీస్ మీటింగ్

ఒకరి మత సాంప్రదాయాలను మరొకరు గౌరవించాలి.
జిల్లాలో శాంతి భద్రతల పరిరక్షణలో జిల్లా పోలీసులకు సహకరించాలి.
ప్రజా శాంతికి భంగం కలిగే ఎలాంటి సంఘటనలెదురైన నేరుగా మా దృష్టికి తీసుకురావాలి.
జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ ఐపిఎస్.



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 29(ప్రజాబలం)**సంగారెడ్డి జిల్లా/పఠాన్ చేరు:జిన్నారం గ్రామం శివారులో నిర్మాణంలో ఉన్న శివాలయం గుట్ట పైకి వెళ్ళే దారి ప్రక్కన గల పెద్ద బండరాయి పై ఉంచిన శివుని విగ్రహాన్ని కోతులు ధ్వంసం చేసిన విషయం తెలిసిందే, ఇట్టి విషయమై జిన్నారం మండలంలో నెలకొన్న ప్రతికూల పరిస్థితుల వలన ఇరుమతాల మధ్య శాంతిని నెలకొల్పేందుకే మంగళవారం నాడు జిన్నారం మండలం, ఊట్ల గ్రామంలో గల యస్.యన్.ఆర్ ఫంక్షన్ హాల్ నందు జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో పటాన్ చెర్వు సబ్ డివిజన్ పరిధిలో గల వివిధ కుల, మతాలకు చెందిన పెద్దలు, కుల సంఘాల పెద్దలు సుమారు 500 మందిచే పీస్ మీటింగ్ నిర్వహించడం జరిగిందని జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ తెలియజేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ శాంతి భద్రతల పరిరక్షణలో జిల్లా పోలీసు శాఖ అహర్నిశలు కృషి చేస్తుందని, ప్రజా శాంతికి భంగం కలిగిస్తే ఎంతటి వారైనా సహించేది లేదని అన్నారు,జిల్లాలో శాంతి భద్రతలకు విఘాతం కలిగించే ఎలాంటి సంఘటనలు ఎదురైన మీ సమీప పోలీసు స్టేషన్ లో లేదా డయల్ 100 కు సమాచారం అందించాలే కానీ, చట్టాన్ని చేతిలోకి తీసుకోకూడదన్నారు. వాస్తవాలను తెలుసుకోకుండా తప్పుడు ప్రచారాలను చేస్తూ, ప్రజలను రెచ్చగొట్టే విధంగా వాఖ్యలు చేస్తూ, సోషల్ మీడియాలో పోస్ట్ లు చేసే వారి పై ప్రత్యేక నిఘా ఉంటుందని, ఫార్వర్డ్ మెసేజ్ ల పట్ల జాగ్రత్తగా ఉండాలని అన్నారు,వివిధ కుల, మతాలకు చెందిన పెద్దలకు తెలియజేయునది ఏమనగా వివిధ కుల, మతాలకు చెందిన పవిత్ర స్థలాల వద్ద ఆధునిక సదుపాయాలు కలిగిన సిసి కెమెరాలను, వాటి నిడివి నెల రోజులు ఉండే హార్డ్ డిస్క్ లను ఏర్పాటు చేసుకోవాలని ఎస్పీ సూచించారు. సిసి కెమెరాల ఆధారంగా నేరాలను నియంత్రించడంతో పాటు జరిగిన నేరాలను నివృత్తి చేయవచ్చు అన్నారు,ఈ పీస్ మీటింగ్ నందు అదనపు ఎస్పీ ఎ. సంజీవ రావ్, పటాన్ చెర్వు డియస్పీ రవీందర్ రెడ్డి, సబ్-డివిజన్ ఇన్స్పెక్టర్స్ నయీముద్దీన్, వినాయక్ రెడ్డి, రవీందర్ రెడ్డి, నరేష్, జిన్నారం ఎస్ఐ నాగలక్ష్మి, హత్నూర ఎస్ఐ సుభాష్ మరియు పటాన్ చెర్వు సబ్-డివిజన్ కు చెందిన వివిధ కుల మతాలకు చెందిన పెద్దలు తదితరులు పాల్గొన్నారు.



## సింగరేణి క్వార్టర్ ల కోసం ఉద్యోగులకు కౌన్సెలింగ్



**ప్రజాబలం చెన్నూరు నియోజకవర్గ రిపోర్టర్ ఏప్రిల్,29:**మందమర్రి ఏరియాలో గల క్వార్టర్ ల కోసం అర్హులైన కార్మికులకు మంగళ వారం సి.ఈ.ఆర్ క్లబ్ లో కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ కౌన్సిలింగ్ కు మందమర్రి ఏరియాకు 20 క్వాటర్స్ ప్రకటించగా,10 మంది ఉద్యోగులు దరఖాస్తు చేసుకోగా సీనియార్టీ ప్రకారం 8 మంది మందమర్రి ఏరియా సూపర్వైజర్ ఉద్యోగులకు పారదర్శకంగా సియార్టీ ప్రకారం క్వార్టర్స్ కేటాయించడం జరిగిందని పర్సనల్ మేనేజర్ ఎస్.శ్యామ్ సుందర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్.ఓ.టు జి.ఎం విజయ్ ప్రసాద్, పర్సనల్ మేనేజర్ ఎస్.శ్యాంసుందర్, డి.వై.పి.ఎం మైత్రేయ బంధు, మేనేజ్మెంట్ ట్రైని ఐ.ఇ.డి శ్యామ్, పాల్గొన్నారు.

## నిర్మల్ పట్టణం లో మత్తు పదార్థాలపై ఆకస్మిక తనిఖీలు: జిల్లా ఎస్పీ డా.జానకి




**ప్రజాబలం ప్రతినిధి నిర్మల్ జిల్లా..** నిర్మల్ పట్టణం లో గల విశ్వనాథ్ పేట,శాంతి నగర్ ఎక్స్ రోడ్,చైన్ గేట్ సమీపం లో, గోల్డెన్ ఫంక్షన్ హాల్ దగ్గర గల పలు పాన్ దుకాణాల్లో జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల ఐపిఎస్ ఆదేశాలతో రాజేష్ మీన ఐపిఎస్ నేతృత్వం లో నాలుగు ప్రత్యేక టీం లు ఏర్పాటు చేసి మత్తు పదార్థాల విక్రయిస్తున్నారనే సమాచారంతో విస్తృత తనిఖీలు చేపట్టటం జరిగింది.కొన్ని చోట్ల. ఓ సి బి.పేపర్స్ దొరికాయి, సాధారణంగా వీటిలో గంజాయి తో చుట్టి కాల్చడానికి వాడుతారు,వీరిపైన విచారణ జరిపి చర్యలు తీసుకోవడం జరుగును.

మాదక ద్రవ్యాల రహిత జిల్లాగా మార్చాలన్న సంకల్పంతో జిల్లా పోలీస్ శాఖ పనిచేస్తుందని, జిల్లాలో మాదక ద్రవ్యాల అక్రమ రవాణాపై స్పెషల్ డ్రైవ్ లు,మాదక ద్రవ్యాల రవాణా అరికట్టి దొరికిన వారిపై చట్టపరమైన చర్యలు చేపడుతామని అన్నారు.

గంజాయి మరియు డ్రగ్స్ సేవించే మరియు రవాణా చేసే వారిపై కేసులు నమోదు చేస్తున్నామన్నారు. గతంలో ఈ కేసులలో నిందితులుగా ఉన్న వారికి వారి తల్లిదండ్రుల సమక్షంలో కౌన్సిలింగ్ తో పాటు,అవగాహన కల్పిస్తున్నామన్నారు. జిల్లాలో మాదక ద్రవ్యాలు విక్రయించిన, సాగు చేసిన, సేవించిన,రవాణా చేసిన వారి సమాచారం తెలపాలని తెలియజేసారు.

ఈ తనిఖీల్లో రాజేష్ మీన ఐపిఎస్,నిర్మల్ పట్టణ ఇన్స్పెక్టర్ ప్రవీణ్ కుమార్,ఆర్.ఎస్ఐ రవి, ప్రొబేషనరీ ఎస్ఐ జుబీర్,సుప్రియ మరియు పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

Edited ,Printed Published & Owned by A.SRAVANTHI ,Printed at: SRAVANTHI ENTER PRISES 1-9-18/A,Ramnagar,Hyderabad - 500020, T.S
and Published at 5-2-518,Osmangunj ,Risala Abdulla,Hyderabad -95 Editor; A.SRAVANTHI, RNI NO ; TELTEL/2005/16755 Cell ; 92921 04449
Email;prajaabalamnews@gmail.com